# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 291 | శుక్రవారం 17-10-2025 | పేజీలు : 12 | వెల-3


## కోరినవన్నీ ఇస్తున్నారు



ఆంధ్రాపై మోదీకి అపార ప్రేమ
16 నెలల్లో నాలుగు సార్లు రాష్ట్రానికి వచ్చారు
స్థిరమైన అభివృద్ధికి సుస్థిర ప్రభుత్వం ముఖ్యం
ఏపీ నంబర్ వన్ కావాలంటే.. ప్రభుత్వం
కొనసాగడం అవసరం
గుజరాత్ ఇలాగే అభివృద్ధి చెందింది
మోదీ 3 దఫాలుగా ప్రధానిగా ఉన్నారు కనుకే
4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
మాది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు
మంత్రి లోకేశ్ ఉద్ఘాటన

2లో

## మల్లన్న సేవలో ప్రధాని

భ్రమరాంబ, మల్లికార్జునలకు
ప్రత్యేక పూజలు
సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి
శ్రీశైలంలో 3 గంటల పర్యటన
పూర్ణకుంభంతో అర్చకుల స్వాగతం
పూజల అనంతరం
వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు
స్వామివారి శేషవస్త్రాలు
అందించిన చంద్రబాబు, పవన్
స్వామి సన్నిధిలో 40 నిమిషాలు
తర్వాత శివాజీ స్ఫూర్తి
కేంద్రం సందర్శన
1,800 మంది పోలీసులతో
భారీ బందోబస్తు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



## ఒక్క ఓటుతో.. అగ్ర స్థానంలో ఆంధ్ర



ఒక్క చాన్స్ అంటూ వచ్చిన వారు రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తే.. 2024లో ఎన్‌డీఏకి ప్రజలు వేసిన ఆ ఒక్క ఓటే రాష్ట్ర భవిష్యత్‌ను మార్చిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

ఆ ఓటు రాష్ట్ర భవిష్యత్‌ను
మార్చేసింది 2లో
లక్షల కోట్ల అభివృద్ధి, వేల
కోట్ల సంక్షేమం తెచ్చింది
పోలవరం, రాజధాని,
విశాఖ ఉక్కు, రైల్వేజోన్,
రోడ్లు, రైల్వే ప్రాజెక్టులకు
నిధుల వరద: పయ్యావుల

# మీ స్పీడు మా తోడు

2లో



ప్రజా ప్రయోజనాలే
కేంద్రంగా మా పాలన
జీఎస్టీ సంస్కరణలతో
'పొదుపు పండగ'
స్థానిక ఉత్పత్తులను
ప్రోత్సహించాలి
కర్నూలు సభలో ప్రధాని
మోదీ పిలుపు
పలు కీలక ప్రాజెక్టులకు
శ్రీకారం



'ఢిల్లీ-అమరావతి'
ప్రగతి పరుగు వికసిత
ఏపీతోనే వికసిత భారత్
ఆత్మ నిర్భర్ భారత్‌లో
ఏపీ కీలకం సరికొత్త
శక్తిగా రాష్ట్రం: మోదీ
సీఎం విజన్‌కు సంపూర్ణ
సహకారం
చంద్రబాబు, పవన్‌ల
సమర్థ నేతృత్వం
ఏపీ ముఖ చిత్రం
మారుతోంది
దేశ రక్షణకు కొత్త బలం
'డ్రోన్ హబ్'
'సీమ' ప్రగతి ద్వారాలు
తెరిచే ప్రాజెక్టులు
గూగుల్‌తో
అంతర్జాతీయ గేట్‌వేగా
విశాఖ



## మోదీ సంస్కరణలు దేశానికే గేమ్ చేంజర్లు

వివరాలు 2లో

21వ శతాబ్దం ఆయనదే:
ముఖ్యమంత్రి
సూపర్ సిక్స్, సూపర్ జీఎస్టీతో
సూపర్‌గా పొదుపు
ఒక్కో కుటుంబానికి రూ.
15,000 వరకూ ఆదా
డబుల్ ఇంజన్ సర్కారుతో
డబుల్ ప్రయోజనాలు
16 నెలలుగా రాష్ట్రానికి
మోదీ సాయం మరువలేం
కేంద్రం సహకారంతోనే
అమరావతిని నిలబెట్టాం
పోలవరాన్ని గాడిన పెట్టాం..
విశాఖ ఉక్కును కాపాడాం
భారీ పెట్టుబడులొచ్చాయ్..
మోదీ వల్లే క్వాంటమ్ వ్యాలీ
సీమకు ఎన్నెన్నో పరిశ్రమలు.

## మోదీ ఓ కర్మయోగి



'ప్రధాని మోదీ ఓ కర్మయోగి.. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా దేశానికి సేవ చేస్తున్నారు. అలాంటి వ్యక్తి మన దేశ ప్రధానిగా ఉండటం మన అదృష్టం. ప్రపంచ దేశాల్లో భారత్ తలెత్తుకుని పొగరుగా నిలబడేలా మార్చిన గొప్పనేత' అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. కర్నూలులో గురువారం జరిగిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ సభలో ఆయన ప్రసంగించారు. "దేశంలో పన్నుల భారం పెరగడం తప్ప.. తగ్గించిన చరిత్ర లేదు. ప్రధాని మోదీ తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల పేదలు, సామాన్యులకు పెద్దఎత్తున ఆర్థిక ప్రయోజనం కలుగుతుంది.

ప్రతిఫలం
ఆశించకుండా
దేశానికి సేవ
భారత్‌ను
తలెత్తుకొని
నిలబడేలా మార్చారు
పన్నుల భారం
తగ్గించడం
చరిత్రలోనే లేదు
జీఎస్టీ 2.0తో ప్రతి
కుటుంబానికీ
ప్రయోజనం
15 ఏళ్లు కూటమి
స్థిరమైన పాలన
అందించాలి
లోకేశ్‌కు అన్ని
శాఖలూ నిర్వహించే
సమర్థత ఉంది

2లో

# మోదీ సంస్కరణలు దేశానికే గేమ్ చేంజర్లు

ప్రధాని మోదీ తెచ్చిన సంస్కరణలు దేశానికే గేమ్ చేంజర్లుగా సీఎం చంద్రబాబు అభివరి?ంచారు. ఈ 21వ శతాబ్దం ఆయనదేనన్నారు. గురువారం కర్నూలులో నిర్వహించిన సూపర్ జీఎస్‌టీ–సూపర్ సేవింగ్స్'సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. జీఎసటీ సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నందుకు.. ముఖ్యమంత్రిగా, ప్రధానిగా పాతికేళ్లుగా ప్రభుత్వాధినేతగా కొనసాగుతున్నందుకు మోదీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సరైన సమయంలో సరైన చోట సరైన వ్యక్తి అయిన ప్రధాని మోదీ విశిష్ట వ్యక్తి అని ప్రశంసించారు. ప్రగతిశీల దేశంగా 2047 నాటికి భారత్ ప్రపంచానికి సూపర్ పవర్‌గా తయారవుతుందన్నారు. ఇంకా ఏమన్నారంటే..

**మోదీ ఆల్‌టైమ్ రికార్డు..** దేశంలో 11 ఏళ్లలో 4 కోట్ల కుటుంబాలకు పక్కా ఇళ్లు.. 81 కోట్ల మందికి ఉచిత రేషన్, 144 వందే భారత్ రైళ్లు, 55 వేల కిలోమీటర్ల మేర కొత్తహైవేలు, 86 విమానాశ్రయాలు, 16 ఎయిమ్స్ ఆస్పత్రులు నిర్మించిన ఘనత మోదీదే. 7 ఐఐటీలు, 8 ఐఐఎంలను తీసుకువచ్చిన రికార్డు కూడా ఆయనదే. ఇది ఆల్‌టైమ్ రికార్డు. 11 ఏళ్ల క్రితం 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్.. ఆయన సంకల్పంతోనే నాలుగో స్థానానికి వచ్చింది. 2028 నాటికి మూడో అతిపెద్ద, 2038 నాటికి రెండో అతి పెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుతుంది. ఆర్థికంగా మన బలమేంటో ఈ విజయాలు చెబితే.. సైనికంగా మన బలమేంటో ఆపరేషన్ సిందూర్ చాటింది.

**ప్రతి కుటుంబానికీ ప్రయోజనకరం..** 'ఒకే దేశం–ఒకే పన్ను–ఒకే మార్కెట్' విధానంతో తెచ్చిన జీఎస్‌టీ 2.0లో 99 శాతం వస్తువులు సున్నా, 5 శాతం శ్లాబుల పరిధిలోనే ఉన్నాయి. జీఎస్‌టీ తగ్గింపుతో నిత్యావసరాల వస్తువుల ధరలు తగ్గాయి. పేద, మధ్యతరగతి వర్గాలు, రైతులు, విద్యార్థులు, చిరు వ్యాపారులు.. అన్ని వర్గాలకూ లబ్ధి కలిగింది. ఈ సంస్కరణల వల్ల ఏటా ఒక్కో కుటుంబానికి రూ.15,000 ఆదా అవుతోంది. డబుల్ ఇంజన్ సర్కారుతో డబుల్ ప్రయోజనాలు కలుగుతున్నాయి. సూపర్ సిక్స్ పథకాలు, సూపర్ జీఎస్‌టీతో ప్రజలకు సూపర్‌గా పొదుపు జరిగింది. ప్రపంచ మార్కెట్లను ప్రభావితం చేస్తున్న టారిఫ్‌లను ఎదుర్కొనేందుకు ప్రధాని మోదీ ఇచ్చిన 'గర్వ్ సే కహో.. యే స్వదేశీ హై' నినాదం బ్రహ్మాస్త్రంగా మారుతుంది. ఈ స్వదేశీ పిలుపును అందిపుచ్చుకుని సెమీ కండక్టర్ల నుంచి శాటిలైట్ల వరకూ చిప్‌ల నుంచి షిప్పుల వరకూ ఏపీలోనే ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాం.

**శంకుస్థాపనలు, ప్రారంభాలు..** విద్యుత్, రైల్వే, రోడ్డు, రక్షణ రంగాలకు చెందిన రూ.13,430 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని ఇవాళ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.4,922 కోట్ల విలువైన కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు శంకుస్థాపనలు చేశారు.

**కేంద్రం సహకారంతోనే సూపర్ హిట్..** రాష్ట్రానికి 16 నెలలుగా ప్రధాని మోదీ అందిస్తున్న సాయం మరువలేనిది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మెగా డీఎస్సీ, పీఎం కిసాన్–అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, తల్లికి వందనం, దీపం–2.0, పెన్షన్ల పంపిణీ వంటి సంక్షేమ పథకాలను కేంద్రం సహకారంతోనే సూపర్ హిట్ చేశాం. కేంద్రం సహకారంతోనే అమరావతిని నిలబెట్టాం. పోలవరాన్ని గాడిన పెట్టాం. విశాఖ ఉక్కును బలోపేతం చేశాం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అత్యధిక పెట్టుబడులు సాధిస్తోంది. ఉమ్మడి విశాఖలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పెడుతోంది. ఇప్పుడు విశాఖకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా హబ్ వస్తోంది. నెల్లూరులో బీపీసీఎల్ రిఫైనరీ వస్తోంది. రాయలసీమకు త్వరలో హైకోర్టు బెంచ్ రాబోతోంది. సీమకు ఇంకా ఉక్కు, అంతరిక్షం, రక్షణ, ఏరోస్పేస్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్ల తయారీ, హరిత ఇంధనం, ఆహారశుద్ధి, సిమెంట్ పరిశ్రమలు వస్తున్నాయి. వీటితో పాటు సెమీకండక్టర్ యూనిట్లు, క్వాంటమ్ వ్యాలీ రావడానికి కారణమైన ప్రధానికి ప్రత్యేక ధన్యవాదాలు.

**ఆ శక్తి మోదీకివ్వాలి..** శక్తిపీఠం, జ్యోతిర్లింగం ఒకే చోట కొలువై ఉన్న దివ్యక్షేత్రం శ్రీశైలం. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పుట్టిన పౌరుషాల గడ్డపై జీఎస్‌టీ బచత్ ఉత్సవ్ సభకు ప్రధాని రావడం సంతోషదాయకం. దేశానికి ప్రగతి దిశగా నడిపే శక్తిని మోదీకివ్వాలని శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జునస్వామిని ప్రార్థిస్తున్నాను. వికసిత భారత్ లక్ష్యంగా సాకారం కావాలని కోరుతున్నాను. మోదీ విజయయాత్ర నిరంతరం కొనసాగాలి. బిహార్ ఎన్నికల్లోనూ గెలుస్తుందని విశ్వసిస్తున్నాను.

**వేల మంది శివ సేవకులు** మోదీ రాక సందరరేగా శ్రీశైలంలో భక్తులతో పాటు శివ సేవకులు కాషాయ వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. నంది మండపం సర్కిల్ నుంచి గంగాధర మండపం వరకు మోదీ కాన్వాయ్ వెళు_ండగా.. అటుగా ఉన్న భక్తులు, వేల సంఖ్యలో శివసేవకులు హరహర మహాదేవ నినాదంతో హోరెత్తించారు. మోదీ వాహనంలో నుంచే అభివాదం చేశారు. ఇంకోవైపు.. నల్లమల అటవీ ప్రాంతం కావడంతో సున్నిపెంట నుంచి శ్రీశైలం వరకు భారీ బందోబస్తు చేపట్టారు. 1,800 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత కల్పించారు.

# మోదీ ఓ కర్మయోగి

విద్యా, వైద్యం ఖర్చుల భారం తగ్గుతుంది. నిత్యావసర వస్తు ధరలు తగ్గడం వల్ల ఒక్కో కుటుంబానికి రూ. 20 వేలు వరకు ప్రయోజనం చేకూరుతుంది. ఆత్మనిరర్ భారత్ ద్వారా ప్రపంచ పటంలో దేశాన్ని నిలబెట్టారు. ప్రధాని మోదీ క ృషి కారణంగా దేశం, రాష్ట్రంలో పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. గూగుల్ వంటి అతిపెద్ద ప్రాజెక్టు రాష్ట్రానికి వచ్చింది. ధర్మాన్ని పట్టుకొని ముందుకు సాగే వ్యక్తి మోదీ. రెండు తరాలను ముందుకు నడిపిస్తూ భావితరానికి మార్గనిర్దేశం చేస్తున్నారు. ప్రపంచానికి దిశానిర్దేశం చేసే స్థాయికి భారత్‌ను తీసుకెళ్లారు. ఒక దేశపు జెండా పౌరుషంగా ఎలా రెపరెపలాడుతుందో.. అలా మన దేశాన్ని ప్రపంచపటంలో తలెత్తుకునేలా నిలిపిన ఘనత మోదీదే. రాష్ట్రంలో రూ. 13 వేల కోట్లు విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక హబ్ అభివ ృద్ధికే రూ. 4 వేల కోట్లతో శంకుస్థాపన చేశారు. రాయలసీమ ప్రాంతం పారిశ్రామిక ప్రగతి వైపు వేగంగా అడుగులు వేయడానికి కేంద్రం దోహదం చేస్తోంది. ప్రధాని మోదీ నాయకత్వం, సీఎం చంద్రబాబు సూర్తీ, మార్గదర్శకత్వంలో ప్రజల ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్తున్నాం. కూటమి ప్రభుత్వం మరో 15 ఏళ్లు సుస్థిర పాలన అందిస్తూ, పెట్టుబడిదారులు, పరిశ్రమల ఏర్పాటుకు నమ్మకాన్ని కలిగిస్తూ ఉండాలి. అలా మేమంతా ముందుకు వెళ్తాం. సోదరుడు, మంత్రి లోకేశ్‌కు అన్ని శాఖలు ఇచ్చినా సమర్థవంతంగా పని చేయగలడు" అని పవన్ కల్యాణ్ చెప్పారు.

# మల్లన్న సేవలో ప్రధాని

శక్తిపీఠం, ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో మల్లికార్జునస్వామి, భ్రమరాంబికాదేవిని ప్రధాని మోదీ గురువారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ప్రధాని తొలుత కర్నూలు విమానాశ్రయానికి చేరుకున్నారు. అప్పటికే అక్కడ ఉన్న గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. మోదీ, చంద్రబాబు, పవన్ ముగ్గురూ కలసి ఒకే హెలికాప్టర్లో శ్రీశైలంలోని సున్నిపెంట హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడ నంద్యాల కలెక్టర్ రాజకుమారి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, జేసీ విషు?చరణ్ తదితరులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్డుమార్గాన 10 కిలోమీటర్లు ప్రయాణించి మల్లన్న క్షేత్రానికి చేరుకున్నారు. ప్రధాన అర్చకుడు వీరన్న స్వామి నేత ృత్వంలో ఆలయ అర్చకులు, వేద పండితులు పూర?కుంభంతో స్వాగతం పలికారు. మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగానికి ప్రధాని ఏకవార రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన, పంచామ ృతాలతో అభిషేకం చేశారు. అదే విధంగా భ్రమరాంబికకు ఖడ్గమాల, కుంకమార్చన పూజలు చేశారు. తర్వాత మల్లిక గుండమ్మ దర్శనం చేసుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో ప్రధానికి వేద పండితులు వేదాశీర్వచనాలు ఇచ్చారు. అనంతరం అర్చక స్వాములు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఆయనకు స్వామివారి శేష వస్త్రాలు, స్వామి. అమ్మవార్ల చిత్ర పటం, ప్రసాదాలను అందజేశారు. శ్రీశైలంలో మొత్తంగా 3 గంటలు పర్యటించిన ప్రధాని.. 40 నిమిషాలు మల్లన్న సేవలో గడిపారు.

**ఛత్రపతి శివాజీ సూర్తి కేంద్రంలో మోదీ** చంద్రబాబు, పవన్‌తో కలిసి ప్రధాని మధ్యాహ్నం 12:35 గంటలకు ఛత్రపతి శివాజీ సూర్తి కేంద్రానికి వెళ్లారు. ముందుగా శివాజీ దర్బార్, గోడలపై శివాజీ జీవిత చరిత్రపై శిల్పాలతో కూడిన చిత్ర మాలికలను ఆయన ఆసక్తిగా తిలకించారు. ఈ సందరరేగా శివాజీ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం సూర్తి కేంద్రం నిర్వాహకులు టీజీ వెంకటేశ్, సుబ్బారెడ్డి తదితరులు ఆయనకు సూర్తి కేంద్రం జ్ఞాపికను అందజేశారు.

# కోరినవన్నీ ఇస్తున్నారు

'ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలన్నా ప్రధాని మోదీకి అపారమైన ప్రేమ. 16 నెలల్లో నాలుగు సార్లు రాష్ట్రానికి వచ్చారు. మనం అడిగిన కోరికలన్నీ తీరుస్తున్నారు' అని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి లోకేశ్ కొనియాడారు. రాష్ట్రంలో ఉన్నది డబుల్ ఇంజన్ సర్కార్ కాదు.. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు అని పునరుద్ఘాటించారు. కర్నూలు సూపర్ జీఎసటీ – సూపర్ సేవింగ్స్ సభలో గురువారం ఆయన మాట్లాడారు. అభివ ృద్ధిలో రాష్ట్రం నంబర్ వన్ కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరమన్నారు. స్థిరమైన అభివ ృద్ధి సాధించాలంటే సుస్థిర ప్రభుత్వం కొనసాగడం ముఖ్యమని తెలిపారు. దానివల్లే గుజరాత్ అభివ ృద్ధి చెందిందన్నారు. మోదీజీ వరుసగా 3సార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10 నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా భారత్ అభివ ృద్ధి చెందిందని చెప్పారు. సభలో ఏమన్నారో ఆయన మాటల్లోనే..

**దసరా, దీపావళి ఒకేసారి** సంక్షేమం– అభివ ృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండిలాంటివి. కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఏపీ అన్ని రంగాల్లో నంబర్ వన్ కావడం గ్యారెంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పేస్లేస్ పవర్‌ఫుల్. పౌరుషాల గడ్డ ఉమ్మడి కర్నూలు జిల్లా. బ్రిటిష్ వాళ్లను గడగడ లాడించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డివంటివారు జన్మించిన గొప్ప నేల ఈ జిల్లా. కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు. జీఎస్‌టీ తగ్గించాలని నిర?యం తీసుకున్నప్పుడు అధికారులు ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వస్తుందని చెప్పినా..నష్టం వచ్చినా పర్వాలేదు దేశానికి లాభం జరుగుతుందని ప్రధాని చెప్పారంటే ఆయనకు ప్రజలపై ఉన్న ప్రేమ తెలుస్తుంది. ప్రతి వస్తువుపైనా జీఎస్‌టీ తగ్గించడంతో ప్రజలు పండగ చేసుకుంటున్నారు. పేద ప్రజల చిరునవ్వే మన ప్రధానికి పండుగ. పేదరికం లేని దేశమే మన 'నమో' కల. జీఎస్‌టీ తగ్గించాలని ప్రధాని నిర?యం తీసుకున్న తర్వాత రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వచ్చి దాదాపు రూ.8 వేల కోట్లు నష్టపోతామని చంద్రబాబుకు చెప్పారు. ఆయన కూడా.. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు.. పేద ప్రజలకు రూ. వేల కోట్ల లాభం జరుగుతుంది కదా అని అన్నారు. మోదీ ఏ నిర?యం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే, దానికి చంద్రబాబు సంపూర? మద్దతు ఇస్తున్నారు. వీరిద్దరిదీ డబుల్ ఇంజన్ సర్కారు కాదు, డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు. ప్రధాని సాయంతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌నను రాష్ట్రంలో ఏర్పాటు చెయ్యమని కంపెనీ వాళ్లను కోరినప్పుడు.. వాళ్లు మాకు 3 అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. వెంటనే సీఎం ప్రధానిని కలిసి చెప్పగా.. ఆయన వెంటనే అంగీకరించారు. ఆయన సహకారం వల్లే భారత్‌లో అతి పెద్ద స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చింది. గూగుల్ ఏఐ హబ్, స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలు, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది.

**మోదీ ఏది ప్రారంభించినా విజయమే** నరేంద్ర మోదీ అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయమే. గుజరాత్‌ను పవర్ ఫుల్ స్టేట్‌గా మార్చారు. ఇప్పుడు దేశాన్ని సూపర్ పవర్‌గా మారుస్తున్నారు. గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు కేంద్ర ప్రభుత్వాలు అమెరికా వద్దకో, ఇతర దేశాల దగ్గరకో వెళ్లి సాయం కోరేవి. మోదీ రూటే సెపరేటు.

పహల్గావ్ దాడికి ప్రతిగా ఆయన కొట్టిన దెబ్బకు పాకిస్థాన్‌కు దిమ్మ తిరిగిపోయింది. అమెరికా టారిఫ్‌లు పెంచితే పెద్ద పెద్ద దేశాలు వణికిపోయాయి. మోదీ మాత్రం ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో ధైర్యంగా సాగుతున్నారు.

మోదీకి దేశ ప్రజలంటే నమ్మకం.. ప్రజలకు మోదీ అంటే నమ్మకం. ఆ నమ్మకమే దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోంది.

# ఒక్క ఓటుతో..అగ్ర స్థానంలో ఆంధ్ర

ఒక్క ఓటుతో ఆంధ్రను అగ్రస్థానంలో నిలిపారని అన్నారు. కర్నూలు సభలో ఆయన మాట్లాడారు. 'మీరు వేసిన ఒక్క ఓటే రూ.లక్షల కోట్ల అభివ ృద్ధి, రూ.వేల కోట్ల సంక్షేమం తీసుకొచ్చింది. ఒక్క ఓటు పోలవరానికి రూ.12,500 కోట్లు, అమరావతికి రూ.15 వేల కోట్లు, విశాఖ ఉక్కుకు రూ.11,400 కోట్లు, విశాఖకు రైల్వే జోన్, జాతీయ రహదారులకు రూ.70 వేల కోట్లు, రైల్వే ప్రాజెక్టులకు రూ.70 వేల కోట్లు, కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్, రూ.లక్ష కోట్ల బీపీసీఎల్ రిఫైనరీ, రూ.లక్ష కోట్ల ఆర్సెలార్ మిట్టల్ ఉక్కు పరిశ్రమ వచ్చాయి. మెగా డీఎస్సీ–2024 నిర్వహించి 16 వేల మందిని టీచర్లను చేసింది.. 65 లక్షల మంది అమ్మలకు తల్లికి వందనం కింద రూ.15 వేలు, రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు, అమ్మకు వందనం, స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత సిలిండర్లు, ఆటో డ్రైవర్లకు రూ.15 వేల సాయం.. ఇవన్నీ మీరు వేసిన ఒక్క ఓటుతోనే సాధ్యమయ్యాయి' అని ప్రజలనుద్దేశించి అన్నారు. సూపర్ జీఎస్‌టీతో నిత్యావసర సరుకులు, వస్తు, సేవల ధరలు తగ్గింపు, ప్రతి కుటుంబానికి రూ.20 వేలకు పైగా ఆదా అవుతోందని చెప్పారు. 'దీనిని ఇంటింటికీ తీసుకెళ్లడానికి సీఎం ఆదేశాలతో మంత్రి లోకేశ్ నేత ృత్వంతో ఒక టీం పని చేసింది. 98 వేలకు పైగా కార్యక్రమాలు నిర్వహించాం' అని వివరించారు. మోదీ ఆశీస్సులు, చంద్రబాబు, లోకేశ్ ఆలోచనతో.. రాష్ట్ర భవిష్యత్‌ను మార్చేలా గూగుల్ సంస్థ విశాఖకు రూ.లక్ష కోట్లకు పైగా పెట్టుబడులతో వచ్చిందని తెలిపారు. 'మన పిల్లల భవిష్యత్ కోసం ఈ కూటమి కొనసాగాల్సిందే. ఈ కూటమితోనే రాష్ట్రానికి, మనకు భవిష్యత్' అని స్పష్టంచేశారు.

# మీ స్పీడు మా తోడు

ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధితోనే భారతదేశ అభివ ృద్ధి ముడిపడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధిలో రాయలసీమ అభివ ృద్ధి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. 'ఢిల్లీ – అమరావతి' కలిసి ప్రగతిని పరుగులు తీయిస్తాయని స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ తొలుత శ్రీశైల మల్లికార్జునుడిని దర్శించుకున్నారు. అక్కడి శివాజీ సూర్తి కేంద్రాన్ని వీక్షించారు. అనంతరం కర్నూలుకు చేరుకున్నారు. నన్నూరు సమీపంలోని సభా వేదిక నుంచి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రూ.13,429కోట్లతో చేపట్టిన ప్రాజెక్టులు, పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. 'సోదర సోదరీ మణులకు నమస్కారములు' అంటూ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రధాని ప్రసంగంలోని ముఖ్యాంశాలు... ఆయన మాటల్లోనే..

**16 నెలల్లో పరుగు...** గత 16 నెలలుగా డబుల్ ఇంజన్ సర్కారుతో ఏపీలో ప్రగతి పరుగులు తీస్తోంది. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల సమర్థ నాయకత్వం తోడైంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తోంది. చంద్రబాబు చెప్పినట్లుగా 2047 నాటికి 'వికసిత్ భారత్'ను సాధించాలి. వికసిత్ ఆంధ్రప్రదేశ్‌తోనే వికసిత భారత్ సాధ్యమవుతుంది. వికసిత ఏపీలో రాయలసీమ అభివ ృద్ధి ఎంతో కీలకం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆత్మ గౌరవానికి, సంస్క ృతికి నిలయం. సైన్స్, ఇన్నోవేషన్‌కు కేంద్రం. ఇక్కడ అనంత అవకాశాలు, అపారమైన శక్తి ఉన్నాయి. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ రూపంలో సమర్థమైన నాయకత్వం ఉంది. రాష్ట్ర విజన్‌కు కేంద్ర ప్రభుత్వ మద్దతు సంపూర?ంగా లభిస్తోంది.

**కర్నూలుకు మేలు...** నేడు విద్యుత్ రంగం, జాతీయ రహదారులు, రైల్వే, వాణిజ్య ప్రాజెక్టుల్ని ప్రారంభించాం! కొన్నింటికి శంకుస్థాపన చేస్తున్నాం. ఇది దేశంలోని ఇతర ప్రాంతాలకు కనెక్టివిటీని పెంచి అభివ ృద్ధికి దోహద పడుతుంది. ఈ రోజు ఇక్కడ మూడు వేల కోట్ల విలువైన ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నాం. ఫలితంగా దేశ ఇంధన సామర్థ్యం మరింత పెరుగుతుంది. ఈ రోజు కర్నూలులో ప్రారంభమైన పనులు రాయలసీమలో ఉద్యోగాలు స ృష్టిస్తాయి. సీమ ప్రగతికి కొత్త ద్వారాలు తెరుస్తాయి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ఈ ప్రాంత ప్రజలకు నా అభినందనలు. ఇంధన విప్లవానికి ఏపీ ప్రధాన కేంద్రంగా మారింది. ఈ రోజు చంద్రబాబు నేత ృత్వంలో శ్రీకాకుళం నుంచి అంగుల్ (ఒడిశా) వరకూ గ్యాస్ పైప్‌లైన్ ప్రారంభమైంది. దీనిద్వారా 15 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేయవచ్చు. చిత్తూరులో కూడా ఎల్‌పీజీ ప్లాంట్ ప్రారంభించాం. విశాఖపట్నంలో సబ్బవరం నుంచి షీలానగర్ వరకూ కనెక్టివిటీ మెరుగు పరిచాం. రైల్వే రంగంలో కొత్త లైన్లు, రైళ్ల ఫ్లై ఓవర్లతో ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు లభిస్తున్నాయి.

**'స్థానిక' స్మరణం...** ప్రధాని మోదీ తన ప్రసంగంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పుణ్యక్షేత్రాలు, మహనీయులను స్మరించుకున్నారు. "అహోబిలం నరసింహ స్వామి, మహానందిలోని మహానందీశ్వరుడికి నా నమస్సులు. మంత్రాలయంలో కొలువైన గురురాఘవేంద్ర స్వామి ఆశీస్సులు మనందరిపైనా ఉండాలని ప్రార్థిస్తున్నాను. సౌరాష్ట్రే సోమనాథంచ.. శ్రీశైలే మల్లికార్జునమ్.. అని జ్యోతిర్లింగ స్తోత్రం చెబుతోంది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో మొదటిది సోమనాథ్ అయితే... రెండోది శ్రీశైలం. సోమనాథుడి భూమి సౌరాష్ట్రలో జన్మించడం నా అద ృష్టం. కాశీ సేవ చేయడం మరింత సౌభాగ్యం. నేడు... శ్రీశైల మల్లికార్జునుడి ఆశీస్సులు పొందాను. ఛత్రపతి శివాజీ సూర్తి కేంద్రాన్ని సందర్శించుకుని శ్రద్ధాంజలి అర్పించే అవకాశం లభించింది" అన్నారు.

**21వ శతాబ్దం మనదే..** ఇప్పుడు చంద్రబాబు ఆవేదనతో మాట్లాడారు. నేను ఆత్మవిశ్వాసంతో చెబుతున్నా. ఈ 21వ శతాబ్దం మన దేశానిదే. ఈ శతాబ్దం 140కోట్ల మంది భారతీయులది. అభివ ృద్ధి వేగంగా పరుగులు తీస్తున్న ఈ సమయంలో... గతాన్ని కూడా ఒకసారి గుర్తు చేసుకోవాలి. పదకొండేళ్ల క్రితం కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు సగటు తలసరి విద్యుత్ వినియోగం వెయ్యి యూనిట్లలోపు ఉండేది. నిత్యం కరెంటు కోతలు! వేలాది గ్రామాల్లో కనీసం విద్యుత్ స్తంభాలు కూడా ఏర్పాటు చేయలేని దుస్థితి. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. క్లీన్ అండ్ టోటల్ ఎనర్జీ వరకూ మన దేశం కొత్త రికార్డులు నెలకొల్పుతోంది. ప్రతి గ్రామానికి విద్యుదీకరణ, ప్రతి కుటుంబానికి విద్యుత్ సరఫరా జరుగుతోంది. పరిశ్రమలకు సమ ృద్ధిగా విద్యుత్ లభిస్తోంది. తలసరి విద్యుత్ వినియోగం 1400 యూనిట్లకు పెరిగింది.

**ప్రజలే ప్రాధాన్యం...** ప్రజా ప్రయోజనమే కేంద్రం (సిటిజన్ సెంట్రిక్ డెవల్‌పమెంట్)గా ఎన్డీయే ప్రభుత్వం సరికొత్త సంస్కరణలు ప్రవేశపెట్టింది. ప్రజల జీవితాలను మరింత సుఖమయం చేయడమే మా సంకల్పం. దేశంలో రూ.12 లక్షల్లోపు ఆదాయానికి పన్నులేకుండా చేశాం. తక్కువ ధరకే మందులు, మెరుగైన చికిత్స, ఆయుష్మాన్ భారత్, వ ృద్ధులకు ఉచిత మందులతో కొత్త శకానికి నాంది పలికాం. దీంతో దేశ ప్రజల జీవన విధానంలో కొత్త అధ్యాయం లిఖించాం. దసరా శరన్నవరాత్రుల మొదటి రోజున జీఎస్టీ 2.0 ద్వారా ధరల భారం తగ్గించాం. ఇక్కడ లోకేశ్ నాయకత్వంలో జీఎస్టీ పొదుపు ఉత్సవాన్ని వేడుకగా చేసుకోవడం ఆనందం కలిగిస్తోంది. 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' ప్రచారాన్ని కూడా విజయవంతంగా నిర్వహించారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా ఏపీ ప్రజలకు రూ.8వేల కోట్లు ఆదా అయ్యాయి. ఈ పొదుపుతో పండగ సీజన్ ఆనందం మరింత పెరుగుతుంది. అదే సమయంలో... స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని (వోకల్ ఫర్ లోకల్) కోరుతున్నాను. కర్నూలును భారత దేశ డ్రోన్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న చంద్రబాబు సంకల్పం హర్షణీయం. దేశ రక్షణ రంగ శక్తి ఏమిటో ఆపరేషన్ సిందూర్‌లో మనందరం ప్రత్యక్షంగా చూశాం. ఈ ఆపరేషన్‌లో మన డ్రోన్లు అదుతేాలు స ృష్టించాయి. ప్రపంచం వాటిని చూసి అబ్బుర పడిందని గర్వంగా చెబుతున్నా. రాబోయే రోజుల్లో కర్నూలు డ్రోన్ రంగానికి ఎంతో కీలకంగా మారబోతోంది.

# ఆంధ్ర వైభవం

ఆంధ్రప్రదేశ్ సామర్థ్యం, అభివ ృద్ధిలో వేగంపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. దేశ ప్రగతిలో రాష్ట్ర పాత్ర గురించి తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు. ఏపీ పర్యటనలో భాగంగా తొలుత శ్రీశైలం చేరుకున్న ప్రధాని అక్కడ సుమారు గంటపాటు గడిపారు భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామివారి రుద్రాభిషేకం, అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు. ఆ సమయంలో ఆయన వెంట చంద్రబాబు, పవన్ కల్యాణ్ మాత్రమే ఉన్నారు. పూజల అనంతరం కొద్దిసేపు ఆలయ ఆవరణలోనే మోదీ ధ్యానముద్రలో గడిపారు. అనంతరం శ్రీశైలంలోపి ఛత్రపతి శివాజీ మహరాజ్ స్మారక సూర్తి కేంద్రాన్ని సందర్శించారు.

**కూటమి నేతల్లో ఆనందం** ఉదయం 10 గంటలకు కర్నూలు విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని శ్రీశైల క్షేత్ర సందర్శన, నన్నూరులో బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం సాయంత్రం 4.45కి ఢిల్లీ తిరుగు ప్రయాణమయ్యారు. కర్నూలులో నిర్వహించిన జీఎస్టీ సభ విజయవంతం కావడంతో కూటమి నేతల్లో ఆనందం నెలకొంది. కేవలం జీఎస్టీ సభలా కాకుండా రాయలసీమ అభివ ృద్ధికి వేదికగా సభ నిర్వహణ సాగిందని నేతలు వ్యాఖ్యానించారు. చంద్రబాబు సైతం ఎక్స్‌లో తన ఆనందాన్ని పంచుకున్నారు. అక్టోబరు 16 ఏపీ ప్రజలకు రెట్టింపు ఆనందాన్ని అందించిందని ఆయన పేర్కొన్నారు.

**విమానాశ్రయంలో ఘన స్వాగతం** గురువారం ఉదయం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ప్రధాని కర్నూలు విమానాశ్రయానికి చేరుకున్నారు. అప్పటికే అక్కడికి చేరుకున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ప్రధానికి స్వాగతం పలికారు. కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీష్ గుప్త, డీఐజీ కోయ ప్రవీణ్, ప్రిన్సిపల్ సెక్రెటరీ ముకేశ్ కుమార్ మీనా, ప్రధానమంత్రి పర్యటన వ్యవహారాల ప్రత్యేక అధికారి వీరపాండియన్, రాజమండ్రి, మచిలీపట్నం, కర్నూలు, నంద్యాల ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, వల్లభనేని బాలశౌరి, నాగరాజు, శబరి తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.



# ప్రతి భారతీయుడి బాగు కోసం శ్రీశైలంలో ప్రార్థించాను: ప్రధాని మోదీ







**శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ప్రధాని మోదీ**
**దేశ ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు చేసినట్లు వెల్లడి**
**ప్రధాని వెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**
**శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించిన ప్రధాని**
**మల్లన్నను దర్శించుకున్న నాలుగో ప్రధానిగా నరేంద్ర మోదీ**
**రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

పల్లె వెలుగు శ్రీశైలం ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో, మంచి ఆరోగ్యంతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రధాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంద్యాల జిల్లాలోని శ్రీశైలం క్షేత్రానికి చేరుకున్న ప్రధాని మోదీకి ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం ప్రధాని వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం యొక్క విశిష్టతను, చారిత్రక ప్రాముఖ్యతను అర్చకులు ప్రధానికి వివరించారు. అనంతరం ప్రధాని తన పర్యటనకు సంబంధించిన ఫోటోలను 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. ఈ పర్యటనతో శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న నాలుగో భారత ప్రధానిగా నరేంద్ర మోదీ నిలిచారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు ఈ ఆలయాన్ని సందర్శించారు. ప్రధానిగా మోదీ శ్రీశైలానికి రావడం ఇదే తొలిసారి.ఆలయ దర్శనం తర్వాత ప్రధాని మోదీ శ్రీశైలంలో ఉన్న శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. 1677లో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఈ క్షేత్రాన్ని సందర్శించిన దానికి గుర్తుగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి ధ్యాన మందిరాన్ని, శివాజీ విగ్రహాన్ని ప్రధాని పరిశీలించారు. కేంద్రం నిర్వాహకులు దాని ప్రాముఖ్యతను మోదీకి వివరించారు.అంతకుముందు కర్నూలు విమానాశ్రయానికి చేరుకున్న ప్రధానికి గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ రాష్ట్రంలో పరిశ్రమలు, విద్యుత్, రోడ్లు, రైల్వేలు, రక్షణ, పెట్రోలియం వంటి పలు రంగాలకు చెందిన సుమారు రూ. 13,430 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. నన్నూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ సంస్కరణలపై జరిగే బహిరంగ సభలో కూడా ఆయన ప్రసంగించనున్నారు.



# డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా..

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట..
## ఎస్ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి..



మహానంది,పల్లె వెలుగు డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా ఉంచి, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నామని మహానంది ఎస్ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ సమీపంలోని బహిరంగ ప్రదేశాల్లో డోన్ కెమెరాతో పర్యవేక్షించారు.ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాల అదుపునకు డ్రోన్ కెమెరాతో నిఘా పెట్టామన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారి పై, నిఘా ఉంచామన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుందరయ్య కాలనీ మురికిని పట్టించుకోరా..

## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు



పోరుమామిళ్ల అక్టోబర్ 16 (పల్లె వెలుగు)కలెక్టర్ గారు వీరి ఆవేదనను ఆలకించి డ్రైనేజీ వ్యవస్థను మరియు కంపచెట్లు తొలగించవలెను రంగసముద్రం మేజర్ పంచాయతీలో గల సుందరయ్య కాలనీ మురికిని పట్టించుకోరా కంపచెట్లను తొలగించాలని కాలనీ లోని ప్రజలు మా ద ృష్టికి తీసుకురావడం జరిగినది అందులో భాగంగా ఈరోజు సుందరయ్య కాలనీ మొత్తం తిరిగి వారి పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగింది వారు మా ద ృష్టికి తీసుకువచ్చిన సమస్యను. తెలియజేస్తూ కాలనీలో మురికి నీరు పోయే దానికి డ్రైనేజీ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని. అలాగే రోడ్ల వెంట మొత్తం వీధుల వెంట కంపచెట్లు ఏర్పడి అనేక రకాలుగా వీటి వలన పాములు. తేళ్లు ఇళల్లోకి వస్తున్నాయని వెంటనే మురికి కాలువలు శుభ్రం చేసి డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని పూర్తిగా కంపచెట్లను తొలగించాలని వారి ఆవేదనను తెలియజేయడం జరిగినది. ఇండ్ల మధ్యలో నీరు నిలిచి దుర్వాసన చెంది కనీసం అన్నం తినేదానికి వాసనకు భరించలేకపోతున్నామని వీరి ఆవేదన. గ్రామపంచయతీ సెక్రటరీకి ఎన్నిసార్లు చెప్పినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆక్రోసం ఆవేదన . పంచాయతీ సెక్రెటరీ కనీసం వీధిలో కన్నెత్తి చూడటం లేదని స్థానికంగా ఉండవలసిన సెక్రటరీ 4 గంటల సమయం అయితే బస్సు ఎక్కి ఇంటికి వెళ్ళిపోతున్నారని కనీసం ఫోన్ ద్వారా స్పందన కరువు అవుతుందని జిల్లా అధికారులు ఇప్పటికైనా రంగసముద్రం మేజర్ పంచాయతీకి పర్మినెంట్ సెక్రెటరీ వేసి అభివ ృద్ధి కొరకు పాటుపడాలని కాలనీవాసులు వారి బాధను ఆవేదనను తెలియజేసినారు వీరి సమస్యల పైన సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ద్వారా జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది.వీరి సమస్యను పరిష్కరించే విధంగా చూపుతామని హామీ ఇవ్వడం జరిగినది

# శబరి నీకు నా ఆశీస్సులు అన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.

**శబరి వల్లే నేను ఈ రోజు శ్రీశైలం వచ్చానన్న ప్రధాని మోడీ.**
**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని పొగర్తలతో ముంచిన ప్రధాని మోడీ.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. శ్రీశైలం పర్యటనలో భాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం ఉదయం 10.15 గంటలకు నంద్యాల జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయం కు చేరుకున్నారు. ఓర్వకల్లు విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ నజీర్ అహమ్మద్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర మంత్రులు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తదితరులు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన మంత్రికి మంత్రులు, ఎంపీ లను పరిచయం చేస్తూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కీ సీఎం పరిచయం చేస్తుండగా వెంటనే స్పందించిన ప్రధాని మోడీ శబరి వల్లే ఈ రోజు నేను శ్రీశైలం వచ్చాను అని తెలిపారు. పార్లమెంట్ లో పలుమార్లు సార్ శ్రీశైలం రండి, శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శనం చేసుకువాలనీ పిలిచారని అనగానే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మోడీ జీ మీరు ఎలా ఉన్నారు? సీఎం చంద్రబాబు ఆమె మన నంద్యాల ఎంపీ డాక్టర్ శబరి అనగానే, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెంటనే స్పందించి అవును నాకు తెలుసు ఆమె నన్ను చాలాసార్లు శ్రీశైలానికి రమ్మని పిలుచుకు వచ్చింది. శబరి వల్లే ఈ రోజు నేను శ్రీశైలం వచ్చాను. శబరి మీకు నా ఆశీస్సులు అని ప్రధాన మంత్రి అనగానే అక్కడ ఉన్న మంత్రులు, అధికారులు ఒక్కసారిగా ఆశ్చర్యంకు గురైయ్యారు. ప్రధాన మంత్రి అందరి ముందు పొగడడంతో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆనందంకు అవదులులేవు.

# నల్లమల ఘాట్ రోడ్డులో ప్రమాదం..డ్రైవర్ మృతి





మహానంది, పల్లె వెలుగు నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల్ల ఘాట్ రోడ్డులోని మలుపు వద్ద ఇటుకల దిమ్మెలను లారీ ఢీ కొన్న ప్రమాదంలో డ్రైవర్ మ ృతి చెందిన ఘటన గురువారం వేకువ జామున చోటుచేసుకుంది. ప్రయాణికుల వివరాల మేరకు.. కర్నూలు నుంచి క్లోరిన్ ట్యాంకర్లతో విజయవాడ వైపు వెళ్తున్న లారీ నల్లమల ఘాట్ రోడ్ లోని ఇటుక దిమ్మెలను ఢీకొందన్నారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మ ృతి చెందాడు. ఈ ప్రమాదం కారణంగా నంద్యాల -గిద్దలూరు వైపు రాకపోకలు సాగించే వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోవడంతో సుమారు 6 గంటల పాటు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. మహానంది పోలీసులు చంద్రశేఖర్ ,జనార్ధన్, గిద్దలూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, నాలుగు భారీ క్రేన్ల సహాయంతో లారీని పక్కకు తొలగించారు. దీంతో రాకపోకలు యధావిధాగా సాగాయి.



# మోడీ పర్యటనలో సిపిఎం నాయకుల అక్రమ అరెస్టు సరైంది కాదు.

**రాష్ట్ర అభివృద్ధికి నిధులు అడిగితే అక్రమ అరెస్టులా?, సిగ్గుచేటు.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాల కాలంలో నాలుగు సార్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చిన నరేంద్ర మోడీ ఏమాత్రం రాష్ట్ర అభివ ృద్ధికి నిధులు ఇవ్వకుండా రాష్ట్రాన్ని అప్పుల కూరుకుపోయేలాగున అమరావతి కి నీళ్లు మట్టి ఇచ్చి చేతులు దులుపుకొని మరోసారి 11 వేల కోట్లు ఇస్తున్నామని చెప్పి అది అప్పురూపంలో ఇస్తామని రాష్ట్రాన్ని అప్పులోబులో కూరుకు పోయేలాగా రాష్ట్ర ప్రజలను వంచించే నరేంద్ర మోడీకి నంద్యాల కర్నూలు జిల్లా పర్యటనలు చేయడం సరైంది కాదని, రాష్ట్రానికి నిధులు ఇవ్వాలని విభజన హామీలను నెరవేర్చాలని కోరుతూ నిరసన కార్యక్రమాలు చేపడుతున్న సిపిఎం కర్నూలు, నంద్యాల జిల్లాల నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించే సమయంలో బిజెపి ప్రతిపక్ష హోదాలో 15 సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా ఇస్తాము విభజన హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పి నేటికీ 11 సంవత్సరాలు అవుతున్న ఏ ఒక్క నెరవేర్చకుండా రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా పోలవరం కు నిధులు కేటాయించకుండా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ ఆపుతామని, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని, కేంద్రీయ విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు అనుమతిని ఇస్తామని, ఉత్తరాంధ్ర రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీని ఇస్తామని, చెప్పిన విభజన హామీలను తుంగలో తొక్కి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కూరుకుపోయేలాగున మోడీ మరోసారి మోసం చేసేందుకు రాష్ట్ర ప్రజలను వంచించే కార్యక్రమంలో భాగంగా నంద్యాల కర్నూలు జిల్లాకు రావడం సరైనది కాదని అన్నారు . రాష్ట్ర అభివ ృద్ధికి రాజధాని అమరావతికి ఎంత నిధులు ఇస్తారో తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా ప్రధాని పర్యటనకు అధికారులు అన్ని రకాలుగా స్కూలు కళాశాలల యాజమాన్యాలను బెదిరించి భయపెట్టి ఇబ్బందులకు గురి చేసే విధంగా వారి నుండి విద్యార్థులందరికీ సెలవులను ఇప్పించి వారి బస్సులను 30 కిలోమీటర్ల కు పైగా దాటించడం సరైంది కాదని అదే అధికారులు ఇతరులు ఎవరైనా బస్సును 30 కిలోమీటర్ల దూరం తీసుకువెళ్తే బస్సును సీజ్ చేసి యాజమాన్యాలపై కేసు నమోదు చేయడం జరుగుతుందని, ఇప్పుడు ఎందుకు ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలలకు,కళాశాలలకు సంబంధించిన బస్సులను వాడుతున్నారో చెప్పాలని, అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆశ, వివో ఏ, సిఆర్పీలను ఇతర స్కీములలో పనిచేసే వర్కర్ల అందరిని తొలగించి వారి స్థానాల్లో తమ అనుమాయియిలను ఎక్కించేందుకు లక్షల రూపాయలు తీసుకోవడం జరుగుతూనే ఉందని అన్నారు. ఇప్పుడు వాళ్లే ప్రధాని మోడీ మోడీ సభను జయప్రదం చేయడం కోసం క ృషి చేస్తున్నారని, ఒక్కొక్కరికి ప్రజలను సమీకరణ చేసేందుకు మూడు నుంచి ఐదు బస్సులను ఇచ్చి ఏం చేస్తారో తెలియదు కచ్చితంగా ప్రజలను తీసుకురావాల్సిందే అని అల్టిమేటం అధికారుల నుండి చోటామోటా కూటమి నాయకుల ఒత్తిడీ ఉందని అన్నారు .సభను సక్సెస్ చేయడం కోసం అహర్నిశలు క ృషి చేస్తున్న స్కీం వర్కర్స్ పై ఇప్పటికైనా కక్షపూరితమైన చర్యలను మానుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయించాలని, విభజన హామీలను అమలు చేయాలని ప్రధాని నుండి స్పష్టమైన వైఖరి తెలుసుకోవాలని అడిగేందుకు వెళ్తారని అనుమానంతో పోలీసులు సిపిఎం నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

# భూమా అఖిలప్రియ పిలుపుతో మోడీ సభకు తరలిన జనం



దొర్నిపాడు అక్టోబర్ 16 పల్లె వెలుగు న్యూస్ ఆళ్లగడ్డ నియోజకవర్గం శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ పిలుపుతో మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ గురువారం కర్నూల్ లో నిర్వహించే సూపర్ జీఎస్టీ సూపర్ సక్సెస్ భారీ బహిరంగ సభకు దొర్నిపాడు మండలం నుండి బస్సుల్లో జనాలు తరలి వెళ్లారు ప్రధానికి ఘన స్వాగతం పలికేందుకు కూటమి నాయకులు అందరం కలిసి సభను జయప్రదం చేసేందుకు భారీగా వెళుతున్నామన్నారు, కర్నూల్ సభలో నంద్యాల ప్రజల గళం కూటమిశక్తిగా వినపడాలన్నారు

# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ అవగాహన సదస్సు.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి నగరడొణ సుధీర్ ఆధ్వర్యంలో నంద్యాలలోని ప్రథమనంది వద్ద గల గాయత్రి అమ్మవారి గుడిలో బుధవారము రొజున నిర్వహించిన సమావేశములో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ పునః ప్రారంభం కానున్న సంధర్భంగ బ్రాహ్మణులలోని అనేక వర్గాలకు ఎటువంటి పథకాలు అందనున్నయి మరియు మరే ఇతర పథకాలు అందితె బాగుంటుంది అనె విషయాలపై క్లుప్తంగ చర్చించడమైనది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ చైర్మెన్ కె బుచ్చిరాంప్రసాద్ ముఖ్య అతిధిగ విచ్చెసి ఈ సమావేశములో బ్రాహ్మణ బంధు మిత్రులకు బ్రాహ్మణ కార్పరేషన్ గురించి అనేక అమూల్యమైన సలహాలు సూచనలు అందించారు. అధిక సంఖ్యలొ పాల్గొన్న బ్రాహ్మణులు వారి సందేహాలు,సూచనలను,సలహాలను బుచ్చిరాంమ్ ప్రసాద్ కి తెలియజేసారు. అనంతరం రామ్ ప్రసాద్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముందు చూపు,ఆలొచనతొ బ్రాహ్మణ సంక్షేమానికి ఎంతగానొ తొడ్పడె ఈ కార్పొరేషన్ ద్వార బ్రాహ్మణులకు అనేక పధకాలు అందనున్నాయని,భవిష్యత్ లొ అనేక క్రొత్త పధకాలను ప్రవేశపెట్టి బ్రాహ్మణులు ఆర్ధికంగ ఎదిగేందుకు క ృషిచేస్తామని తెలియజేసారు. కార్యక్రమంలొ పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమములొ రామ రాజు, హయగ్రీవాచార్యులు,దత్తాత్రేయ శర్మ,ప్రభాకర్ శర్మ,శాంతి,కలిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .



# కర్నూలులో 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్'
# బహిరంగ సభకు భారీగా జన సమీకరణ





## 20 బస్సులలో కార్యకర్తల ర్యాలీ ప్రారంభించిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు , ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ , మరియు మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్లు శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు పాల్గొంటున్న 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభకు కర్నూలు నగరంలో భారీగా జన సమీకరణ జరిగింది. ఈరోజు (16/10/2025) కర్నూలు పట్టణంలో గల రాగ మయూరి సభా ప్రాంగణంలో జరుగుతున్న ఈ సభకు కార్యకర్తలను తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆమె ఆధ్వర్యంలో 20 బస్సులలో కార్యకర్తలను సభాస్థలికి తరలించారు. ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మరియు క్లస్టర్ ఇన్‌చార్జి జనార్ధన్ ఆచారి దగ్గరుండి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు ఇన్‌చార్జి సుతారు రాఘవేంద్ర , 41వ వార్డు ఇన్‌చార్జి నాగేశ్వరరావు , యూనిట్ ఇన్‌చార్జీలు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీతో కర్నూలు పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున సభకు తరలిరావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

# సగిలేరు ఒడ్డున 40కి పైగా ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నా చేతపట్టని అధికారులు

## రంగసముద్రం నివాసి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి ఆవేదన, తక్షణ చర్యలు కోరుకు హెచ్చరిక



**రంగసముద్రం, పోరుమామిళ్ల ( పల్లె వెలుగు)** రెడ్డినగర్ నివాసి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి 16/10/2025 న పోరుమామిళ్ల మండల విద్యుత్ శాఖ ఏఇఈ కి సమర్పించిన విన్నపంలో తనపై చూపించిన అనుచిత చర్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసి, ప్రాంతంలోని ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్లు తక్షణమే పరిశీలించి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 04-08-2025న పోరుమామిళ్ల విద్యుత్ శాఖ ఏఇఈ గారు తన ట్రాన్స్‌ఫార్మర్ (సర్వీస్ నంబర్ 26331130003372, సర్వే నంబర్లు 1193, 1194) పై ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా స్తంభానికి నోటీసు అంటించి మూడు రోజుల్లో తొలగించమని ఆదేశించినట్లు అన్నారు. అయితే అదే మండల పరిధిలో, గురప్ప స్వామి ఆలయ సమీపంలోని సగిలేరు నది ఒడ్డున భూమిపై మూడు అడుగుల ఎత్తులో, ఏలాంటి సర్వీసులు లేకుండా దాదాపు 40కి పైగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి ఉన్నాయని, అవి పూర్తిగా ప్రమాదకర స్థితిలో ఉన్నప్పటికీ అధికారుల నుంచి ఏ ఒక్క నోటీసు లేదా చర్య కనిపించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రంగసముద్రం చెరువు మరియు సగిలేరు నది పరిసరాల్లోని ఆ అధిక సంఖ్యలో ట్రాన్స్‌ఫార్మర్లు వరద ప్రవాహానికి ప్రభావితం అవ్వగలిగే ఒక ప్రమాదకర పరిస్థితిని సృష్టిస్తున్నాయి . నీరు పెరిగితే తీగలు మునిగిపోవడం, విద్యుత్ సరఫరా విరామం లేదా షార్ట్ సర్క్యూట్ వలన భారీ ప్రమాదాలు సంభవించే అవకాశముందని విన్నపదారుడు ఆయన విన్నపంలో హెచ్చరించారు. గతంలో అతని పరిసర ప్రాంతాల్లో విద్యుత్ తీగల వల్ల పశువులు మరణించిన సంఘటనలు, గుంతపల్లి సమీపంలో ఇద్దరు వ్యక్తులు విద్యుత్ షాక్‌కు గురైన సంఘటనలూ చోటుచేసుకున్నాయని ఆయన మరింత ఉటంకించారు. లక్ష్మీనారాయణ గారు అధికారుల చర్యలో పక్షపాతం ఉన్నదని, అధికార పార్టీల నాయకులకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లు నిర్లక్ష్యంగా ఉన్న నేపథ్యంలో తనపై మాత్రమే చర్యలు తీసుకోవటం అన్యాయమని చెప్పి,



మొత్తం గ్రామ పరిధిలోని అక్రమ ట్రాన్స్‌ఫార్మర్లు కూడా తొలగించాలని డిమాండ్ చేశాడు. అవసరమైనట్లయితే తాను న్యాయస్థానాలను ఆశ్రయించాలని, ప్రజల భద్రత రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. స్థానికులను ఆందోళనలోకి నెట్టే ఈ పరిస్థితిపై విద్యుత్ శాఖను నిర్లక్ష్యంతో కూడిన చర్యలకు వస్తే ముప్పుగా ఉంటుందని గ్రామస్తులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాపాటి లక్ష్మీనారాయణ పేర్కొన్న అంశాలపై సంబంధిత అధికారులు శీఘ్రంగా స్థల పరిశీలన చేసి నివేదిక ఇస్తారని, ప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు మరియు విన్నపదారుడు కోరారు.

# గిరిజన విద్యార్థి పై దాడి చేసి తల్లిదండ్రులను కులం పేరుతో దూషించిన వికాస్ దిన్నేపాటి బసిరెడ్డి,హ్యాపీ కిడ్స్ పాఠశాలలను గుర్తింపు రద్దు చేయాలనీ కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారి డిఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన

**కడప బ్యూరో అక్టోబర్ 16 పల్లె వెలుగు** కడప నగర శివారులో వికాస్ దిన్నేపాటి బసిరెడ్డి పాఠశాల యాజమాన్యం ఐదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి విక్షిత్ నాయక్ పై దాడికి నిరసనగా విద్యార్థి తల్లిదండ్రులు బంధువులతో కలిసి విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి డిఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కడప నగర పరిధిలో వికాస్ దిన్నేపాటి బసిరెడ్డి పాఠశాల కరస్పాండెంట్ బసిరెడ్డి పాఠశాల నవోదయ ,సైనిక్ కోచింగ్ సెంటర్ కు అనుమతి లేకపోయినా పాఠశాల విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తూ వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ చింతకొమ్మదిన్నె మండలం సుగాలబిడికి చెందిన 5వ తరగతి విద్యార్థి విక్షిత్ నాయక్ కు విచక్షణ రహితంగా పిరుదుల పై దాడి చేసి స్వయాన పాఠశాల కరస్పాండెంట్ బసిరెడ్డి దాడి చేయడం సబబు కాదని ఖండించారు. ఇది తెలిసిన డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి, పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ వాళ్లకు బాధ్యత లేనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల దగ్గర నుండి నిత్యం మామూళ్లతో సరిపెట్టుకుంటున్నారన్నారు వికాస్ పాఠశాల కరస్పాండెంట్ దిన్నేపాటి బసిరెడ్డి,హ్యాపీ కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి విద్యార్థి తల్లిదండ్రుల సుగాలిబిడికి ఇంటి దగ్గరికి వెళ్లి విద్యార్థి తల్లిదండ్రులను కులంతో దూషించి మీరు ఎస్టీ వాళ్లు కనుక డబ్బులు ఏమైనా కావాలా కించపరిచే విధంగా మాట్లాడి భయాందోళనకు ఆందోళనకు గురి చేశారన్నారు. ఇలాంటి ఘటనలు జరుగుతున్న జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నట్లు అని వారు ప్రశ్నించారు. ఆందోళన చేస్తున్న వారి వద్దకు జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ శంషుద్దీన్ వచ్చి తక్షణమే ఆ రెండు పాఠశాలలకు నోటీసులు జారీ చేస్తామని, ఇలాంటి ఘటనలు జరగకుండా పై అధికారులతో మాట్లాడి గుర్తింపు రద్దు కోసం కూడా సిఫార్సు చేస్తామన్నారు.పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.ఎం .ఓబులేష్ యాదవ్ ,ఆర్.ఎం.పి.ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎన్.రాజా,



ఏఐఎస్ బి జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్ ,పిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొడవటికంటి నాగరాజు, ఏఐబిఎస్ఎస్ జిల్లా కార్యదర్శి బి.జగన్ నాయక్ , ఆర్ విఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల జగదీశ్ ,ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురురు బాబు,జిల్లా అధ్యక్షులు కొట్టం సుబ్బారావు, ఆర్ఎంపిఐ జిల్లా నాయకులు సుధాకర్, ఎన్ఎన్ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## "ఓటరుల చైతన్యం సమాజ మార్పుకై యువత ప్రతిజ్ఞ!

**యర్రగుంట్ల అక్టోబర్ 16 పల్లె వెలుగు** యర్రగుంట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్%--××% ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరం నాలుగవ రోజు కార్యక్రమం ఓటర్ల%ఓ% అవగాహన మరియు సర్వే కార్యక్రమంగా విజయవంతంగా స్థానిక శాంతినగర్ కాలనీలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ శ్రీ కనపర్తి త్రివిక్రమరెడ్డి గారు ప్రధాన అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత సమాజ మార్పుకు ప్రతినిధులని, ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణస్పందనని ఉద్బోధించారు. నైతిక ఓటు హక్కు వినియోగం ద్వారా మాత్రమే సుశాసనం సాధ్యమని సూచించారు. తదుపరి ఇంగ్లీషు అధ్యాపకుడు శ్ టి.వేణుగోపాల్, మరియు సీనియర్ అధ్యాపకులు సంటప్ప, నరహరి లు ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య%ఓ% వ్యవస్థలో ఓటు యొక్క ప్రాముఖ్యత, పెద్దల ఓటు హక్కు (%కూఎబశ్రీ ఖీశ్రీుఅఎష్ట్రఱంవ%) యొక్క యాలాధారాలు మరియు బాధ్యతాయుత ఓటరు కావాల్సిన అవసరాన్ని వివరిస్తూ విద్యార్థులను ప్రేరేపించారు.

ఎన్.ఎస్.ఎస్ స్వఛ్ఛంద సేవా కార్యకర్తలు "మీ ఓటు–మీ భవిష్యత్తు", " మార్పు కొరకు ఓటు –చక్కని భవిష్యత్తు కోసం ఓటు" "బుల్లెట్ కన్నా బ్యాలెట్ శక్తివంతమైనది" వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. మరియు స్థానికులతో కలిసి ఓటర్ల చైతన్యం మరియు సామాజిక మార్పు అనే అంశంపై ప్రతిజ్ఞ కూడా చేయించారు. ఈ ర్యాలీ శాంతినగర్ కాలనీలో ప్రజల ద ృష్టిని ఆకర్షించింది.తదుపరి జాతీయ సేవా పథకం స్వఛ్ఛంద కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఓటర్ల సర్వే నిర్వహించారు. కొత్త ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించారు. ఓటు విలువ, బాధ్యతాయుత ఓటు, మరియు ఎన్నికల్లో నైతికత గురించి ప్రజలతో నేరుగా చర్చించారు.ఈ మొత్తం కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ వి. నాగమహేశ్వరరెడ్డి గారు సమర్థవంతంగా సమన్వయం చేసి విజయవంతం చేశారు. ఆయన మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు రూపకర్తలని, ఓటు ద్వారా సమాజ మార్పు సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, ఉపాధ్యాయులు, స్థానికులు చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్తేజభరితంగా, ప్రేరణాత్మకంగా సాగింది.




## ఆపరేషన్ సక్సెస్ 'విశ్వగురువు' మోదీ నమస్కారం అందుకున్న అభిరుచి మధు.

### నంద్యాల జిల్లా బీజేపీ చరిత్రలో అద్భుత ఘట్టం.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీశైలం పర్యటన నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్షులు అభిరుచి మధు జీవితంలో చిరస్మరణీయమైన ఘట్టంగా నిలిచింది. దేశంలో, రాష్ట్రంలో ఎందరో మహానేతలకు దక్కని అరుదైన గౌరవం అభిరుచి మధుకు లభించింది. శ్రీశైలం హెలిప్యాడ్ వద్ద ప్రధానమంత్రి మోదీకి అభిరుచి మధు అభివాదం చేయగా, దానికి ప్రతిగా సాక్షాత్తూ 'విశ్వగురువు' ప్రధాని నరేంద్ర మోదీ నమస్కారం చేయడం విశేషం. పార్టీలో సామాన్య కార్యకర్తగా చేరి, అకుంఠిత దీక్షతో పనిచేసినందుకు దక్కిన ఈ గౌరవాన్ని ఆయన 'జన్మ జన్మలకు దక్కని అద ృష్టం'గా అభివరి?ంచారు. ప్రధాని దర్శన భాగ్యమే ఎంతో పుణ్యం చేసుకుంటే గానీ లభించదనే పరిస్థితుల్లో, కొద్దిమందికే అనుమతి ఉన్న ఈ సందర్భంలో మోదీ వద్ద ఆయన గుర్తింపు దక్కించుకోవడం బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది.

**రాయలసీమ అభివ ృద్ధికి రూ. 13,430 కోట్ల శంకుస్థాపనలు:** ప్రధాని మోదీ పర్యటన సూపర్ సక్సెస్ అయిందని, రాష్ట్ర అభివ ృద్ధికి ఇది శుభసూచకమని అభిరుచి మధు పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్ర అభివ ృద్ధికి రూ. 13,430 కోట్ల విలువైన అభివ ృద్ధి పనులకు ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయి. వీటిలో: రూ. 2,880 కోట్లతో కర్నూలు మూడు పూలింగ్ స్టేషన్లను అనుసంధానించే ట్రాన్స్ మిషన్ వ్యవస్థ. రూ. 4,920 కోట్లతో ఓర్వకల్ – కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లలో పనులు. వీటి ద్వారా సుమారు రూ. 21 వేల కోట్ల పెట్టుబడులు, లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వేల్పనూరు వాసి దుర్మరణం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 16 :** బండి ఆత్మకూర్ మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామానికి చెందిన బోయ బ్రహ్మయ్య (35) అనే వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. వేల్పనూరు గ్రామానికి చెందిన బ్రహ్మయ్య అనే వ్యక్తి నంద్యాలలో ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. తన స్వగ్రామమైన వేల్పనూరులో ఇంటికి మట్టితోలే పనులను చేపట్టాడని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో కూలీలకు డబ్బు ఇచ్చేందుకు బ్రహ్మయ్య వేల్పనూరుకు వెళ్లి తిరిగి నంద్యాలకు వస్తున్నాడు. రాత్రి ఎర్రగుంట్ల గ్రామం సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో పల్సర్ బైక్ పై వస్తున్న బ్రహ్మయ్య ఎగిరి పంట పొలాల్లో పడి అక్కడికక్కడే మరణించాడని ఎర్రగుంట్ల గ్రామస్తులు పేర్కొన్నారు. శవాన్ని రాత్రికి రాత్రే పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బద్వేలు లో సూపర్ జీఎస్టీ పై ఆర్‌టీఒఢికారుల అవగాహన బైక్ ర్యాలీ.



**బద్వేల్ అక్టోబర్ 16 (పల్లె వెలుగు )** సిద్దవటం రోడ్డులోని కార్యాలయం వద్ద నుండి ప్రధాన రహదారుల వెంబడి కొనసాగిన ర్యాలీ... జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన %వీఎ×% శేఖర్ రావు, బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప... ఈ కార్యక్రమంలో ఏ సిటీవో విజయలక్ష్మి , డి సి టి ఓ ,శ్రీనివాసులు, ప్రవీణ్ కుమార్ ,మరియు పట్టణంలోని డ్రైవింగ్ స్కూల్ మరియు బైక్ షోరూం షోరూంలా యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు... ఈ కార్యక్రమంలో రెవెన్యూ ,మరియు సచివాలయ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

## ఆటో ఢీకొని వృద్ధుడు మృతి.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లి గ్రామ సమీపంలోని తెలుగు గంగ కట్ట వద్ద రోడ్డు దాటుతుండగా ఆటో ఢీకొని వ ృద్ధుడు మ ృతి చెందినట్లు మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. గాజులపల్లి గ్రామానికి చెందిన బల్ల నర్సింహులు( 59) అనే వ ృద్ధుడు రోడ్డు దాటుతుండగా ఆటో ఢీకొని గాయపడ్డారన్నారు. చికిత్స నిమిత్తం గాజులపల్లెలో ఆసుపత్రికి తరలించామన్నారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ కోలుకోలేక మ ృతి చెందారని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## బోదకాలు పై సర్వే



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 16 :** వైద్య శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండలంలో బోదకాలుపై సర్వే నిర్వహించారు. కాకునూరు పార్నపల్లి గ్రామాలలో రాత్రిపూట ఫైలేరియా వ్యాధిపై సర్వేలు చేయడం జరిగింది. ప్రజలకు ఆరోగ్య జాగ్రత్తలు సూచనలు తెలిపి మెరుగైన సేవలు అందించే విధంగా వైద్య ఆరోగ్య సిబ్బంది ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండడం జరుగుతుందని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకారాన్ని ఇచ్చే ప్రజలు అనారోగ్యమును ఆరోగ్యశాఖ దూరంగా పారద్రోలే విధంగా ప్రముఖ పాత్ర వహిస్తుందని పేర్కొన్నారు రెండు గ్రామాలలో 308 మందికి రక్త నమోనాలను సేకరించారు. రాత్రి వేళల్లో సైతం ఇంటింటికి తిరిగి సర్వే చేపట్టారు. క్యూలెక్స్ దోమ కాటు వలన బోదకాలు వస్తుందని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి క్యూలెక్స్ దోమ కాటు వలన బోదకాలు వస్తుందని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి రక్త నమూనాలను సేకరించారు. దోమల వలన ప్రజలు అనారోగ్యంతో ఇబ్బందులు పడకుండా ప్రజలే స్వఛ్ఛందంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాత్రి వేళలో దోమ కాటుకు గురి కాకుండా దోమతెరలు వాడాలని సాయంత్రం సమయంలో ఇంటి తలుపులు మూసుకొని ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త చక్రవర్తి, సిహెచ్ఓ యూసఫ్ ఉన్నీసా, ఏఎన్ఎం సుజాత పాల్గొన్నారు.

## దేవనబండ దర్గాలో ప్రత్యేక పూజలు



**పల్లె వెలుగు రాయదుర్గం ఇంచార్జ్ ఆంజనేయులు** పత్తికొండ మండలం దేవనబండ గ్రామంలో వెలసిన ఫరీద్ వలీ బాబా కాసిం తాత దర్గా ప్రతి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు ఇక్కడికి దర్శనానికి అనంతపూర్ కర్నూలు జిల్లా వాసులే కాకుండా కరా?టక నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటుంటారు కొంతమంది భక్తులు ఇతర ప్రాంతాల నుండి వచ్చి దర్గాలో ప్రత్యేక పూజలు జరిపించి దర్గాలోనే నిద్రిస్తూ ఉంటారు వీరి కోసం ప్రతి గురువారం ఎవరైనా భక్తులు మొక్కుబడిగా అన్నదాన కార్యక్రమం చేయిస్తూ ఉంటారు గురువారం రోజు ఎవరూ లేని పక్షంలో గ్రామస్తులు దర్గా సిబ్బంది అన్నదాన కార్యక్రమం జరుగుతూ ఉంటారు అదేవిధంగా ఉరుసు పీర్ల పండగ వంటి పండుగలను ఎక్కడెక్కడ నుండో భక్తులు వచ్చి గ్రామస్తులతో పాటు ఘనంగా జరుపుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉంటుందని గ్రామస్తులు భక్తులు తెలిపారు

# గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారికి ఆత్మీయ స్వాగతం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు ఎయిర్పోర్ట్ కి విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారికి ప్రజా ప్రతినిధులు ఆత్మీయ స్వాగతం పలికారు.. కర్నూలు ఎయిర్ పోర్టులో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, భూపతి రాజు శ్రీనివాస్ శర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్, కర్నూలు జిల్లా ఇంచార్జి మంత్రి మరియు జలవనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు, ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్, రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి.ఫరూక్,రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్ రెడ్డి, చీఫ్ సెక్రెటరీ విజయానంద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, డోన్ ఎమ్మెల్యే జయసూర్యప్రకాష్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, ఆలూరు ఎంఎల్ఏ విరూపాక్షి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, మధుసూదన్, మయానా జాకియా ఖానం, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నాయకులు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, బాపురం రామక ృష?, మధుసూదన్ రెడ్డి, చింతా సురేష్ తదితరులు స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా కర్నూలు ఎయిర్ పోర్టు నుండి హెలికాప్టర్ లో సున్నిపెంట హెలిప్యాడ్ కి వెళ్ళి శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనం చేసుకొని అనంతరం సున్నిపెంట హెలిప్యాడ్ నుండి రాగమయూరి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు వచ్చి అనంతరం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ముగించుకొని సా.4.50 గం.లకు కర్నూలు ఎయిర్ పోర్ట్ నుండి ఢిల్లీ కి బయలుదేరి వెళ్లారు.

# మొన్న సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై, నేడు ఒక జిల్లా ఎస్పీపై కుల వివక్ష

## ఈ చర్యలను ఖండించిన

## మాల మహానాడు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లూరి గంగన్న



**ప్రొద్దుటూరు :16 అక్టోబర్ పల్లె వెలుగు** సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బి. ఆర్. గవాయ్ పై ఇటీవల బూటు విసరడం జరిగిన సంఘటన,అదే విధంగా ఒక జిల్లా యస్ పి కుల వివక్షతో ఆత్మహత్య ఎంత వరకు సమంజసం అని కారెం శివాజి వర్గం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లూరి గంగన్న మాట్లాడాడు.సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఒక దళితుడు అని అంతటి పదవిలో ఉన్నా కూడా ఓర్వలేక బూటు విసరడం వంటి చర్య కుట్ర అని ప్రజలకు పూర్తిగా అర్థం అవుతుంది. దళితులు ఉన్నత పదవులలో కూర్చోవడం జీరి?చుకోలేక ఇంత వివక్ష చూపుతున్నారు. ఒక న్యాయమూర్తి మీద బూటు విసరడం అంటే రాజ్యాంగం మీద విసిరినట్లే అని అన్నారు. ఒక ప్రధాన న్యాయమూర్తి పైనే ఇలా జరిగితే సామాన్య దళితుల పరిస్థితి ఏమిటి ఎవరిని ఆశ్రయించాలి అని దళితులు అత్యున్నత పదవులలో ఉండకూడదు అనే ఉద్దేశ్యంతో ఈ పని చేశారు అదే విధంగా ఒక జిల్లా యస్ పి కూడా కుల వివక్ష అనుభవించి ఆత్మ హత్య చేసుకున్నాడు అని మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గాఈ చర్యలను ఖండిస్తూ వ్యతిరేకిస్తున్నాను అని దళితులు తలచుకుంటే ప్రభుత్వాలు కూడా కూలిపోతాయి కేంద్రప్రభుత్వానికి ముగింపు రోజులు దగ్గర పడ్డాయి అని అల్లూరి గంగన్న మీడియా సమావేశంలో హెచ్చరించారు

# ‘మోదీ విజయం – భారత్ విజయం’

# ఏపీకి డబుల్ ఇంజన్ ఫలాల పంట









## జీఎస్టీ 2.0 తో ప్రజలకు ‘సూపర్ సేవింగ్స్’... త్వరలో రాయలసీమకు హైకోర్టు బెంచ్ 21వ శతాబ్దపు నేత మోదీ: సీఎం చంద్రబాబు ప్రశంసలు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కేంద్రంలో, రాష్ట్రంలో ‘డబుల్ ఇంజన్’ ఎన్డీఏ ప్రభుత్వం ఉండటం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు రెట్టింపు ప్రయోజనాలు దక్కుతున్నాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు వస్తున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రధాని మోదీ విజయం భారత్ విజయమని, అదే తమ విజయమని ఆయన ఉద్ఘాటించారు. గురువారం కర్నూలులో వేలాది మంది జనసందోహం మధ్య ఏర్పాటు చేసిన ‘సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్, బచత్ ఉత్సవ్’ భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందఠరేగా ప్రధాని మోదీతో కలిసి శ్రీశైల మహాక్షేత్రాన్ని దర్శించుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

**ప్రధాని మోదీ 21వ శతాబ్దపు నేత** ముఖ్యమంత్రిగా, ప్రధానిగా 25 ఏళ్ల ప్రజాసేవ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ప్రధాని మోదీకి ఈ సందఠరేగా సీఎం శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత అంకితభావంతో దేశానికి సేవలు అందిస్తున్న మోదీ ఓ విశిష్ట నేత అని కొనియాడారు. “సరైన సమయంలో సరైన చోట సరైన నేతగా ప్రధాని స్థానంలో మోదీ ఉన్నారు. ఆయన 21వ శతాబ్దపు నేత” అని వ్యాఖ్యానించారు. ‘విరామం లేకుండా ప్రజల సేవకే అంకితం: తాను చూసిన ప్రధానుల్లో మోదీ అత్యంత ప్రగతిశీల నేత అని, ఎలాంటి విరామం లేకుండా ప్రజల సేవకే అంకితమై ఉన్నారని సీఎం అన్నారు. ప్రపంచంలో అగ్రస్థానం: దేశ అభివ ృద్ధి కోసం ఆయన తీసుకువచ్చిన కీలక సంస్కరణల ఫలితంగానే ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రస్థానానికి చేరుకుందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యం: 11 ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉన్న భారతదేశం, ప్రధాని మోదీ సంకల్పంతో ఇప్పుడు 4వ స్థానానికి చేరిందని, ‘వికసిత్ భారత్’ లక్ష్యంలో భాగంగా 2047 నాటికి దేశం సూపర్ పవర్‌గా మారుతుందని ముఖ్యమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ‘ఆపరేషన్ సింధూర్’: ‘ఆపరేషన్ సింధూర్’ ద్వారా సైనికపరంగా భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటిచెప్పారని ప్రధానిని ప్రశంసించారు. బీహార్ విజయంపై ఆశాభావం: త్వరలో జరగనున్న బీహార్ ఎన్నికల్లో కూడా ఎన్డీఏ విజయం సాధిస్తుందని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

**జీఎస్టీ 2.0: ప్రజలకు రూ.15 వేల పొదుపు** ఒకే దేశం %--% ఒకే పన్ను %--% ఒకే మార్కెట్ నినాదంతో వచ్చిన జీఎస్టీ విధానంలో ప్రధాని మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలు దేశ ప్రగతి వేగాన్ని పెంచే కీలక నిర?యమని సీఎం అన్నారు. ధరల తగ్గుదల: ఈ సంస్కరణల వల్ల 99 శాతం వస్తువులు సున్నా నుంచి 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయని, తద్వారా నిత్యావసరాల ధరలు తగ్గాయని వివరించారు. ప్రతి కుటుంబానికి పొదుపు: జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికీ ఏటా రూ.15 వేల వరకూ ఆదా అవుతుందని స్పష్టం చేశారు. ‘భరోసా ఉత్సవ్’: జీఎస్టీ సంస్కరణలపై అవగాహన కల్పించేందుకు దసరా నుంచి దీపావళి వరకూ నిర్వహిస్తున్న ‘జీఎస్టీ బచత్ ఉత్సవ్’ నేడు ‘భరోసా ఉత్సవ్’ గా మారిందని సీఎం అన్నారు. ‘సూపర్ సిక్స్’ పథకాలు, ‘సూపర్ జీఎస్టీ’తో ప్రజలకు ‘సూపర్’గా పొదుపు జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు – హైకోర్టు బెంచ్ ప్రకటన ప్రధానమంత్రి మోదీ ఇచ్చిన ‘స్వదేశీ’ పిలుపే ప్రపంచ మార్కెట్లలో టారిఫ్‌లను ఎదుర్కొనేందుకు తారకమంత్రం అవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. సెమీకండక్టర్ల నుంచి శాటిలైట్ల వరకూ, చిప్‌ల నుంచి షిప్‌ల వరకూ ఏపీలోనే ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టామని తెలిపారు. రాయలసీమకు హైకోర్టు బెంచ్: రాయలసీమ ప్రాంత అభివ ృద్ధికి త్వరలో హైకోర్టు బెంచ్ రాబోతోందని ముఖ్యమంత్రి ఈ సందఠరేగా ప్రకటించారు. పెట్టుబడుల వ ృద్ధి: ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, ఇందులో భాగంగా విశాఖలో ఆర్సెల్లార్ మిట్టల్, %వి%15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా హబ్, నెల్లూరులో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ రిఫైనరీ వస్తున్నాయని తెలిపారు. రాయలసీమ పరిశ్రమలు: రాయలసీమలో స్టీల్, స్పేస్, డిఫెన్స్, ఏరో స్పేస్, డ్రోన్స్ తయారీ, సెమీకండక్టర్ యూనిట్, క్వాంటం వ్యాలీ వంటి కీలక పరిశ్రమలు రాబోతున్నాయని, ఇందుకు సహకరించిన ప్రధానికి ధన్యవాదాలు తెలియజేశారు. సంక్షేమం సూపర్ హిట్: కేంద్రం సహకారంతోనే ‘సూపర్ సిక్స్’ హామీలైన మెగా డీఎస్సీ, అన్నదాత సుఖీభవ (పీఎం కిసాన్), స్త్రీశక్తి వంటి పథకాలు ‘సూపర్ హిట్’ అయ్యాయని ఆయన వివరించారు. అలాగే పోలవరాన్ని గాడిన పెట్టి, అమరావతిని నిలబెట్టి, విశాఖ ఉక్కును బలోపేతం చేశామని తెలిపారు.

**రూ.13,429 కోట్ల ప్రాజెక్టులకు మోదీ శ్రీకారం** ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలో రూ.13,429 కోట్ల విలువైన అభివ ృద్ధి పనులకు ఈ సభ వేదికగా శ్రీకారం చుట్టారు. విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, పారిశ్రామిక, రక్షణ రంగాలకు చెందిన పలు ప్రాజెక్టులను ఆయన వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు. రూ. 9,449 కోట్లతో 5 శంకుస్థాపనలు: ఇందులో విద్యుత్ ట్రాన్స్ మిషన్ వ్యవస్థ, ఓర్వకల్లు–కొప్పర్తి పారిశ్రామిక కారిడార్, కొత్తవలస–విజయనగరం 4వ రైల్వే లైన్ వంటి కీలక ప్రాజెక్టులు ఉన్నాయి. రూ. 1,704 కోట్లతో 8 ప్రారంభోత్సవాలు: ఇందులో జాతీయ రహదారుల పనులు, నిమ్మకూరులోని %దీజూ% అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ గ్లాసుల ఉత్పత్తి కేంద్రం, చిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ వంటివి ఉన్నాయి. లి రూ. 2,276 కోట్లతో 2 జాతికి అంకితం: కొత్తవలస %--% కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులు, శ్రీకాకుళం– అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్‌లైన్‌లను ప్రధాని జాతికి అంకితం చేశారు.

**శ్రీశైలంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు** కర్నూలు పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హెలికాప్టర్‌లో శ్రీశైల క్షేత్రానికి వెళ్లి శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. శక్తిపీఠంలోని అమ్మవారిని దర్శించి వేదపండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని కూడా వారు సందర్శించారు.





# ప్రతి ఒక్క విద్యార్థి చదువు, సమాజం పట్ల గౌరవం కలిగి ఉండాలి

## మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి



**ముద్దనూరు:16 అక్టోబర్, పల్లె వెలుగు** ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మా రెడ్డి వెంకటక ృషా?రెడ్డి కుమారుడు ఎం. నిహాల్ రెడ్డి జన్మదిన సందఠరేగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట లో ఉన్న సాయి మేధ ఐ ఐ టి ఫౌండేషన్ విద్యా సంస్థ లో తను చదువుకుంటున్న స్కూల్ లో తోటి విద్యార్థుల సమక్షంలో స్కూల్ కరస్పాండెంట్ దండా రాజా మరియు సరస్వతి ఆధ్వర్యంలో యమ్ వి నిహాల్ రెడ్డి పుట్టినరోజు సందఠరేగా మొక్కలను నాటించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ సంధఠరేగా స్కూల్ కరస్పాండెంట్ డి.రాజా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిరాడంబరంగా పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలి అన్నారు.ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండే సమాజం పట్ల మానవతా విలువలు కలిగి మంచి పనులను చేయడం అలవర్చుకోవాలి అన్నారు.స్కూల్ లో చెట్లు నాటడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.ప్రతి విద్యార్థి చదువుతో పాటు సంస్కారం తో కూడిన విద్యను అభ్యసించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి మాట్లాడుతూ తన కుమారుడు యమ్.వి.నిహాల్ రెడ్డి జన్మదినం సంధఠరేగా స్కూల్లో పచ్చ ధనం తో పాటు స్కూల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మంచి ఫలాలు మరియు పుష్పాలు అందించే ఆలోచనతో మొక్కలను నాటించడం జరిగింది అన్నారు.ప్రతి విద్యార్థి తన తల్లిదండ్రుల సహకారంతో తాము చదువుకుంటున్న స్కూల్లో పుట్టినరోజు నాడు ఆడంబరాలకు పోకుండా నిరాడంబరంగా వేడుకలు జరుపుకుని కనీసం రెండు మొక్కలు నాటిన పర్యావరణం కలుషితం కాకుండా భావితరాలకు మంచి వాతావరణం అందించిన వారం అవుతామని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటినుండే సమాజం పట్ల గౌరవంగా,మానవతా విలువలు కలిగి ఆపదలో ఉన్న వారికి ఆదుకునే విధంగా వారిని తీర్చిదిద్దాలని కోరారు. అలాగే కుండిలో మొక్క ఎదగాలి అంటే ఖరీదైన కుండీ కాదు నాణ్యమైన మట్టి కావాలి.అలాగే విద్యార్థి తన నిజ జీవితంలో ఎదగాలి అంటే చదువు కంటే సంస్కారముతో కూడిన విద్య అవసరం అని అన్నారు. ప్రతి విద్యార్థి కష్ట పడి కాకుండా ఇష్ట పడి చదివితే ఉన్నత శిఖరాలను పొందుటకు సులభతరం అన్నారు.ఈ కార్యక్రమంలో తోటి విద్యార్థులు, ,తన తల్లిదండ్రులతో కలసి పుట్టినరోజు సందఠరేగా నిహాల్ రెడ్డి మొక్కలను నాటారు.తదుపరి నిహాల్ రెడ్డి కి తన తోటి విద్యార్థులు,గురువులు ,తల్లిదండ్రులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తదుపరి స్కూల్లో ఉన్న తన తోటి విద్యార్థులకు బిస్కట్స్ ప్యాకెట్లు,అరటి పండ్లు,పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సతీమణి యమ్ రాధ, కూతురు యమ్ వి దివ్య శ్రీ మరియు ఉపాధ్యాయ బ ృందం యమ్.అరుణ,సరస్వతి, నాగలక్ష్మి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్నూలు మోదీ సభ విజయవంతం

## ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన

## కల్లూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి రవి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగర శివారులోని రాగమయూరి సభా ప్రాంగణంలో ఈరోజు (16/10/2025) జరిగిన ‘సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్’ భారీ బహిరంగ సభ విజయవంతం కావడం పట్ల కల్లూరు మండలం (అర్బన్–2) ప్రధాన కార్యదర్శి రవి హర్షం వ్యక్తం చేశారు.ఈ సభకు లక్షలాదిగా తరలివచ్చి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మరియు మంత్రి నారా లోకేష్ బాబు ప్రసంగాలను శ్రద్ధగా ఆలకించిన ప్రజలకు, కార్యకర్తలకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.“ప్రధాని మోదీ సభను అఖండ విజయం చేసినందుకు కల్లూరు అర్బన్ పరిధి నుండి మరియు 19 వ వార్డు కాలనీవాసులకు ప్రత్యేక ధన్యవాదాలు ప్రతి ఒక్కరికి, నాయకులకు, కార్యకర్తలకు నా ప్రత్యేక ధన్యవాదాలు. కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి, అభిమానానికి ఈ సభ విజయమే నిదర్శనం. ప్రజల సహకారంతోనే ఈ చారిత్రక సభ విజయవంతమైంది” అని ప్రధాన కార్యదర్శి రవి హర్షం వ్యక్తం చేశారు . ప్రజలందరికీ మరొక్కసారి ధన్యవాదాలు తెలుపుతూ, ప్రభుత్వ సంక్షేమ, అభివ ృద్ధి ఫలాలను ప్రజల్లోకి మరింత తీసుకెళ్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



# ప్రమోషన్ వివాదం: అన్యాయం జరిగిందని హైకోర్టును ఆశ్రయించిన అంగన్‌వాడీ ఆయా

## కందనాతి గ్రామంలో నెలకొన్న వివాదం... సీనియారిటీ ఉన్నా పట్టించుకోలేదని ఆవేదన అంగన్‌వాడీ టీచర్ ప్రమోషన్‌ను రద్దు చేయాలని ప్రాజెక్ట్ అధికారులకు హైకోర్టు ఆర్డర్?

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని గుడికల్ సెక్టార్, కందనాతి గ్రామం అంగన్‌వాడీ కేంద్రం–3లో గత 14 ఏళ్లుగా ఆయాగా పనిచేస్తున్న షేక్ పర్వీనాకు అంగన్‌వాడీ టీచర్‌గా రావాల్సిన ప్రమోషన్‌ను తమ కంటే తక్కువ సీనియారిటీ, సక్రమ సర్టిఫికెట్లు లేని మరో ఆయాకు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేస్తూ న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే రెండుసార్లు హైకోర్టును ఆశ్రయించగా, తాజాగా కె. ఆనందమ్మకు ఇచ్చిన ప్రమోషన్‌ను రద్దు చేయాలని ఆదేశాలు వచ్చాయని చెబుతున్నా, ఐసీడీఎస్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు.

**ప్రమోషన్ ఇవ్వకుండా అన్యాయం** కందనాతి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం–1లో పదవీ విరమణ చేసిన టీచర్ స్థానంలో ఐసీడీఎస్ కార్యాలయం దరఖాస్తులు కోరినప్పుడు, 14 ఏళ్ల సీనియారిటీ, అవసరమైన విద్యార్హత ఉన్నందున తాను దరఖాస్తు చేసుకున్నట్లు షేక్ పర్వీనా తెలిపారు. అయితే, తన కంటే తక్కువ సీనియారిటీ ఉన్న కె. ఆనందమ్మకు ప్రమోషన్ ఇచ్చి, అంగన్‌వాడీ టీచర్‌గా నియమించారని ఆవేదన వ్యక్తం చేశారు.న్యాయం కోసం మొదట ఎమ్మిగనూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారులకు, ఆపై జిల్లా అధికారులకు, చివరగా జిల్లా కలెక్టర్‌కు కూడా విన్నవించుకున్నా న్యాయం జరగలేదని ఆమె పేర్కొన్నారు. విచారణ చేస్తామని హామీ ఇచ్చినా ఫలితం లేదని తెలిపారు.

**హైకోర్టును ఆశ్రయించిన వైనం** న్యాయం జరగకపోవడంతో, న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు పర్వీనా తెలిపారు. మొదటి విడత: 19/06/2025 తేదీన హైకోర్టును ఆశ్రయించగా, 30/06/2025 తేదీన (%ఫ్రా%. 14493/2025) హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారులు పట్టించుకోలేదని తెలిపారు. రెండవ విడత: దీంతో, తిరిగి 09/10/2025 తేదీన హైకోర్టును ఆశ్రయించగా, తాజాగా ఈరోజు (16/10/2025) (%ఫ్రా%.27953/2025) హైకోర్టు ఆర్డర్ ఇచ్చిందని, అందులో కె. ఆనందమ్మకు ఇచ్చిన ప్రమోషన్‌ను రద్దు చేయాలని ఆదేశించిందని షేక్ పర్వీనా చెబుతున్నారు. ఈ కోర్టు ఆదేశాలను అమలు చేయాలని తాను ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారులను వేడుకుంటున్నట్లు ఆమె మీడియా ద్వారా కోరారు.

**అధికారిణి వివరణ – ధృవపత్రాల వివాదం** ఈ విషయంపై ఎమ్మిగనూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణిని 'ఫోన్' ద్వారా వివరణ కోరగా, అంగన్‌వాడీ టీచర్ నియామకాలకు సీనియారిటీ, విద్యార్హతలు తదితర అంశాలను పరిశీలించేందుకు ఒక కమిటీ ఉంటుందని తెలిపారు.షేక్



పర్వీనా ఒరియెంటల్ సెకండరీ స్కూల్ (ఢిల్లీ) నుండి 10వ తరగతి చదివారని, అయితే ఆ సర్టిఫికెట్‌కు ఏపీలో గుర్తింపు లేదని అధికారిణి స్పష్టం చేశారు. కె. ఆనందమ్మ సెకండరీ బోర్డులో పదవ తరగతి చదివారని, అందుకే ఆమెకు నిబంధనల ప్రకారం అంగన్‌వాడీ టీచర్‌గా ప్రమోషన్ ఇచ్చామని వివరించారు.అయితే, ఈ వివరణను తోసిపుచ్చిన షేక్ పర్వీనా, కె. ఆనందమ్మ సర్టిఫికెట్లపై పూర్తి విచారణ జరపాలని, ఆమె చదువుకు, తెచ్చుకున్న సర్టిఫికెట్లకు సంబంధం లేదని ఆరోపించారు. తనకు న్యాయం జరిగేంతవరకు ఈ పోరాటాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆమె తెలిపారు. కనుక, తక్షణమే ప్రాజెక్ట్ అధికారులు, జిల్లా అధికారులు, కలెక్టర్ స్పందించి తనకు న్యాయం చేయాలని కందనాతి ఆయా షేక్ పర్వీనా వేడుకుంటున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, కోర్టు ఆదేశాలను అమలు చేసి, ఈ ప్రమోషన్ వివాదానికి తెరదించాలని కోరుతున్నారు.

## ప్రధాని సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు..



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఉమ్మడి కర్నూలు జిల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పర్యటన మరియు బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించడంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికార యంత్రాంగం ప్రదర్శించిన విశేష కృషి, నిబద్ధత వెలకట్టలేనిది.రాత్రింబవళ్ళు శ్రమించి సభా ప్రాంగణ శుభ్రత, నిర్వహణ, అలంకరణ, తాగునీటి సదుపాయాలు, పార్కింగ్ ప్రదేశాల శుభ్రత, హెల్ప్ డెస్క్‌లు, మజ్జిగ, మొబైల్ టాయిలెట్లు, సైన్ బోర్డులు వంటి ప్రతి అంశంలోనూ అధికారులు, సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ సమయపాలనతో, అత్యుత్తమ పనితీరును కనబరిచారు. ఈ సమిష్టి కృషి సభ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించింది.కేవలం కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందే కాకుండా, రాష్ట్రంలోని వివిధ పట్టణాల నుండి సహాయంగా వచ్చిన మున్సిపల్ అధికారులు, సిబ్బంది కూడా తమ వంతు కృషిని అందించి, సభ విజయోత్సవంలో భాగమయ్యారు. అందరి అంకితభావం, సమన్వయం వల్ల ప్రధానమంత్రి సభ ఎటువంటి అంతరాయం లేకుండా ఘనవిజయం సాధించింది.మీ అందరి శ్రమ, క్రమశిక్షణ, జట్టు భావన, సమయపాలన వలన ఈ భారీ ఈవెంట్‌ను అత్యుత్తమంగా నిర్వహించగలిగాము. దీనికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఈ విజయోత్సవంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు. మీ.. పి.విశ్వనాథ్, కమిషనర్ – కర్నూలు నగరపాలక సంస్థ.

## కమ్మరి పార్వతమ్మ సారథ్యంలో కర్నూలు మోదీ సభకు విశ్వబ్రాహ్మణుల భారీ హాజరు

### టీడీపీ నేతలతో కలిసి 'సూపర్ జీఎస్టీ' సభలో పాల్గొన్న కార్పొరేషన్ చైర్‌పర్సన్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలులో జరిగిన చారిత్రక 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కమ్మరి పార్వతమ్మ పెద్ద ఎత్తున కార్యకర్తలను, విశ్వబ్రాహ్మణ సోదరులను సమీకరించి సభను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వంటి మహానాయకులు పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మక సభకు కమ్మరి పార్వతమ్మ స్థానిక టీడీపీ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఉదయం నుండే ఆమె తన పరిధిలోని కార్యకర్తలను, ప్రజలను సమీకరించి, సుమారు 20 బస్సుల్లో వారిని దగ్గరుండి సభా ప్రాంగణానికి తరలించారు.ప్రధాని మోదీ ప్రసంగాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించడాన్ని కమ్మరి పార్వతమ్మ ప్రత్యేక శ్రద్ధతో ఆలకించారు. రాష్ట్రానికి రెట్టింపు ప్రయోజనాలు తెస్తున్న డబుల్ ఇంజన్ సర్కార్ కు విశ్వబ్రాహ్మణ వర్గం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు."ప్రజలకు పొదుపును, భరోసాను ఇస్తున్న 'సూపర్ జీఎస్టీ' ఉత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. ఈ విజయం మనందరి విజయం. విశ్వబ్రాహ్మణ సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వానికి మా వర్గం తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాం" అని ఆమె ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. కమ్మరి పార్వతమ్మ సారథ్యంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సభకు హాజరుకావడం ద్వారా, ఈ భారీ బహిరంగ సభ విజయానికి తమవంతు సహకారాన్ని అందించారు. ఈ జనసమీకరణలో ఆమె చూపిన చొరవను పార్టీ శ్రేణులు ప్రశంసించాయి.



# రంగ రంగా.. దోచేయ్ శుబ్బరంగా..!

## 15 వ ఆర్థిక నిధులు స్వాహా ఆరు నెలల క్రితం సస్పెండ్ అధికారుల ఉదార స్వభావం తిరిగి దొంగోడి చేతికి పగ్గాలు "రంగ"ని నియామకంపై ప్రజలు విస్మయం

**ఒంటిమిట్ట అక్టోబర్ 16 పల్లెవెలుగు ప్రతినిధి:** ఒంటిమిట్ట మండలం పేరెన్నికగన్న చారిత్రక ప్రదేశం. విష్ణుమూర్తి దశావతారాలలో శ్రీరాముడు ఒకటి. నాటి త్రేతాయుగంలో ధర్మమూర్తి కోదండరాముడు సీతాలక్ష్మణ సమేతంగా ఒంటిమిట్టలో నడియాడినట్లు ప్రతీతి. అలాంటి పరమ పవిత్రమైన పుణ్యగడ్డలో ఏ తప్పు చేయాలన్నా ఎవరైనా భయపడతారు. తెలిసి తెలియక ఎవరైనా తప్పు చేస్తే దానికి శిక్ష అనుభవించక తప్పదు. అది స్థానికుల స్థానికేతరులైనా అని వుందదు. ఈ గడ్డ మహిమ అలాంటిది మరి. అలా తప్పు చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పించుకోలేక ఉన్నతాధికారుల చేతిలో శిక్షింపబడి నేరచరిత్ర మూటగట్టుకొని తలదించుకొని వెళ్లక తప్పలేదు. అయినా సరే ఈ పుణ్యగడ్డపై పనిచేయుటకు వచ్చిన అధికారులు కోదండరాముని మహిమలు తెలుసుకోలేక తప్పుమీద తప్పు చేసి ప్రజాధనాన్ని దిగమింగి అడ్డంగా దొరికి నిందలపడి శిక్షకు గురికావడం సరా మామూలైంది. ఈ గడ్డపై గతంలో టెలిఫోన్ డిపార్ట్మెంట్‌లో పనిచేసిన వ్యక్తి ఓ ఎస్టీడీ బూతు ఏర్పాటు చేయడం కోసం బాధితుని దగ్గరనుండి లంచం తీసుకొంటూ అవినీతి అధికారుల చేతికి చిక్కి ఉద్యోగం పోగొట్టుకొని ఊసలు లెక్కపెట్టవలసిన పరిస్థితి వచ్చింది. ఒంటిమిట్ట మండలంలో అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డ మొదటి వ్యక్తిగా ఆయన నింద మూటగట్టుకొన్నాడు. ఇలా తప్పుచేసి తప్పించుకోలేక సస్పెండుకు గురైన అధికారులు, ప్రజాధనం బొక్కి చెక్ పవర్ రద్దు చేయించుకొన్న ప్రజాప్రతినిధులు మండలంలో చాలామంది వుండడం విశేషం. ఆ కోవకు చెందిన వారిలో మన రంగడు ఒకడు. అధికారం ముసుగులో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి, తోటి అధికారులతో చేయికలిపి దొంగ పద్దులు చూపి, పంపకాలు జరుపుకొని ఏమీ తెలియనట్లు మసలుకొన్న ఘనుడు. పత్రికల్లో ప్రచురితమై అధికారుల విచారణలో 15 వ ఆర్థిక నిధులు దుర్వినియోగం జరిగాయని నిగ్గు తేల్చబడి అందుకు బాధ్యులైన వారిలో కుమార రంగయ్యను ఆరు నెలలు క్రితం సస్పెండ్ చేసిన విషయం పాఠకులకు విధితమే. అలాంటి వ్యక్తికి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియమించడం





చూసి ప్రజలు విస్మయం చెందుతున్నారు. అధికారులకు ఈ విషయం తెలిసీ తిరిగి అదే మండలంలో కుమార రంగయ్యకు పోస్టింగ్ ఇవ్వడంచూస్తే దొంగోడి చేతికి పగ్గాలు ఇచ్చినట్లు వుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల ఉదార స్వభావంతో ఒంటిమిట్ట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఏకోరి నియమించబడ్డ కుమార రంగయ్య "కంచే చేను మేస్తే" అన్న చందంగా ఒంటిమిట్ట మండలానికి అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను శుబ్బరంగా దోచేస్తాడని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు కుమార రంగయ్య నియామకంపై పునరాలోచించి ఉన్నత విలువలు గల వ్యక్తిని మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియమించి మండలం అభివృద్ధికి పాటుబడాలని ఒంటిమిట్ట మండల ప్రజలు వేడుకొంటున్నారు.

# సంచలనం: రెండు తెలుగు రాష్ట్రాల్లో తొలిసారి... కర్నూలు మెడికల్ కాలేజీలో 'ఈ-కోర్టు' ప్రారంభం





## వైద్యులకు సులభతరం కానున్న సాక్ష్యాల సమర్పణ! సమయం, డబ్బు ఆదా: వీసీ డా. చంద్రశేఖర్ పనిచేసే చోటు నుంచే రాష్ట్రంలోని ఏ కోర్టుకైనా 'మెడికల్ ఎవిడెన్స్' ఇచ్చే అద్భుత అవకాశం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** వైద్య విద్య, న్యాయ వ్యవస్థల అనుసంధానంలో డా. ఎన్.టీ.ఆర్ హెల్త్ యూనివర్సిటీ ఒక కీలక ముందడుగు వేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి 'ఈ-కోర్టు' (%జు-జకఱ%') వ్యవస్థను కర్నూలు మెడికల్ కాలేజీలో ఆ విశ్వవిద్యాలయం ఉప కులపతి (వీసీ) డా. పి. చంద్రశేఖర్ గారు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఈ అధునాతన వ్యవస్థ వైద్యులకు ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా ప్రభుత్వ సంబంధిత కోర్టు కేసుల్లో సాక్ష్యాలను సమర్పించే ప్రక్రియను ఇది విప్లవాత్మకంగా మారుస్తుందని తెలిపారు.

**సమయం, డబ్బు ఆదా** "ఈ ఈ-కోర్టు వ్యవస్థ ద్వారా, కర్నూలు మెడికల్ కాలేజీ మరియు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (%++ం%)లో పనిచేస్తున్న వైద్యులు మరియు సిబ్బంది తమ పని ప్రదేశం నుండే రాష్ట్రంలోని ఏ కోర్టుకైనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'మెడికల్ ఎవిడెన్స్' ను అందించే చక్కటి అవకాశం లభించింది," అని వీసీ డా. చంద్రశేఖర్ వివరించారు. దీనివల్ల వైద్యులు కోర్టులకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది.

**ఎంతో సమయం ఆదా అవుతుంది.** ప్రయాణ ఖర్చులు, ఇతరత్రా డబ్బు ఆదా అవుతాయి. న్యాయ ప్రక్రియలో పాల్గొనేందుకు అందరికీ చాలా వెసులుబాటు కలుగుతుందని తెలిపారు వైద్యులు తమ విధులకు అంతరాయం కలగకుండా న్యాయవ్యవస్థకు సహకరించేందుకు ఈ ఈ-కోర్టు ఒక వారధిగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు ఈ నూతన వ్యవస్థ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏడీఎంఈ %ం% మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. చిట్టి నర్సమ్మ గారు, వైస్ ప్రిన్సిపల్ డా. రేణుక గారు, డా. సాయి సుధీర్ గారు, ఫోరెన్సిక్ ప్రొఫెసర్లు డా. బ్రహ్మాజీ గారు, డా. సుధకుమారి గారు, అలాగే వైద్యులు డా. నాగార్జున, డా. కోటేశ్వర రావు, డా. హరీష్ కుమార్, డా. సురేఖ, డా. సాహిల్, పీజీ విద్యార్థులు మరియు ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల వాయిదాకు.. ఆ రెండు పార్టీలే కారణం..!

### కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు.. కాయితీ విజయ్ కుమార్ రెడ్డి.



**కల్వకుర్తి ప్రతినిధి ,అక్టోబర్ 16, పల్లె వెలుగు దినపత్రిక:** తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దాల కాలం నుంచి సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన బీసీ సామాజిక వర్గాలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకురావాలన్న ఆలోచనతో 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాలకు 42% రిజర్వేషన్లు ఇచ్చి రాజ్యాధికార దిశలోకి తీసుకురావాలన్న ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఆలోచన మేరకు స్థానిక సంస్థల లో 42 శాతం రిజర్వేషన్లు కుల గణన ఆధారంగా ప్రత్యేక జీవో ద్వారా శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్ ఆమోదం కోసం పంపించడం జరిగింది. ఈ విషయంలో బీజేపీ నాయకులు కనీసం గవర్నర్ ను కలిసి ఒత్తిడి తేలేదు. బీఆర్ఎస్ ,బీజేపీ నాయకులు ఢిల్లీలో ధర్నా చేసే ప్రయత్నం కూడా చేయలేదు, న్యాయస్థానాల్లో ఇంప్లీడ్ పిటిషన్ కూడా వేయలేదు, దీంతో ఆ రెండు పార్టీలకు బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో బీసీ ప్రజలు గమనిస్తున్నారని విజయ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. బీసీ సంఘాల నేతలు కూడా ఆ రెండు పార్టీలను ఎందుకు నిలదీయడం లేదని మండిపడ్డారు. బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు బీసీ రిజర్వేషన్ విషయంలో ఎన్ని కుట్రలు పన్నినా.. కాంగ్రెస్ పార్టీ మాత్రం 42% రిజర్వేషన్ కచ్చితంగా ఇవ్వాలని దాని ద్వారానే ఎన్నికలు జరపాలని ఎంతో ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నిజాయితీని గుర్తించాలన్నారు. బీసీ రిజర్వేషన్ విషయంలో న్యాయస్థానాల్లో ఎన్ని చట్టపరమైన ఇబ్బందులు ఉన్న ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని పార్టీ పరంగానైనా బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి తీరుతామని ఆయన గురువారం కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

# సీఐ కి వినతి పత్రం అందజేసిన బేడ బుడగ జంగం నాయకులు



**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 16, ( పల్లెవెలుగు ) :** జడ్చర్ల పోలీస్ స్టేషన్ సీఐ కమలాకర్ ను కలిసిన బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు గురువారం రోజున జడ్చర్ల నియోజకవర్గ పోలీస్ స్టేషన్ లో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సీఐ ఆయన కు శాలువాతో సత్కారంచి పుష్పగుఛరే అందించారు. ఈ సందరరేగా బేడ బుడగ జంగం నాయకులు మాట్లాడుతూ%ూ% మహబూబ్నగర్ జిల్లాలో కొంతమంది యువత, కొంతమంది మేము నాయకులమని చెప్పుకొని తిరిగేవాళ్లు మద్యం-మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, చేడు మార్గం నుంచి మంచి మార్గానికి వచ్చేలా కృషి చేయాలని వారు కోరారు. మండలంలో జరిగే కొన్ని నేరాలను అదుపు చేయాలని సీఐ కి వినతి పత్రం అందజేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, సీఐకి వివరించి చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి అధ్యక్షులు పొన్నగంటి రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు కుమారి రవి, పొనకంటి దశరథం, ప్రధాన కార్యదర్శి గగనం మన్యం, సోషల్ మీడియా కన్వీనర్ సిరిగిరి చిత్ర సేన తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికలు వాయిదా.. పోలే అశోక్



**వెల్దండ, అక్టోబర్ 16, పల్లె వెలుగు దినపత్రిక:** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికలను నిర్వహించడం లేదని బి ఆర్ ఎస్ పార్టీ మండల యువ నాయకుడు పోలే అశోక్ విమర్శించారు. వెల్దండ మండల కేంద్రంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో అడ్డగోలు హామీలు ఇచ్చి బీసీ ప్రజలను మోసం చేసిందన్నారు. 42% రిజర్వేషన్ విషయంలో ప్రభుత్వాన్ని రాష్ట్ర హైకోర్టు రాజ్యాంగబద్ధ సవరణ కాదని హెచ్చరించినా వినకుండా సుప్రీం కోర్టు కు వెల్లింది అక్కడ కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలినా ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదన్నారు. కేవలం స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామన్న భయం పెట్టుకొని కోర్టుల చుట్టూ తిరుగుతూ కాలయాపన చేస్తుంది. ఇలాంటివి ప్రజలు గమనిస్తున్నారు వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

# వెల్జాల్ అంగన్వాడీ పోషణ మాసోత్సవ అవగాహనా సదస్సు

### ప్రత్యేక అధికారి ఐ సి డి ఎస్ వెల్జాల్ సెక్టర్ సూపర్వైజర్ తిరుమల



**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 16, ( పల్లెవెలుగు ) :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో గురువారంఅంగన్వాడి సెక్టార్ లో మాత, శిశు సంపూర? ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతూ ప్రతియేటా పోషకాహారం పై అవగాహనా కల్పిస్తూ మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్యర్యంలో పోషణ మాసోత్సవం నిర్వహిస్తుంది. ఈ సందర్బంగా ఈ రోజు వెల్జాల్ సెక్టార్ లోని రాంపూర్ గ్రామం లోని అంగన్వాడీ కేంద్రంలో ఐ సి డి ఎస్ అధ్యర్యంలో పోషణ మాసోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా సూపర్వైజర్ తిరుమల పాల్గొన్నారు. ఈ సందర్బంగా సి డి పి ఓ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, తీసుకోవాల్సిన ఆహారం, ఆరోగ్య సంరక్షణ పై అంగన్వాడీ టీచర్లకు అవగాహనా కల్పించారు.గర్భిణీలు తీసుకోవాల్సిన పోషకహారం, ఆరోగ్య సంరక్షణ వాటి వాటిపై క్లుప్తంగా వివరించారు.తదనంతరం సామూహిక శ్రీమంతలు,అన్న ప్రసన్నం,అక్షరబ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుప్రవేజర్ తిరుమల, హైస్కూల్ టీచర్ భిక్షపతి, ప్రైమరీ స్కూల్ టీచర్ పావని, గ్రామ అంగన్వాడీ టీచర్లు, పద్మ,లక్ష్మి, ఏ.ఎన్.ఎం. రేవతి, వేల్జాల్ సెక్టార్ అంగన్వాడి టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, పాల్గొన్నారు.

# ఈనెల 18 నా బీసీ సంఘాల జేఏసీ బంద్ పిలుపుకు మద్దతు ప్రకటిస్తున్నాం


### జర్పుల దశరథ్ నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లంబాడి హక్కుల పోరాట సమితి



**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 16, ( పల్లెవెలుగు ) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఈనెల 18వ తేదీ బంద్ కార్యక్రమానికి లంబాడి హక్కుల పోరాట సమితి మద్దతు తెలియజేస్తుంది. సామాజిక న్యాయం సకల రంగాల్లో న్యాయం జరగాలని మేము ఎంత మంది మాకు అంత వాటా జనాభా తమాషా ప్రకారం ప్రతి ఒక్కరికి రావాలని విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో శాసన రంగాల్లో ప్రతి ఒక్కరి వాటాను ఎవరికి వారు పంచాలని అభిప్రాయాన్ని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ భావిస్తుంది వారి న్యాయమైన డిమాండ్ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లు ప్రకటించి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల అవుతున్న రిజర్వేషన్లను ఇప్పటివరకు అమలు చేయకపోవడంతో ఒకపక్క చేస్తున్నట్టే నటించి మరోపక్క కోర్టులో స్టేలు వచ్చే విధంగా ప్రోత్సహిస్తూ బీసీలను మోసం చేసే కుట్ర ఏదైతే జరుగుతుందో దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన బీసీ సంఘాల జేఏసీ ఏదైతే బంధు కాలు ఇచ్చిందో దాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి కార్యకర్తలు నాయకులు రాష్ట్రవ్యాప్తంగా పాల్గొని మద్దతు తెలియజేయాలని పిలుపునిస్తున్నాం అన్నారు

# మొండి బకాయిలతో సమస్యల లో సహకార బ్యాంకులు

### రికవరీలో వెనుకబాటు అర్హత కోల్పోతున్న డిసిసిబి బ్యాంకులు కర్షకమిత్ర రుణాలకు రికవరీ అడ్డంకి




**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 16, ( పల్లెవెలుగు ) :** గ్రామీణ ప్రాంతాలలో రైతాంగానికి అన్ని రకాల పంట రుణాలను స్వల్పకాలిక ,దీరెకాలిక, రుణాలతో పాటు కర్షక మిత్ర ద్వారా లాంగ్ టర్మ్ రుణాలను మంజూరు చేస్తూ గ్రామీణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్న జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ తోపాటు వాటి పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు పిఎసిఎస్ సొసైటీలు ఇచ్చిన రుణాలు రికవరీ కాక తిరిగి రుణం పొందడానికి అర్హత కోల్పోతున్నాయి. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి పరిధిలో మొత్తం 89 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు సింగల్ విండో సొసైటీలు పనిచేస్తున్నాయి. ఇందులో 70% పిఎసిఎస్ సొసైటీలు జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డిసిసిబి బ్యాంకులు గతంలో రైతులకు ఇచ్చిన స్వల్పకాలిక దీరెకాలిక రుణాల రికవరీలో 50 శాతం వసూలు చేసిన సొసైటీలు మాత్రమే తిరిగి రుణాన్ని పొందడానికి అర్హత సాధించాయి మిగతా సొసైటీలు ఎక్కువ శాతం 50 శాతం మాత్రమే రికవరీ వసూళ్లు అయినట్లు తెలుస్తుంది. అలాంటి సింగల్ విండో సొసైటీలు తిరిగి రుణం పొందడానికి అర్హత కోల్పోయినట్లు తెలుస్తుంది. దీనివల్ల రైతాంగానికి దీరెకాలిక రుణాలతో పాటు ఇటీవల కర్షక మిత్రా పథకం కింద ఎగరకు ఐదు లక్షల చొప్పున కనిష్టంగా 8 లక్షల నుంచి గరిష్టంగా 15 లక్షల వరకు రుణాలను అందిస్తున్నారు. కానీ రిజర్వ్ బ్యాంక్ నిబంధన ప్రకారం 50% కంటే ఎక్కువ రుణాలు వసూలు చేసిన బ్యాంకులు మాత్రమే తిరిగి రుణాలు ఇవ్వాలని నిబంధనలు ఉండడంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయి. నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల, నారాయణపేట, మహబూబ్నగర్ జిల్లాలోని అనేక డిసిసిబి బ్యాంకులు వాటి పరిధిలోని సహకార సంఘాల కు రికవరీ అడ్డంకిగా మారింది. దీనివల్ల తిరిగి రుణాలు ఇవ్వలేకపోతున్నట్టు తెలుస్తుంది. ఆర్థిక అవసరాలు తీర్చడం ఆర్థిక అభివృద్ధిని బలోపేతం చేయటం కోసం సహకార సంఘాలు మారుమూల ప్రాంతాల ప్రజలకు బ్యాంకు సేవలను అందిస్తూ వాణిజ్య బ్యాంకుల కంటే దీటుగా రుణాలు ఇవ్వడంతో పాటు డిపాజిట్లు, ఓవర్ డ్రాపులు, పొదుపు ఖాతాలో, వ్యవసాయ వంట రుణాలపై రుణాలు తోపాటు బంగారం తాకట్టు రుణాలు, చిన్న మధ్యతరహా పరిశ్రమలకు దీరెకాలిక రుణాలను అందించి వ్యవసాయ రంగం పరిపుష్టిగా బలోపేతం చేసే దిశగా ఈ బ్యాంకులు పనిచేస్తున్నప్పటికీ రోజు రోజుకు తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించకపోవడం వల్ల బ్యాంకులు దివాలా తీసుకున్నట్లు తెలుస్తుంది. రికవరీ కోసం వెళ్ళిన బ్యాంక్ అధికారులపై అధికార పార్టీ నాయకులు వసూలు చేయకుండా అడ్డుకుంటున్నట్లు కూడా తెలుస్తుంది. రుణాల వసూళ్లకు వెళ్ళిన బ్యాంకు అధికారులపై గ్రామాలలో సర్పంచ్ స్థాయి ఎంపీటీసీ స్థాయి నాయకులు పెత్తనం చెలాయిస్తూ తీసుకున్న రుణాలను చెల్లించకుండా బ్యాంకు అధికారులను బెదిరిస్తున్నట్లు కూడా తెలుస్తుంది. ఇప్పటికే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మొత్తం 89 సహకార సంఘాలు పిఎసిఎస్ సొసైటీలు ఉన్నాయని వీటిని రాబోయే రోజుల్లో 115 కు పెంచుతూ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించినట్లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ మామిళ్ళపల్లి విష?వర్ధన్ రెడ్డి తెలిపారు. అంతేకాక జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ పరిధిలోని పాలకవర్గం పదవి కాలనీ ప్రభుత్వం రెండుసార్లు పొడిగించిందని సింగల్ విండో సొసైటీల ఎన్నికలు వచ్చేవరకు గతంలో పనిచేస్తున్న సింగల్ విండో అధ్యక్షులు సొసైటీ డైరెక్టర్లు పదవులలో కొనసాగుతారని ఆయన తెలిపారు. అంతేకాక ఉమ్మడి జిల్లాలో కొత్తగా 14 డిసిసిబి బ్యాంకులను ఏర్పాటు చేసేందుకు రిజర్వ్ బ్యాంకు కు ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆయన తెలిపారు. వనపర్తి జిల్లాలో ఖిల్లా గణపురం, పెబ్బేరు, పానగల్ మండల కేంద్రాల్లో కొత్త డిసిసిబి బ్యాంకులో ఏర్పాటు చేయుటకు రిజర్వ్ బ్యాంక్ అనుమతి కోసం అనుమతి కోసం ఎదురు చూస్తున్నామని అన్నారు. వీటితోపాటు నాగర్ కర్నూలు జిల్లాలోని తెలకపల్లి, పెద్ద కొత్తపల్లి, వంగూర్, మండలాలలో డిసిసిబి కొత్త బ్రాంచులు ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపగా అదే విధంగా గద్వాల జిల్లాలో ధరూర్, ఐజ మండల కేంద్రాలలో డిసిసిబి బ్యాంకులో అదేవిధంగా మహబూబ్ నగర్ జిల్లాలో కోయిలకొండ, భూత్పూర్, మండలాలు, నారాయణపేట జిల్లాలోని మద్దూర్, కోస్గి, రంగారెడ్డి జిల్లాలోని కొందూరు, మండల కేంద్రాలలో నూతన బ్రాంచ్ లకు రిజర్వ్ బ్యాంక్ ఆర్బిఐ కి అనుమతి ఇవ్వాలని ప్రతిపాదనలు పంపడం జరిగిందని రిజర్వ్ బ్యాంక్ అధికారులు సర్వే చేసి త్వరలోనే అనుమతులు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల రుణాల కింద 1950 కోట్లను వ్యవసాయ రుణాలను, అందులో దీరెకాలిక స్వల్పకాలిక రుణాలతో పాటు, బంగారంపై తాకట్టు రుణాలు, కర్షక మిత్ర ద్వారా రుణాలను అందించడం జరిగిందని డిసిసిబి బ్యాంక్ చైర్మన్ మామిళ్లపల్లి విష?వర్ధన్ రెడ్డి తెలిపారు, వివిధ జిల్లాలలో ప్రస్తుతం కొనసాగుతున్న డిసిసిబి బ్యాంకులు, సింగల్ విండో సొసైటీలు (పిఎసిఎస్) లు ఇచ్చిన రుణాలను రికవరీ చేయడంలో వెనుకబడి ఉన్నాయని అలాంటి అర్హత లేని సొసైటీలకు తిరిగి రుణాలు పొందే అవకాశం కోల్పోతున్నాయని అందుకోసం రైతులు, తీసుకున్న రుణాలను వెంటనే చెల్లించి తిరిగి రుణాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతుల పరపతి సంఘాలుగా చేదోడు వాదోడుగా చెయ్యి చెయ్యి కలుపుతే ఎదురేముంది అన్న విధంగా ప్రతి ఒక్క రైతు సొసైటీల అభివృద్ధి కోసం బలోపేతం కోసం కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గ్రామాలలో రాజకీయ నాయకులు కూడా తీసుకున్న రుణాలను చెల్లించే విధంగా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాబోయే నూతన పాలకమండలి ఎన్నికల తర్వాత కొత్త బ్రాంచ్ లతోపాటు కొత్త సొసైటీలను ఏర్పాటు చేస్తామని కొత్త సొసైటీలకు నూతన అధ్యక్షులు పాలకవర్గం ఏర్పాటు జరుగుతుందని అప్పటినుంచి మరింత గ్రామస్థాయిలో ప్రాథమిక సహకార సంఘాలు సొసైటీల సేవలు విస్తరిస్తాయని ఆయన అన్నారు.

# వెంకటా పూర్ గ్రామములో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశానికి హాజరై ప్రారంభించిన మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

**- పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా ఇంటి కలను సాకారం చేస్తాం**

**- అర్హులైన ప్రతి పేదవారికి విడుతల వారిగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం**



**ములుగు జిల్లా ప్రతినిధి, వెంకటాపూర్ (రామప్ప) అక్టోబర్ 16, ( పల్లె వెలుగు )** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీ కి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు బయ్యా ప్రమీల ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క. ఈ సందరరేగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవనోపాధికి చిహ్నంగా నిలిచిందని మంత్రి సీతక్క అన్నారు పేదల బాగోగుల పట్ల శ్రద్ధచూపడం అందులో భాగమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు అంటేనే కాంగ్రెస్ గుర్తుకు వస్తోంది. పేద ప్రజల కలల ఇళ్ల రూపంలో ప్రతిబింబించడానికి ఈ పథకం దోహదపడిందిఅని మంత్రి సీతక్క వివరించారు ప్రజా ప్రభుత్వమే నిజమైన రైతు%--%కూలీలకు అండగా నిలుస్తోందని మంత్రి సీతక్క అన్నారు రైతును "రాజు"గా చూడాలనే సంకల్పంతోనే సన్నవరి వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. తొమ్మిది నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్లతో రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణమాఫీ చేయడం, రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం, మూడు విడతల్లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు కట్టించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.అలాగే, 7 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, 17 లక్షల పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు నమోదు చేయడం వంటి సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వమే విజయవంతంగా అమలు చేసిందని మంత్రి సీతక్క అన్నారు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ జోడెద్దుల్లా సమపాళ్లలో ముందుకు వెళు తున్నాయి అని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కేవలం కమిషన్‌ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి పెట్టిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. పేదల గౌరవప్రదమైన జీవనానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# మోదీ సభ కు బయలుదేరిన కనకవీడు టిడిపి నాయకులు



**నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 16** నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సక్సెస్ కార్యక్రమంలో భాగంగా కర్నూల్ జిల్లా కు వస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన ను గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న ఆధ్వర్యంలో కనకవీడు గ్రామానికి చెందిన పొదుపు మహిళలు,తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున బయలుదేరారు.కేంద్రం ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టిన పేద ప్రజలకు ఉపయోగకరంగానే ఉంటుందని సూపర్ జీఎస్టీ సూపర్ సక్సెస్ కార్యక్రమాని చరిత్రలో నిలిచేలా చేద్దామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న, పురుషోత్తం, మోజెస్, హనుమంతు ,లక్ష్మన్న ,మాన్దొడ్డి ఈరన్న ,ప్రభాకర్, డీలర్లు కురవ మునుస్వామి, దుబ్బన్న ,నరసింహులు, క్రిస్టఫర్, లింగన్న ,లాజర్, దేవదాస్ అశోక్ మహిళలు తదితరులు పాల్గొన్నారు





# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభలో,,,,, రాష్ట మంత్రి నారా లోకేష్ తో సెల్ఫీ తీసుకున్న,,,,, డాక్టర్ బి వి జయనాగేశ్వర రెడ్డి,,,,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 16** ఎన్డీయే ప్రభుత్వం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలో జరిగిన సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. ఈ సందరరేగా సభా వేదిక వద్ద రాష్ట్ర మంత్రి, యువనేత నారా లోకేష్ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులతో సెల్ఫీ తీసుకున్నారు.



### మార్కెట్లకు కలిసొచ్చిన సానుకూల సంకేతాలు... 25,500 దాటిన నిఫ్టీ

భారత స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు కూడా లాభాల జోరును కొనసాగించాయి. ఇవాల్టి ట్రేడింగ్‌లో సూచీలు భారీ లాభాలను నమోదు చేశాయి. ముఖ్యంగా కంపెనీల రెండో త్రైమాసిక (%ు%2) ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయన్న అంచనాలతో పాటు, సానుకూల అంతర్జాతీయ సంకేతాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. దీంతో కొనుగోళ్ల జోరు వెల్లువెత్తింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 862.23 పాయింట్లు (1.04 శాతం) ఎగబాకి 83,467.66 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 261.75 పాయింట్లు (1.03 శాతం) లాభపడి 25,585.3 వద్ద ముగిసింది. ఈ ర్యాలీతో నిఫ్టీ కీలకమైన 25,500 పాయింట్ల మార్కును అధిగమించింది.

# బుగులోని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి





## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**భూపాలపల్లి అక్టోబర్ 16 పల్లె వెలుగు ప్రతినిధి:** బుగులోని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ బుగులోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం జాతర, బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ, పోలీస్, సింగరేణి, వైద్య, ఆర్టీసీ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.శాసన సభ్యులు మాట్లాడుతూ, రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో నవంబర్ 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరకు వేలాదిమంది భక్తులు తరలివస్తారని, అందువల్ల అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు.భక్తుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా తాత్కాలిక మరమ్మతులు, రహదారి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. భక్తులు గుట్టపైకి ఎక్కడానికి అనువుగా ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.పరకాల, భూపాలపల్లి మరియు ఇతర డిపోల నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యవసర వైద్య కేంద్రాలు, 108 అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. భక్తులకు సురక్షిత త్రాగునీరు అందించేందుకు ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు.జాతర సమయంలో భక్తుల రద్దీ నియంత్రణకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచాలని, అలాగే అటవీ శాఖ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జాతర నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారిగా చేపట్టాల్సిన పనులపై అంచనా నివేదికలు ఇవ్వాలని సూచించారు. సిసి కెమెరాల ద్వారా బందోబస్తు పర్యవేక్షణ చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే, అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఆర్టీసీ డిఎం ఇందు, డివిజనల్ పంచాయతి అధికారి మల్లికార్జున్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ రమణా రెడ్డి, దేవస్థానం ఈఓ బిల్ల శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నంబర్ ప్లేట్లు లేని వాహనాలను తక్షణం సీజ్ చేయాలి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు





**భూపాలపల్లి అక్టోబర్ 16 పల్లె వెలుగు ప్రతినిధి:** ఇసుక రవాణాలో పర్యవేక్షణ లోపం రావొద్దని కఠినంగా వ్యవహరించాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరాపై రెవెన్యూ, పోలీస్, అటవీ, మైనింగ్, గృహ నిర్మాణ, పంచాయతి రాజ్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంబర్ ప్లేట్లు లేని వాహనాలను తక్షణం సీజ్ చేయాలని, అలాగే అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన రీచ్ ల నుండి మాత్రమే ఇసుక రవాణా చేయాలని స్పష్టం చేశారు. లబ్ధిదారుల జాభితా, ఇతర ప్రభుత్వ పనులు పూర్తి అయిన వివరాలు ఎంపిడిఓ కు ఇవ్వాలని, పూర్తి అయిన పనులకు ఇసుక రవాణాను అరికట్టాలని తెలిపారు.మన జిల్లా ప్రజలకు మాత్రమే ఇసుక సరఫరా చేయాలని, ఇతర జిల్లాలకు లేదా ప్రాంతాలకు రవాణా పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.సరిహద్దుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు.అక్రమ ఇసుక నిల్వలు ఉంచితే అవి సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతి ఉంటుందని తెలిపారు. ఒక రోజుకు ఒక వాహనానికి మాత్రమే జారీ చేసిన కూపన్ ఆధారంగా ఒక ట్రిప్పు రవాణాకు అనుమతి ఉంటుందని, కూపన్ లేని వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు.అధిక లోడు వేసే వాహనాలపై సీజ్ చేయడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ గృహ నిర్మాణదారులు ఇసుక కొరకు తమ గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారా కూపన్ పొందాలని, గుర్తించిన రీచ్‌ల నుండి మాత్రమే రవాణా చేయాలని సూచించారు.ఆదివారాలు మరియు ప్రభుత్వ సెలవు దినాల్లో ఇసుక రవాణాకు అనుమతి ఉండదని ఆయన స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విధుల నిర్వహణ లో నిర్లక్ష్యం వహిస్తే విధుల నుండి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. మండలాల్లో తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీవోలు సంయుక్తంగా జిపివోలకు అవగాహన సమావేశం నిర్వహించాలని తెలిపారు. మండలం, మున్సిపల్ స్థాయిలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ టీము అధికారులు, జిపివోలు, పోలీస్, టి ఎస్ ఎమ్డిసి అధికారులు నిరంతర తనిఖీలు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన సమయపాలన పాటించాలని రీచ్ లలో రెండు షిఫ్ట్ లు పర్యవేక్షణ చేసేలా అధికారులను నియమించాలని తెలిపారు. ఇసుక రవాణాలో జిల్లాకు ఎలాంటి చెడ్డ పేరు తెవొద్దని పారదర్శకంగా, నిస్పక్షపాతంగా, కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులపై ఉందని తెలిపారు. పటిష్ట పర్యవేక్షణ వల్ల ఫలితాలు ఉంటాయని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే క్రమబద్ధీకరణ జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతిరోజు జారీ చేసిన కూపన్ల నివేదిక అందజేయాలని తెలిపారు. తక్షణ సమాచారాన్ని వాట్సప్ గ్రూపులో పెట్టాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో ట్రాక్టర్ల జాబితా అందుబాటులో ఉండాలని తెలిపారు.ఈ సమావేశంలో అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మైనింగ్ ఎడి జయరాజు, డిపిఓ శ్రీలత, భూపాలపల్లి నియోజకవర్గ మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అప్సడా రిజిస్ట్రేషన్ పురోగతిపై అధికారులతోసమీక్ష పాల్గొన్న మత్స్యశాఖ రాష్ట్ర కమిషనర్ రమా శంకర్ నాయక్



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరంచీఫ్ బ్యూరో: అక్టోబర్ 16, పల్లె వెలుగు** ఎగుమతులకు ఆమోగ్యమైన యాంటీబయటిక్ ఫ్రీ మత్స్య ఉత్పత్తుల అభివృద్ధికి మత్స్యశాఖ అధికారుల కృషి చేయాలని మత్స్యశాఖ రాష్ట్ర కమిషనర్ రమా శంకర్ నాయక్ అన్నారులి.

గురువారం పశ్చిమగోదావరి జిల్లాలో అప్సడా రిజిస్ట్రేషన్ల పురోగతిపై సమీక్షించడానికి జిల్లాకు విచ్చేసిన మత్స్య శాఖ రాష్ట్ర కమిషనర్ రమా శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో కలిసి మార్కెట్ యార్డ్ నందు మత్స్య శాఖ కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా మత్స్య శాఖ రాష్ట్ర కమిషనర్ రమా శంకర్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో అప్సడా రిజిస్ట్రేషన్ లు పురోగతి తక్కువగా ఉందని విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ లు ప్రత్యేక శ్రద్ధతో త్వరితగతిన రిజిస్ట్రేషన్ లను పూర్తి చేయాలన్నారు. సాంకేతిక ఇబ్బందులు ఏమైనా ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన గడువు ముగిసినదని, మరో 15 రోజులు గడువు కోరడం జరిగిందని, గడువు లోపుగా నూరు శాతం రిజిస్ట్రేషన్ లను పూర్తి చేయాలన్నారు. అప్సడా లో రిజిస్ట్రేషన్ కాకపోతే రైతులు వివిధ రాయితీలను నష్టపోతారని, ఈ విషయమై రైతులలో అవగాహన కల్పించాలన్నారు. పి ఎం ఎం ఎస్ వై పథకం అములుకు డి ఆర్ డి ఎ తో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, పి ఎం ఎం ఎస్ వై ప్రయోజనాలను లబ్ధిదారులకు అందేలా కృషి చేయాలి అన్నారు. పి ఎం ఎం ఎస్ వై దరఖాస్తులను ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని, మంజూరు ప్రక్రియలో ఏ అధికారి వద్ద ఉందో అందరూ చూడడానికి వీలవుతుందన్నారు. మనం తయారు చేసే మత్స్య ఉత్పత్తులు గ్లోబల్ స్టాండర్డ్ స్ తో ఉండాలని ఆదేశించారు. దీనికోసం ఫారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పకుండా కలిగి ఉండాలన్నారు. ఐరోపా, జపాన్, సౌత్ కొరియా, ఆస్ట్రేలియా దేశాలలో వారి స్టాండర్డ్స్ కు అనుగా లేకపోతే మన ఉత్పత్తులు నూరు శాతం తిరస్కరించడం జరుగుతుందని, దాని వలన మన మార్కెట్ పూర్తిగా దెబ్బతింటుందన్నారు. కనీసం వారు తిరిగి మనకి పంపకుండా సముద్రంలో కలిపి వేయడం జరుగుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని యాంటీబయటిక్ ఫ్రీ ఉత్పత్తులకు కృషి చేయాలన్నారు. ఐరోపాలో 37% ఎగుమతులు ఉండేవని, ప్రస్తుతం 11 శాతానికి పడిపోయిందని దీనికి కారణం యాంటీబయటిక్ ఉత్పత్తులే కారణం అన్నారు. దీనిలో వ్యాల్యూ ఎడిషన్ చాలా ముఖ్యమైనదని, వియత్నం దేశం తక్కువ ఉత్పత్తి చేసి ఎక్కువ లాభాలను ఎలా పొందుతున్నారని ఇటీవల ముఖ్యమంత్రి కలెక్టర్ల కానారేన్స్లో ప్రస్తావించారని ఈ సందర్భంగా తెలిపారు. మత్స్యరంగంలో వివిధ ప్రాసెసింగ్ యూనిట్ లలో పనిచేస్తున్న 40 వేల మంది మహిళలకు వ్యాల్యూ ఎడిషన్ ప్రైస్ కూడా ఇవ్వాల్సి ఉందన్నారు. మనదేశంలో ఉత్పత్తి అయిన యాంటీబయటిక్ ఉత్పత్తులను చైనా, వియత్నం దేశాలు మన వద్ద చాలా తక్కువ ధరకు పొంది వాటిని వ్యాల్యూ ఎడిషన్ చేసుకొని అమెరికాకు ఎగుమతులు చేసుకుంటూ లాభాలు సంపాదిస్తున్నాయన్నారు. వ్యాల్యూ ఎడిషన్ తో పాటు, డొమెస్టిక్ మార్కెటింగ్ పెంపుదలకు అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ అయ్యా నాగరాజా, సహాయ సంచాలకులు ప్రసాద్, ఎల్ ఎల్ ఎన్ రాజు, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్స్, మత్స్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బుగులోని జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్



**భూపాలపల్లి అక్టోబర్ 16 పల్లె వెలుగు ప్రతినిధి:** శ్రీ వెంకటేశ్వర స్వామి బుగులోని జాతర ఏర్పాట్లను గురువారం శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, పారిశుధ్యం, రవాణా, పార్కింగ్, విద్యుత్, వైద్య సేవలు తదితర అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతర, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులు వివరాలు తెలియజేశారు. అధికారులు పరస్పర సహకారంతో జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ శ్వేత పంచాయతీరాజ్ ఈ ఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంపిఓ రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పిలిస్తే కాదు తెలిస్తే బందులో పాల్గొనాలి

### బీసీ సమాజం ఇచ్చిన పిలుపుమేరకు బందు విజయవంతం చేయాలి

### గణపురం డిష్ సంఘము మున్నూరుకాపు సంఘము అధ్యక్షుడు బోట్ల శ్రీనివాస్ పటేల్



**భూపాలపల్లి అక్టోబర్ 16 పల్లె వెలుగు ప్రతినిధి:** బీసీ రిజర్వేషన్లను పెంచాలని దశాబ్దాలుగా మనం పోరాటం చేయటం మూలంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను పెంచుతూ జీవో నెంబర్ విడుదల చేయడం జరిగింది. బీసీ రిజర్వేషన్ల పెంపును వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతికి చెందిన నేతలు మన రిజర్వేషన్లను కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారు మనల్ని అడుగడుగునా అవమానిస్తున్నారు. 5% లేనటువంటి వాళ్లు 60% ఉన్న బీసీలను రాజకీయంగా అణచియాలని చూస్తున్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాల్సిన పార్టీలు బీసీల పట్ల చిన్నచూపు చూపుతూ తమాషా చేస్తున్నారు. ఇలాంటి కీలక సమయంలో మన బీసీల భవిష్యత్తు కోసం మన జాతి ఆత్మగౌరవం కోసం హైకోర్టు తీర్పును నిరసిస్తూ అలాగే బిసి రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణలు కల్పించాలని ప్రధాన డిమాండ్లతో బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు ఈనెల అక్టోబర్ 18 తేదీన తెలంగాణ రాష్ట్ర బంద్కు పిలుపునివ్వడం జరిగింది. ఈ బంద్ రేపటి మన బిడ్డల భవిష్యత్తు కోసమే మన ఆత్మ గౌరవాన్ని చాటడానికి మన బీసీల ఐక్యతను మరొకసారి రుజువు చేస్తూ రేపటి నుండి 18న నిర్వహించే రాష్ట్ర బంద్ వరకు జరుగు కార్యక్రమాలన్నిటిని విజయవంతం చేయాలని పిలుపునిచారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్సీ సిరికొండ పరామర్శ



**భూపాలపల్లి అక్టోబర్ 16 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలంలోని అప్పయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పల్లెబోయిన సదయ్య తల్లి పల్లెబోయిన కొమురమ్మ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను శాసనమండలి విపక్ష నేత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా కొమురమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# చీకట్లో మగ్గుతున్న కేసముద్రం మున్సిపాలిటీ ప్రజలు.

**కేసముద్రం, అక్టోబర్ 16:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో నెలల తరబడి వీధిలైట్లు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంసిపిఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి ఆవేదన వ్యక్తం చేస్తూ మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం వార్డు ఆఫీసర్ అన్సారీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మొగిలి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్, అమీనాపురం, సబ్‌స్టేషన్ తండా, ధన్నసరి పూర్వ గ్రామ పంచాయతీల్లోని ప్రధాన వీధులు, కాలనీల్లో లైట్లు కాలిపోయినా వాటి స్థానంలో కొత్తవి మార్చే చర్యలు మున్సిపాలిటి అధికారులు తీసుకోవడం లేదని తెలిపారు. గతంలో గ్రామ పంచాయతీ కాలంలో వీధి దీపాలు కాలిపోతే వెంటనే మార్చేవారని, మున్సిపాలిటీ ఏర్పడ్డ తర్వాత వాటిని మార్చడం లేదని, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి పెరిగిందని పేర్కొన్నారు. ఇంటిపన్నులు, నల్లాపన్నులు, ఇతర పన్నులు మాత్రం సక్రమంగా వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులు, ప్రజలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాల విషయంలో నిర్లక్ష్యం చూపడం విచారకరమన్నారు. చీకట్లో ప్రజలు విషపురుగులు, వీధి కుక్కలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇది ప్రజా భద్రతకు ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని మున్సిపల్ పరిధిలోని వీధిలైట్లు సక్రమంగా వెలిగేలా చూడాలని ఎంసిపిఐ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు జాటోత్ బిచ్చునాయక్, ఆంగోత్ చిట్టి, వాంకుడోతు రాజమ్మ, బి.సూర్య తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు

శుక్రవారం 17-10 -2025

# ప్రభుత్వ కొనసాగింపుతో ఎపి నెం.1 కావడం గ్యారంటీ

**మోడీజీ 3సార్లు ప్రధాని కాబట్టే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్**

**జిఎస్టీ సంస్కరణలతో రాష్ట్రప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి**

**ఆంధ్రప్రదేశ్ కు అన్నివిధాలా ప్రధాని మోడీ సహకారం**

**డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ తో ఎపిలో అభివృద్ధి పరుగులు**

**కర్నూలు సూపర్ జిఎస్ టి - సూపర్ సేవింగ్స్ సభలో మంత్రి లోకేష్**

**కర్నూలు చీఫ్ బ్యూరో అక్టోబర్ 16 పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలు అన్నా ప్రధాని మోడీజీకి అపారమైన ప్రేమ. 16నెలల్లో నాలుగుసార్లు రాష్ట్రానికి వచ్చారు, మనం అడిగిన అన్ని కోరికలు తీరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నంబర్ 1 కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్ లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వేడుకల్లో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అనేది ముఖ్యం. ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా మూడుసార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా అభివృద్ధి చెందింది. సంక్షేమం - అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి లాంటివి, కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఏపీ అన్ని రంగాల్లో నంబర్ 1 కావడం గ్యారంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పవర్ ప్లేసెస్. పౌరుషాల గడ్డ ఉమ్మడి కర్నూలు జిల్లా. బ్రిటిష్ వాళ్ళను గడగడ లాడించిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి , ముత్తుకూరు గౌడప్ప జన్మించిన గొప్ప నేల ఉమ్మడి కర్నూలు జిల్లా. కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు. సూపర్ జిఎస్టీ %--% సూపర్ సేవింగ్స్ తో దసరా, దీపావళి కలిపి ఒకేసారి వచ్చినట్లుగా ఉంది. అలాంటి సూపర్ పండుగను 140 కోట్ల ప్రజలకు అందించారు మన ప్రధాని నమో. పేద, మధ్య తరగతి ప్రజల పై పన్నుల భారం తగ్గించారు. ట్యాక్స్ తగ్గడం వలన ఒక్కో పేద, మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి 15 వేలు మిగులుతుంది. జిఎస్టి తగ్గించాలని నిర?యం తీసుకున్నప్పుడు అధికారులు ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు దేశానికి లాభం జరుగుతుందని నమో అన్నారు. నిత్యావసరాలు, విద్య, వైద్యం, వ్యవసాయం... ఇలా పేద, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే ప్రతి వస్తువు పై జీఎస్టీ తగ్గించారు. జీఎస్టీ తగ్గడంతో ప్రజలు పండగ చేసుకుంటున్నారు. పేద ప్రజల చిరునవ్వే మన నమో కి పండగ. పేద ప్రజల ఆనందమే మన నమో కి పండగ. పేదరికం లేని దేశమే మన నమో కల. జిఎస్టీ తగ్గించాలని ప్రధాని నిర?యం తీసుకున్న తరువాత మన ఫైనాన్స్ మంత్రి కేశవ్ వచ్చి దాదాపు 8 వేల కోట్లు నష్టపోతామని ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు ... పేద ప్రజలకు 8 వేల కోట్ల లాభం జరుగుతుంది కదా అని సిఎం అన్నారు. నమో ఏ నిర?యం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే, దానికి చంద్రబాబు గారు సంపూర? మద్దతు ఇస్తున్నారు. కేంద్రం లో మన నమో ... రాష్ట్రంలో మన సిబిఎన్. ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్. ప్రధాని సహాయంతో విశాఖ ఉక్కు ను కాపాడుకున్నాం. విశాఖ లో రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. పోలవరం పనులు వేగవంతం అయ్యాయి. అమరావతి పనులు వేగంగా జరగడానికి, కర్నూలు లో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరిస్తున్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రం లో ఏర్పాటు చెయ్యమని కంపెనీ వాళ్లను కోరినప్పుడు వాళ్లు మాకు మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. వెంటనే మన



ముఖ్యమంత్రి ప్రధానిని కలిసి చెప్పిన వెంటనే ఆయన దానికి అంగీకరించారు. నమో సహకారం వల్లే భారత్ లో అతి పెద్ద స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ కు వచ్చింది. గూగుల్, స్పేస్ సిటీ , డ్రోన్ సిటీ, కొప్పర్తి, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది. దట్ ఈజ్ ద పవర్ ఆఫ్ డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్. నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయమే. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత దేశానికి ప్రధానిగా నమో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. కష్టపడి పనిచేయడానికి ప్రత్యామ్నాయం లేదు. 25 ఏళ్ల అధికారంలో ఉన్నా మన నమో మొదటి రోజు ఎంత కష్టపడ్డారో ఇప్పటికీ అంతే హార్డ్ వర్క్ చేస్తూనే ఉన్నారు. గుజరాత్ ను పవర్ ఫుల్ స్టేట్ గా మార్చారు. ఇప్పుడు భారత దేశాన్ని సూపర్ పవర్ గా మారుస్తున్నారు. గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు. మన దేశ ప్రభుత్వాలు యూఎన్ దగ్గరకో, ఇతర దేశాల దగ్గరకో వెళ్లి సాయం కోరేవారు. మన నమో రూటే సెపరేటు. పెహల్గావ్ లో నమో కొట్టిన దెబ్బకి పాకిస్థాన్ దిమ్మ తిరిగిపోయింది. అమెరికా ట్యాక్సులు పెంచితే పెద్ద పెద్ద దేశాలు కూడా వణికిపోయాయి. నమో ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. నమోకి దేశ ప్రజలు అంటే నమ్మకం.. మనకి నమో అంటే నమ్మకం. ఆ నమ్మకమే దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# మోడీ సభ వల్ల రాష్టానికి ఒరిగిందేమీ లేదు ప్రజాధనం దుర్వినియోగం తప్ప..

**జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు**

**బనగానపల్లె అక్టోబర్ 16 పల్లె వెలుగు** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ సంస్కరణ సభ వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని ప్రజా దుర్వినియోగం అయిందని సిపిఐ కార్యదర్శి రంగ నాయుడు అన్నారు. గురువారం బనగానపల్లిలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ పార్టీ నాయకులు సిపిఐ మండల కార్యదర్శి శివయ్య ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ జిఎస్టి పేరుతో 55 లక్షల కోట్ల రూపాయలు ప్రజల నుంచి వసూలు చేసి కేవలం 48,000 కోట్ల రూపాయలు ఇచ్చి ప్రజలకు ఊరట కల్పించామనడం ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. జీఎస్టీ సంస్కరణ సభ వల్ల 10,000 బస్సులు, 8000 పోలీస్ బలగాలు, ప్రభుత్వ అధికారులు ,500 కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని విమర్శించారు. విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇస్తానన్న ప్రత్యేక హోదా, బుందేల?ండ్ ప్యాకేజీ, వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాలకు నిధులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వకుండా మోసం చేస్తుందన్నారు. వీటిని సాధించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఎందుకు ప్రశ్నించడం లేదో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడడానికి ఆంధ్రప్రదేశ్ టీడీపీ పార్టీ కారణం కాదా అన్నారు. అలాంటప్పుడు చంద్రబాబు నాయుడు మౌనం వెనుక కారణమేమిటి అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రానికి రావాల్సిన ప్రయోజనాలు కేంద్రం మెడలు వంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాధించాలన్నారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీలు విఫలం కావడంతో నిరుద్యోగులు నాయకులను ఆశ్రయించి వారి చేతిలో డబ్బులు పెట్టి మోసపోతున్నారన్నారు. సిద్దేశ్వర అలుగు నిర్మించాలని, వేదవతి , గండ్రేవుల ప్రాజెక్టు పూర్తిచేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. శ్రీశైలం నుంచి వేల టీఎంసీల నీరు సముద్రం పాలవుతుందన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దద్దనాల చెరువు ఎత్తిపోతలకు 25 లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేసినప్పటికీ నీరు నింపడంలో వీఫలంమయ్యారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న ఉల్లి తదితర పంటలకు గిట్టుబాటు ధర కలిపించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. జిల్లాలో రెండు పంటలు పండే భూములను రైతుల నుంచి బలవంతంగా లాక్కొని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం వాస్తవం కాదా అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సుగాలి ప్రీతి కి న్యాయం చేస్తానని వాగ్దానం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారం వచ్చిన తర్వాత నేడు మొహం చాటేసారన్నారు . పలుకురు లో జరుగుతున్న మైనింగ్ మాఫియా అడ్డుకోవాలని గ్రామ ప్రజలు జిల్లా కేంద్రం పి జి ఆర్ ఎస్ లో కలెక్టర్ రాజకుమారి కి ఫిర్యాదు చేశారని స్థానిక ఎమ్మెల్యే ,రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నిలుపుదల చేసి చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు, సుబ్బారెడ్డి, నంద్యాల జిల్లా ఏఐటియుసి ఆర్గనైజేషన్ సెక్రెటరీ శివ బాలకృష?, ప్యాపిలి సిపిఐ మండల కార్యదర్శి మహేష్, సిపిఐ నాయకులు నాగాంజనేయులు, ఏఐటీయూసీ కుళాయి స్వామి, ఏఐఎస్ఎఫ్ చందు తదితరులు పాల్గొన్నారు....... ఈ న్యూస్ %వంబనిశీఅంఱ

# రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలి.

**- వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ ను సందర్శించిన...**

**- రాష్ట పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**






**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 16 (పల్లె వెలుగు** రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలనీ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం వెంకటాపూర్ మండలం పాలంపేట లోని హరిత కాటేజ్ లో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ శిక్షణలో భాగంగా గత తొమ్మిది రోజులుగా కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్, తెలంగాణ టూరిజం తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నడుస్తున్న ఈ శిక్షణా శిబిరాన్ని మంత్రి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని మంత్రి సీతక్క సందర్శించి శిక్షణ తీసుకుంటున్న వాలంటీర్స్ తో ముఖాముఖి మాట్లాడి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క కాకతీయుల చరిత్ర గురించి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్రం, విదేశాల నుండి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తన జీవితం లో ఏ విధంగా ఈ స్థితికి వచ్చాను ఇక్కడున్న ప్రాంత ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడానికి వచ్చిన మీ అందరికీ అభినందనలు, మీరు ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశం మీరు ఇక్కడి నుంచి వెళ్ళాక మీ ప్రదేశాల్లో కాకతీయుల గురించి వివరించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ వరుసగా ఇది నాలుగవసారి వరల్డ్ హెరిటేజ్ క్యాంప్ రామప్పలో నిర్వహిస్తున్నామని ప్రతి సంవత్సరం వివిధ ప్రదేశాల నుండి వివిధ దేశాల నుండి వచ్చిన విద్యార్థినివిద్యార్థులకు కాకతీయుల కళా సంపద వారసత్వం వాటిని ఎలా కాపాడుకోవడం అనే అంశాల మీద మరియు వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ మాట్లాడుతూ మంత్రి పర్యాటక రంగానికి మరియు మేడారంకి ఏవిధంగా అభివృద్ధి చెందడానికి ప్రయత్నిస్తున్నారో, టూరిజం తెలంగాణలో ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో, ముఖ్యంగా యూత్ కి ప్రజలకు పర్యాటకం ఏ విధంగాదోహదపడుతుందనే అంశాల గురించి వివరించారు. గురువారం శిక్షణలో భాగంగా ప్రొఫెసర్ వెంకట్ రెడ్డి ఎన్ఐటి నుండి వచ్చి జాగ్రాఫికల్ ఇనార్మేషన్ సిస్టం మీద మరియు సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ వైఎల్ శ్రీనివాస్ క్యాంపుకు వచ్చి వాలంటీర్స్ కి ముఖ్యమైన సలహాలు సూచనలు టూరిజం కల్చర్ హెరిటేజ్ గురించి వివరించారు. డాక్టర్ జి మహేష్ హెరిటేజ్ ఆఫ్ తెలంగాణ మీద ప్రసంగించారు. ఆ తర్వాత డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ తెలంగాణ టూరిజం ప్రొడక్ట్స్ తెలంగాణ టూరిజం ఏ విధంగా అభివృద్ధి చెందుతుంది. తెలంగాణ టూరిజం యొక్క విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, డాక్టర్ కుసుమ సూర్యకిరణ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం మల్లన్న సేవలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ





**శ్రీశైలం అక్టోబర్ 16 పల్లె వెలుగు** శ్రీశైలం ఉదయం 11:38 గంటలకు గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భ్రమరాంబ గెస్ట్ హౌస్ నుండి బయలుదేరి నంది మండపం సర్కిల్ ద్వారా దేవాలయ ప్రాంగణంలోని గంగాధర మండపం వైపు పయనమయ్యారు. నంది మండపం సర్కిల్ నుండి గంగాధర మండపం వరకు మార్గమంతా దాదాపు 8,000 మంది శివసేవకులు కాషాయ వస్త్రధారణలో నిలబడి హర హర మహాదేవ అంటూ ప్రధానమంత్రి గారికి ఘన స్వాగతం పలికారు. దేవస్థానం ప్రధాన ద్వారం వద్ద వేద పండితులు పూర?కుంభంతో స్వాగతం పలికి భారత ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గార్లకు విభూతి, కుంకుమ ధరింపజేసి ప్రదక్షిణాకార మార్గంలో ఆలయ అంతరాగేనికి ఆహ్వానించారు. అనంతరం మొదట ధ్వజస్తంభ నమస్కారం, శివ సంకల్పం, అనంతరం రత్నగర్భగణపతి పూజ నిర్వహించారు. తరువాత మూలవిరాట్ శ్రీ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగానికి ఏకవార రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన, మహా మంగళ హారతి, మంత్రపుష్పాలతో భక్తిశ్రద్ధలతో దర్శనం చేశారు. తదుపరి నందీశ్వర దర్శనం చేసి, అర్చకులచే స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రసిద్ధి చెందిన మల్లికాగుండం వద్ద శ్రీ స్వామివారి గరాలేయ శిఖర దర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత ప్రధానమంత్రి గారు శ్రీ భ్రమరాంబ అమ్మవారి ముఖ మండపంలో ఆదిశంకరాచార్యులు ప్రతిష్ఠించిన శ్రీ చక్రమునకు ఖడ్గమాలతో కుంకుమార్చన నిర్వహించి, షోడశోపచార పూజలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అనంతరం అమ్మవారి హారతి స్వీకరించారు. తరువాత వేదాశీర్వచన మండపంలో వేద పండితులు చతుర్వేద ఆశీర్వచనం చేసి, అమ్మవారి తీర్థప్రసాదాలను ప్రధానమంత్రి గారికి సమర్పించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి శ్రీ స్వామి, అమ్మవార్ల చిత్రపటాలు మరియు శేష వస్త్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు గౌరవ ప్రద భారత ప్రధానమంత్రి గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా గారు, జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ గారు, జాయింట్ కలెక్టర్ శ్రీ సి. విషు? చరణ్ గారు, అడిషనల్ ఐజి ఆకే రవి కృష?, పోలీసు ఉన్నతాధికారి అధి రాజ్ సింగ్ రాణా, ఆలయ ఈఓ శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు





# పేలుబండలో వైభవంగా మహర్షి శ్రీ వాల్మీకి జయంతోత్సవం

**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ అక్టోబర్ 16:** శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండల పరిధిలోని పేలుబండ గ్రామంలో మహర్షి శ్రీ వాల్మీకి జయంతోత్సవం అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది. కార్యక్రమం గంగా పూజతో ప్రారంభమై హారతుల నడుమ సాగి, అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది.

సాయంత్రం గ్రామ పురవీధులలో వాల్మీకి కులబాంధవులు, గ్రామ ప్రజలు పాల్గొన్న ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తి భావంతో, ఐకమత్యంతో వాల్మీకి కులబాంధవులు సమిష్టిగా పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమాన్ని మహర్షి శ్రీ వాల్మీకి సేవా సంఘం, పేలుబండ గ్రామం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.



# ఇందిరమ్మ ఇళ్లు అంటేనే ప్రజా ప్రభుత్వం గుర్తుకు వస్తోంది




- పేదల కలల్ని సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది.
- పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా ఇంటి కలను సాకారం చేస్తాం.
- అర్హులైన ప్రతి పేదవారికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం.
- వెంకటాపూర్ గ్రామములో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశానికి హాజరై ప్రారంభించిన ...
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 16( పల్లె వెలుగు )** పేదల కలల్ని సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీ కి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు బయ్యా ప్రమీల ఇందిరమ్మ ఇల్లును రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవనోపాధికి చిహ్నంగా నిలిచిందని మంత్రి సీతక్క అన్నారు. పేదల బాగోగుల పట్ల శ్రద్ధచూపడం అందులో భాగమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు అంటేనే ప్రజా ప్రభుత్వం గుర్తుకు వస్తోందని, పేద ప్రజల కలల ఇళ్ల రూపంలో ప్రతిబింబించడానికి ఈ పథకం దోహదపడిందని మంత్రి వివరించారు. ప్రజా ప్రభుత్వమే నిజమైన రైతు%--%కూలీలకు అండగా నిలుస్తోందని అన్నారు. రైతును "రాజు"గా చూడాలనే సంకల్పంతోనే సన్నవరి వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. తొమ్మిది నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్లతో రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణమాఫీ చేయడం, రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం, మూడు విడతల్లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు కట్టించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. అలాగే, 7 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, 17 లక్షల పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు నమోదు చేయడం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వమే విజయవంతంగా అమలు చేసిందని మంత్రి అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ జోడెద్దుల్లా సమపాళ్లలో ముందుకు వెళ్తున్నాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కేవలం కమిషన్‌ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి పెట్టిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. పేదల గౌరవప్రదమైన జీవనానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి





- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ.

**ములుగు జిల్లా బ్యూరో,అక్టోబర్ 16,( పల్లె వెలుగు )** పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి, ఓటర్ జాబితా సంబంధించి పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అడిష్ట వెంకటేష్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.బూత్ స్థాయి అధికారుల నియామకం, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై కలెక్టర్ లకు సీఈఓ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పెండింగ్ ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి, నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7 రోజుల లోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్ కు బూత్ స్థాయి అధికారి (బి.ఎల్.ఓ.) నియామకం పూర్తి కావాలని, బిఎల్ఓ లకు ఐడి కార్డులు జారీ చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2002 లో పేరు నమోదు కాకుండా మిస్ అయిన ఓటర్లు జిల్లాలో ఎంతమంది ఉంటారో పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ క్యాటగిరి బి, సి, డి ఫీల్డ్ లెవల్ పరిశీలించి రిస్పెల్ చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## థాంక్యూ మోదీ గారూ!... ప్రధానికి ఘనంగా వీడ్కోలు పలికిన సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానంలో ఒక కీలక ముందడుగు పడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన కర్నూలు పర్యటనలో భాగంగా సుమారు రూ.13,430 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం అనంతరం కర్నూలు విమానాశ్రయంలో ప్రధానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సాదరంగా వీడ్కోలు పలికారు. దీనిపై సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. వివిధ రంగాలలో రాష్ట్ర సమగ్రాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఈ ప్రాజెక్టులను ప్రారంభించినట్లు వెల్లడించారు. పరిశ్రమలు, విద్యుత్, రోడ్లు, రైల్వేలు, రక్షణ రంగ ఉత్పత్తులతో పాటు పెట్రోలియం, సహజ వాయువు వంటి కీలక రంగాలను బలోపేతం చేసే దిశగా ఈ పనులు రూపుదిద్దుకోనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలను పటిష్ఠం చేయడం, పారిశ్రామిక ప్రగతిని వేగవంతం చేయడం, అన్ని ప్రాంతాల మధ్య సమతుల్య ఆర్థిక అభివృద్ధిని సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ముఖ్యంగా రాయలసీమ వాసులకు ఎంతో సంతోషకరమైన రోజని అభివర్ణించారు. రాష్ట్రంలో కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని తన పర్యటనను ముగించుకుని తిరిగి వెళుతున్న సందర్భంగా, ఓర్వకల్లు విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో పాటు పలువురు ఇతర నాయకులు, అధికారులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.



## గుమ్మడి దొడ్డి, ఇప్పగూడెం ప్రాంతాల్లో వింత పక్షి సంచారం.

### ఆసక్తిగా తిలకిస్తున్న ప్రజలు.




**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 16 పల్లె వెలుగు** ములుగు జిల్లా వాజేడు మండలం గుమ్మడి దొడ్డి, ఇప్పగూడెం గ్రామాల సరిహద్దు అటవీ ప్రాంతాలు, వ్యవసాయ భూములలో ఒక వింత పక్షి సంచరిస్తూ, ప్రజలను అబ్బురపరుస్తున్నది. పావురం సైజులో ఉండే వింత పక్షి ఎరుపు రంగులో ఉండే కళ్ళతోపాటు, మనుషులు కనపడిన వెంటనే నెమలి మాదిరి పురి విప్పి, క్షణాల వ్యవధిలో తుర్రు మని ఎగిరిపోతున్నది. అలాగే రాత్రి సమయాల్లో సందకాడ మనుషులు మాదిరి గొంతుతో వింత శబ్దాలు చేస్తున్నదని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తెలిపారు. అయితే గురువారం ఉదయం గుమ్మడి దొడ్డి, ఇప్పగూడెం ఆయకట్టులోపం టలు వేసేందుకు దుక్కులు దున్నిన చేలల్లో వింత పక్షి కనపడటంతో, కొంత యువకులు ఆ వింత పక్షిని తమ చరవాణిలలో భందించారు. ఫోటోలు తీస్తున్న సమయంలో, మనుషులను చూసిన వింత పక్షి,నెమలి మాదిరి పురి విప్పి క్షణాల్లోక్షణాల్లోఎగిరిపోయినట్లు పలువురు తెలిపారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా కోఆర్డినేటర్ ఉన్నత పాఠశాల పరిశీలన




**ములుగు జిల్లా బ్యూరో అక్టోబర్ 16, పల్లె వెలుగు :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ పీర్ల కృష? బాబు, గురువారం పర్యటించారు. స్థానిక ఉన్నత పాఠశాలకి విచ్చేసి, ప్రార్థనా సమయంలో, హాజరు అయ్యారు. పదవ తరగతి విద్యార్థుల ప్రగతి పత్రాలను, మార్క్స్ రిజిస్టర్ లను పరిశీలించి, ప్రతి విద్యార్థికి స్లిప్ టెస్ట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా గ్రేడులను గుర్తించాలని, విద్యార్థి ఏ సబ్జెక్టులో, ఏ గ్రేడ్ లో ఉన్నారని, మొత్తం మీద విద్యార్థి ఏ గ్రేడులో ఉన్నారని, సూచించాలని తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థుల తో ముఖాముఖిలో పాల్గొన్నారు. విద్యార్థులకు భౌతిక శాస్త్రము, మరియు రసాయన శాస్త్రం పై విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించి, స్వయంగా భౌతిక శాస్త్ర పాఠ్యాంశాన్ని బోధించడం జరిగినది . అదేవిధంగా ఆంగ్లము, మరియు గణితం పట్ల విద్యార్థులకు ఉన్నటువంటి సామర్థ్యాలను గుర్తించి, విద్యార్థులకు తగిన సూచనలు ఇచ్చారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బియ్యం ను,పరిశీలించి వంట చేయు వారితో చర్చించి వారికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రతిరోజు మెనూ ప్రకారము తప్పనిసరిగా ఆహారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జీవివి సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్లో పోషణ మాసం ముగింపు కార్యక్రమం

### జిల్లా సంక్షేమ అధికారి టి. రవి

### ములుగు ప్రాజెక్టు, సీడీపీఓ కె. శిరీష




**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 16( పల్లె వెలుగు )** గురువారం పోషణ మాసం సందరరేగా ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ములుగు పరిధిలోని కొడిశలకుంట సెక్టార్ లోని అబ్బా పూర్ అంగన్వాడీ అంగన్వాడీ సెంటర్లో పోషణ మాసం ముగింపు కార్యక్రమాన్నినిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి టి. రవి ములుగు ప్రాజెక్టు, సీడీపీఓ కె. శిరీష, ముఖ్య అతిధులుగా హాజరై నారు.ఈ సందర్భంగా డి డబ్ల్యు ఓ మాట్లాడుతూ పోషణ మాసం లో భాగంగా సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ -16 వరకు నెలరోజుల పాటు ప్రాజెక్ట్, సెక్టార్ మరియు అంగన్వాడీ కేంద్రాల పరిధి లో వివిధ అవగాహన కార్యక్రమాలు జరిగాయని తెలిపారు.ఈ నెల రోజుల పాటు పోషకాహారం, ఆరోగ్య కరమైన ఆహారపు అలవాట్లు, పిల్లలకు అనుబంధ పోషకాహారం, ప్రీ స్కూల్ పిల్లలకు ఈ సి సిఈ కార్యక్రమాలపైఅవగాహన,స్థానిక ఉత్పత్తులు మరియు స్థానికంగా లభించే ఆహార పదార్థలపై అవగాహన,కిషోర బాలికలలో మరియు గర్భిణీ లలో రక్త హీనత పై అవగాహన, ఊబకాయం పై అవగాహన కల్పిస్తూ గ్రామ/పట్టణ స్థాయి లో కార్యక్రమాలు జరిగాయని తెలిపారు.ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు,చిన్న పిల్లలు ప్రోటీన్స్, విటమిన్ల లతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలన్నారు.కిషోర బాలికలకు రక్తహీనత పై అవగాహన కల్పించి ఐరన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను సమృద్ధి గా తీసుకోవాలని తెలిపారు, స్త్రీల రుతుక్రమ పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. మరియు సరైన పోషక ఆహారము తీసుకోవడం మరియు స్థానికంగా లభించే ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాలు చిరుధాన్యాలతో చేసినటువంటి రాగి జావా మిల్లెట్స్ మిల్లెట్స్ తో చేసినటువంటి ఆహారము తీసుకోవాలన్నారు. రుతుక్రమ సమయంలో తగినంత విశ్రాంతి పోషకాహారము తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సూపెర్వైసర్లు ఎస్. సరస్వతి,టీ. అనంతలక్ష్మి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ వెంకట్ రాజు, పి%ఒ%జి ప్రాతం కోఆర్డినేటర్నాగేశ్వరరావు,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమాదేవి,డి హెచ్ ఈ డబ్ల్యు సిబ్బంది, ఏఎన్ఎం %ఒ% ఏ ఎస్ హెచ్ ఎ, అంగన్వాడీ టీచర్లు మరియు గర్భిణీ స్త్రీలు, బాలింతలు కిశోర బాలికలు పిల్లలు పాల్గొన్నారు.



# తెలంగాణ మంత్రివర్గ సమావేశానికి కొండా సురేఖ గైర్హాజరు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం**

**కొండా సురేఖ మినహా మంత్రులు అందరూ హాజరు**

**అంతకుముందు భట్టి విక్రమార్క, మీనాక్షి నటరాజన్‌తో సమావేశం**




తెలంగాణ సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశానికి మంత్రి కొండా సురేఖ గైర్హాజరయ్యారు. ఆమె హాజరు కాకపోవడానికి గల కారణాలు తెలియరాలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. బీసీ రిజర్వేషన్ల అంశం, ఎస్ఎల్‌బీసీ పనుల ప్రారంభం, కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ వంటి అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. పలు అభివృద్ధి ప్రాజెక్టుల గురించి కూడా చర్చించారు. ఈ మంత్రివర్గ సమావేశానికి కొండా సురేఖ మినహా మిగతా మంత్రులందరూ హాజరయ్యారు. సమావేశానికి ముందు కొండా సురేఖ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో, ఆ తర్వాత పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్?తో సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో, కొండా సురేఖ మంత్రివర్గ సమావేశానికి హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ప్రభుత్వం ఇటీవల ఆ బాధ్యతల నుంచి తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంట్ కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో ఆయనపై చర్యలు తీసుకున్నారు. అంతకుముందు మేడారం జాతర అంశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విభేదాలు వచ్చాయి. దీంతో ఇటీవల కొండా సురేఖ తరుచూ వార్తల్లో నిలిచారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ. 2.37 కోట్ల విలువైన బంగారం పట్టివేత




శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టుబడింది. కువైట్ నుంచి షార్జా మీదుగా హైదరాబాద్ చేరుకున్న ఒక ప్రయాణికుడిని డీఆర్ఐ అధికారులు తనిఖీ చేయగా, అతని వద్ద 7 బంగారు కడ్డీలు లభ్యమయ్యాయి. సుమారు 1.8 కిలోల బరువున్న ఈ బంగారు కడ్డీల విలువ సుమారు రూ. 2.37 కోట్లు ఉంటుందని డీఆర్ఐ అధికారులు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రయాణికుడి నుంచి స్వాధీనం చేసుకున్న వాటిలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 5 బంగారు బిస్కట్లు, రెండు కట్ పీసులు ఉన్నాయి. అధికారులకు అనుమానం రాకుండా వాటిని లగేజీ డోర్ మెటాలిక్ లాక్‌లో కొంత భాగాన్ని, అలాగే పొద్దు తిరుగుడు గింజలు ఉన్న ప్లాస్టిక్ పౌచ్‌లో మరికొంత బంగారాన్ని దాచి తరలించే ప్రయత్నం చేశాడు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. ఓట్ల అక్రమాల పిటిషన్‌పై హైకోర్టు కీలక ఉత్తర్వులు




జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయంటూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ఈరోజు విచారణ ముగించింది. ఈ పిటిషన్‌ను చట్ట ప్రకారం పరిశీలిస్తున్నామని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసిందని, ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హైకోర్టు సీజే ధర్మాసనం ఉత్తర్వుల్లో పేర్కొంది. పిటిషనర్ల తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నాయని, ఇలా 1942కు పైగా ఓట్లను గుర్తించినట్లు తెలిపారు. నియోజకవర్గానికి సంబంధం లేని 12 వేలకు పైగా ఓట్లను గుర్తించినట్లు చెప్పారు. అనుమానాస్పద ఓట్లు, బోగస్ ఓట్లు, ఒకరికి ఒకటి కంటే ఎక్కువ ఓట్ల వివరాలను ఈ నెల 13న ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకోలేదని అన్నారు. ఎన్నికల కమిషన్ తరఫున దేశాయ్ అవినాశ్ రెడ్డి వాదనలు వినిపించారు. ఓటర్ల జాబితా నిరంతర ప్రక్రియ అని, 365 రోజుల పాటు ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణ జరుగుతూనే ఉంటుందని కోర్టుకు తెలిపారు. ఓటర్ల జాబితాను ఈ ఏడాది జులైలో ప్రచురించి అభ్యంతరాలు కోరామని, కానీ అప్పుడు ఎలాంటి అభ్యంతరాలు రాలేదని కోర్టుకు తెలియజేశారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత పిటిషనర్లు అత్యవసర పిటిషన్ దాఖలు చేశారని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ అభ్యంతరాలను పరిశీలిస్తున్న సమయంలో పిటిషన్ దాఖలు చేయడాన్ని తప్పుబట్టారు. కాబట్టి ఆ పిటిషన్ విచారణార్హం కాదని కోర్టుకు తెలియజేశారు. ఈ నెల 21వ తేదీ వరకు అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కోర్టుకు తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం పిటిషన్లపై విచారణ ముగించినట్లు తెలిపింది. పిటిషనర్ల ఫిర్యాదులను పరిశీలిస్తున్నట్లు ఈసీ తెలిపినందున ప్రత్యేక ఆదేశాలు అవసరం లేదని పేర్కొంది.

# అదరగొట్టిన అభిషేక్.. ఐసీసీ అవార్డు కైవసం

టీమిండియా యువ సంచలనం, డాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. సెప్టెంబర్ నెలకు గానూ 'ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ద మంత్' అవార్డును కైవసం చేసుకున్నాడు. ఇటీవల ముగిసిన ఆసియా కప్ 2025 టోర్నమెంట్లో అతడు కనబరిచిన అదుతేమైన ప్రదర్శనకు ఈ పురస్కారం దక్కింది. ఈ రేసులో అభిషేక్ తో పాటు అతని సహచరుడు కుల్దీప్ యాదవ్, జింబాబ్వే ఆటగాడు బ్రియాన్ బెన్నెట్ పోటీపడ్డారు. ఆసియా కప్‌లో అభిషేక్ శర్మ తన బ్యాటింగ్ తో విధ్వంసం సృష్టించాడు. కేవలం 7 మ్యాచ్‌లలోనే ఏకంగా 200 స్ట్రైక్ రేట్‌తో 314 పరుగులు చేసి టోర్నీలో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నిలిచాడు. ముఖ్యంగా పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్ తో సహా పలు కీలక సమయాల్లో అదుతేంగా రాణించి భారత్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు.

**అవార్డు గెలుచుకోవడంపై అభిషేక్ హర్షం** ఈ అవార్డు గెలుచుకోవడంపై అభిషేక్ శర్మ సంతోషం వ్యక్తం చేశాడు. "ఈ ఐసీసీ అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. జట్టు విజయాల్లో పాలుపంచుకున్నందుకు ఈ గుర్తింపు రావడం గర్వంగా ఉంది. కఠిన పరిస్థితుల నుంచి కూడా విజయాలు సాధించగల సత్తా ఉన్న జట్టులో నేను భాగస్వామిని కావడం అదృష్టంగా భావిస్తున్నా" అని ఐసీసీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నాడు. తనకు స్వేచ్ఛగా ఆడే అవకాశం కల్పించిన టీమ్ మేనేజ్‌మెంట్‌కు, తనకు మద్దతుగా నిలిచిన సహచరులకు అతడు ధన్యవాదాలు తెలిపాడు. ప్రస్తుతం అభిషేక్ శర్మ ఐసీసీ పురుషుల టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అంతేకాకుండా 931 రేటింగ్ పాయింట్లతో కెరీర్‌లోనే అత్యధిక రేటింగ్ సాధించి, డేవిడ్ మలన్ (919) రికార్డును కూడా బద్దలు కొట్టాడు. కాగా, ఈ నెల 29 నుంచి ఆస్ట్రేలియాతో ప్రారంభం కానున్న టీ20 సిరీస్‌లో అభిషేక్ బరిలోకి దిగనున్నాడు. ఈ సిరీస్‌లో కూడా ఇదే ఫామ్ కొనసాగించి జట్టులో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకోవాలని భావిస్తున్నాడు.




## గుజరాత్‌లో కీలక పరిణామం... ముఖ్యమంత్రి మినహా మంత్రులంతా రాజీనామా!

గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా మిగిలిన మంత్రులందరూ తమ పదవులకు రాజీనామా చేశారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు మార్గం సుగమం చేసేందుకు ఈ నిర?యం తీసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12:39 గంటలకు నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. "ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తన మంత్రివర్గాన్ని శుక్రవారం మధ్యాహ్నం విస్తరించనున్నారు" అని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. మంత్రివర్గంలో దాదాపు 10 మంది కొత్త వారికి అవకాశం లభించవచ్చని బీజేపీకి చెందిన ఒక సీనియర్ నాయకుడు తెలిపారు. అంతేకాకుండా, ప్రస్తుత ఉన్న మంత్రుల్లో దాదాపు సగం మందిని మార్చే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం గుజరాత్ మంత్రివర్గంలో ముఖ్యమంత్రితో సహా మొత్తం 17 మంది మంత్రులు ఉన్నారు. వీరిలో ఎనిమిది మంది క్యాబినెట్ ర్యాంకు మంత్రులు కాగా, మిగిలిన వారు సహాయ మంత్రులుగా కొనసాగుతున్నారు.

# అమీర్‌పేట వరద కష్టాలకు చెక్... హైడ్రా ప్రత్యేక ఆపరేషన్!

**అమీర్‌పేట వరద సమస్యకు హైడ్రా పరిష్కారం**

**పూడుకుపోయిన నాలాలను శుభ్రం చేసే పనుల పరిశీలన**

**హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయి పర్యటన**

**ఇప్పటివరకు 45 ట్రక్కుల పూడిక తొలగింపు**

**నగరమంతా ఇదే విధానం అమలు చేయాలని సూచన**

**10 సెం.మీ వర్షం కురిసినా తప్పిన ముంపు ముప్పు**




హైదరాబాద్ నగరంలోని అమీర్‌పేట వాసులకు ఏళ్లుగా వర్షాకాలంలో ఎదురయ్యే వరద కష్టాలకు ఈ ఏడాది తెరపడింది. హైదరాబాద్ రెయిన్‌వాటర్ డ్రైనేజీ అడ్మినిస్ట్రేషన్ (హైడ్రా) చేపట్టిన నాలాల పూడికతీత పనులు సత్ఫలితాలనిచ్చాయి. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం అమీర్‌పేటలో పర్యటించి, జరుగుతున్న పనులను పరిశీలించారు. జూబ్లీహిల్స్, యూసుఫ్‌గూడ, మధురానగర్ వంటి ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు అమీర్‌పేట వద్ద నిలిచిపోవడంతో ఏటా ప్రధాన రహదారి నడుం లోతు నీటిలో మునిగిపోయేది. దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్త, మట్టి, పరుపులు, దిండ్లతో ఇక్కడి 6 ప్రధాన పైపులైన్లు పూర్తిగా మూసుకుపోవడమే దీనికి కారణమని అధికారులు గుర్తించారు. హైడ్రా, జీహెచ్ఎంసీ, జలమండలి, ఇరిగేషన్ విభాగాల సమన్వయంతో ఈ పూడికతీత పనులను చేపట్టారు. ఇప్పటివరకు 45 ట్రక్కుల పూడికను తొలగించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. అమీర్‌పేటలో అనుసరించిన విధానం నగరంలోని అనేక ముంపు ప్రాంతాలకు ఒక నమూనా అని తెలిపారు. ఇదే మాదిరిగా నగరవ్యాప్తంగా కల్వర్టులు, పైపులైన్లలో పూడిక తొలగిస్తే వరద సమస్యను చాలా వరకు అధిగమించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. గాయత్రీ నగర్ ప్రాంతంలో మిగిలిన పైపులైన్ల పనులను కూడా వేగంగా పూర్తి చేసి, వచ్చే వర్షాకాలానికి ముంపు సమస్య పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 3 పైపులైన్లు అందుబాటులోకి రావడంతో ఈసారి 10 సెంటీమీటర్ల వర్షం పడినా నీరు నిలవలేదని అధికారులు కమిషనర్‌కు వివరించారు. మిగిలిన 3 లైన్ల పనులు కూడా పూర్తయితే 15 సెంటీమీటర్ల వర్షపాతాన్ని కూడా తట్టుకునే సామర్థ్యం వస్తుందని వారు తెలిపారు. హైడ్రా చేపట్టిన పనులపై స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేసి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## హైదరాబాద్‌లోని దూలపల్లి పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్ నగరంలోని దూలపల్లి పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పారిశ్రామికవాడలోని ప్లాస్టిక్ కవర్ల తయారీ పరిశ్రమలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పాలిమర్ పరిశ్రమ నుంచి పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతున్నాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. రెండు అగ్నిమాపక యంత్రాల సిబ్బంది మంటలను ఆర్పడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ఘటనపై పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎయిరిండియా విమాన ప్రమాదం ఘటన.. సుప్రీంకోర్టులో పైలట్ తండ్రి పిటిషన్

ఈ ఏడాది జూన్ 12న జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాద ఘటనపై పైలట్ సుమీత్ సభర్వాల్ తండ్రి పుష్పరాజ్ సభర్వాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. భారత పైలట్ల సమాఖ్య కూడా ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసులో న్యాయస్థానం పర్యవేక్షణ కోరుతూ వారు పిటిషన్ దాఖలు చేశారు. అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికి కుప్పకూలడంతో 260 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ప్రధాన పైలట్ కెప్టెన్ సుమీత్ సభర్వాల్, కో-పైలట్ క్లైవ్ కుందర్ కూడా మరణించారు. అయితే, ఈ విమాన ప్రమాదంపై ప్రాథమిక దర్యాప్తు లోపభూయిష్టంగా ఉందని పిటిషనర్లు ఆరోపించారు. దర్యాప్తు బృందం ప్రధానంగా పైలట్ల పైనే దృష్టి సారించిందని అన్నారు. ఈ విషాదానికి దారితీసిన సాంకేతిక, విధానపరమైన అంశాలను పరిశీలించడంలో విఫలమైందని అన్నారు. దర్యాప్తు సంస్థ నివేదికలోని ఎంపిక చేసిన భాగాలను బహిర్గతం చేయడం ద్వారా వాస్తవాలను తప్పుదోవ పట్టించడం, పైలట్లను లక్ష్యంగా చేసుకోవడం వంటివి అసలైన కారణాన్ని గుర్తించడాన్ని కఠినతరం చేస్తాయని పేర్కొంది. ఈ దర్యాప్తు బృందంలో డీజీసీఏ, విమానయాన అధికారులే ఉన్నారని పేర్కొన్నారు. ఏ వ్యక్తి కూడా తన సొంత కేసులో న్యాయమూర్తిగా ఉండకూడదనే సహజ న్యాయసూత్రాన్ని ఇది ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. ప్రధాన పైలట్ సుమీత్ సభర్వాల్‌కు దశాబ్దాల అనుభవం ఉందని, ముప్పై ఏళ్ల కెరీర్‌లో ఒక్క మచ్చ కూడా లేదని కోర్టుకు తెలియజేశారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు జడ్జి నేతృత్వంలో స్వతంత్ర నిపుణుల కమిటీతో న్యాయ పర్యవేక్షణలో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు.



# ఏపీ పర్యటనపై ప్రధాని మోదీ స్పందన

**ఆంధ్రప్రదేశ్ పర్యటనపై ప్రధాని మోదీ హర్షం**

**పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడి**

**ఏపీ స్వాభిమాన సంస్కృతికి నిలయమంటూ ప్రశంస**

**శ్రీశైలం మల్లన్నను దర్శించుకోవడం అదృష్టమన్న ప్రధాని**

**కర్నూలు జీఎస్టీ బచత్ సభలో పాల్గొన్న మోదీ, చంద్రబాబు, పవన్**

**సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా తన పర్యటన వివరాల వెల్లడి**



తన ఆంధ్రప్రదేశ్ పర్యటన ఎంతో సంతృప్తికరంగా, ఆనందంగా ముగిసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఏపీ అనేది స్వాభిమాన సంస్కృతికి, విజ్ఞానం, ఆవిష్కరణలకు కేంద్రబిందువని ఆయన కొనియాడారు. రాష్ట్ర పర్యటన ముగిసిన అనంతరం, తన అనుభవాలను సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' లో పంచుకున్నారు. భారతదేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వేగాన్ని, సామర్థ్యాన్ని నేడు ప్రపంచం గమనిస్తోందని ఆయన తన పోస్టులో ప్రస్తావించారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా పలు కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసినట్లు ప్రధాని తెలిపారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో పరిశ్రమలను మరింత బలోపేతం చేయడంతో పాటు, పౌరుల సాధికారతకు దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కనెక్టివిటీని పెంచే కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం గర్వంగా ఉందని మోదీ అన్నారు. తన పర్యటనలో భాగంగా శ్రీశైలం వెళ్లి మల్లికార్జున స్వామివారి ఆశీస్సులు అందుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గురువారం కర్నూలు శివారులోని నన్నూరులో నిర్వహించిన 'జీఎస్టీ బచత్ సభ'లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## బీసీ సంఘాల బంద్, కొండా సురేఖ అంశంపై స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్




అక్టోబర్ 18న బీసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర? మద్దతు ప్రకటించింది. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో తమ పార్టీ వెనక్కి తగ్గేది లేదని ఆయన స్పష్టం చేశారు. బంద్ నేపథ్యంలో బీసీ సంఘాల నేతలతో ఆయన గాంధీ భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, దేశంలో కుల సర్వేలకు ఆద్యుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్‌కు తాము కట్టుబడి ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు. బీసీ రిజర్వేషన్లపై ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి బీసీ ఈ బంద్‌కు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బంద్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఆయన ఆకాంక్షించారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన బీజేపీ, బయట మాత్రం అడ్డుకుంటోందని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై రిజర్వేషన్లను అడ్డుకుంటున్నాయని ఆయన విమర్శించారు. రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాత ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందిస్తూ, ఆమెతో స్వయంగా మాట్లాడతానని తెలిపారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎక్కడో కమ్యూనికేషన్ గ్యాప్ ఉన్నట్లు కనిపిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.

## దీపావళికి ముందే ఢిల్లీలో డేంజర్ బెల్స్.. కాలుష్యం గుప్పిట్లో దేశ రాజధాని!


దీపావళి పండగ ఇంకా రాకముందే దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యపు పొగ కమ్మేసింది. గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోవడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గురువారం ఉదయం నాటికి ఢిల్లీ-జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వ్యాప్తంగా వాయు కాలుష్యం 'చాలా ప్రమాదకరం' కేటగిరీకి చేరింది. ఈ పరిస్థితి తీవ్రమైన ప్రజారోగ్య సమస్యలకు దారితీస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 301 నుంచి 400 మధ్య ఉంటే దానిని 'చాలా ప్రమాదకరం'గా పరిగణిస్తారు. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ 300 మార్కును దాటింది. ఘజియాబాద్‌లోని లోనిలో అత్యధికంగా 339గా నమోదు కాగా, నోయిడా సెక్టార్ 125లో 358కి చేరింది. అదేవిధంగా, ఢిల్లీలోని ఆనంద్ విహార్ (335), వజీర్‌పూర్ (337) ప్రాంతాల్లో కూడా పరిస్థితి తీవ్రంగా ఉంది. విషమిస్తున్న వాయు కాలుష్యాన్ని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు ఇప్పటికే రంగంలోకి దిగారు. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) తొలి దశను అమలు చేశారు. దీని కింద, నిర్మాణ, కూల్చివేత పనులను నిలిపివేయడం, డీజిల్ జనరేటర్ల వాడకంపై నిషేధం వంటి ఆంక్షలు విధించారు. కాలుష్యం మరింత పెరిగితే రెండో దశ కింద మరిన్ని కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాతావరణంలో ఓజోన్, పీఎం10 రేణువుల సాంద్రత పెరగడమే ఈ కాలుష్యానికి ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. గాలి వేగం తక్కువగా ఉండటం, ఉషో?గ్రతల్లో మార్పుల వల్ల కాలుష్య కారకాలు గాలిలోనే నిలిచిపోతున్నాయని వారు విశ్లేషిస్తున్నారు. ఈ తరహా గాలిని పీల్చడం వల్ల పిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారికి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ప్రజలు వీలైనంత వరకు బయటకు వెళ్లవద్దని, ఒకవేళ వెళ్లాల్సి వస్తే మాస్కులు ధరించాలని అధికారులు సూచిస్తున్నారు. ఇళ్లలో ఎయిర్ ప్యూరిఫైయర్లు వాడటం మంచిదని చెబుతున్నారు. కాలుష్య నియంత్రణ చర్యలకు ప్రజలు సహకరించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

## కేరళ నర్సు నిమిష ప్రియకు భారీ ఊరట... మరణశిక్ష ఆదేశంలో మార్పు

యెమెన్‌లో హత్య కేసులో మరణశిక్ష పడి, పదేళ్లుగా జైలు జీవితం గడుపుతున్న కేరళ నర్సు నిమిష ప్రియా కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆమె ఉరిశిక్ష ఆదేశాన్ని యెమెన్ అధికారులు తాత్కాలికంగా మార్పు చేశారు. మరోవైపు, ఆమెను కాపాడి స్వదేశానికి తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం దౌత్యపరమైన చర్చలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా యెమెన్ అధికారులతో సంప్రదింపులు జరిపేందుకు కొత్త మధ్యవర్తిని నియమించినట్టు కేంద్రం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. గురువారం సుప్రీంకోర్టులో ఈ కేసుకు సంబంధించిన విచారణ జరిగింది. 'సేవ్ నిమిష ప్రియా ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్' దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఈ వివరాలను కోర్టుకు సమర్పించింది. నిమిష ప్రియా తరఫు న్యాయవాది మాట్లాడుతూ, "నిమిష మరణశిక్ష ఆదేశం తాత్కాలికంగా మార్చబడింది" అని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేసు విచారణను వచ్చే ఏడాది జనవరికి వాయిదా వేయాలని కోరగా, సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. అవసరమైతే ముందుగా కూడా విచారణకు అభ్యర్థించవచ్చని సూచించింది. **ఏమిటీ కేసు?** కేరళకు చెందిన నిమిష ప్రియా 2011లో నర్సుగా యెమెన్‌కు వెళ్లింది. 2015లో స్థానిక పౌరుడైన తలాల్ అబ్దో మహ్దీ భాగస్వామ్యంతో సనా నగరంలో ఒక క్లినిక్ ప్రారంభించింది.

# తరాల మార్పుతోనే జాతికి నవోదయం

దేశ రాజకీయాలలో మార్పులు ఎలా సాధ్యమవుతాయి? తరాల మార్పుతోనే జాతి ప్రస్థానంలో మేలు మలుపులు సంభవిస్తాయని అసంఖ్యాకులు సునిశ్చితంగా విశ్వసిస్తున్నారు. మరి అటువంటి మార్పుల ఆగమన సూచనలు ఏమైనా కనిపిస్తున్నాయా? దేశ పాలనా వ్యవహారాలను నిర్దేశిస్తున్న నాయకత్వంలో తరం మార్పును మనం చూడగలమా? 1960వ దశకం తొలినాళ్లలో దేశ నాయకత్వంలో ఒక కొత్త తరం రానున్నదని చాలా మంది భావించారు. ఆ భావనతోనే 'నెహ్రూ తరువాత ఎవరు?' అనే విషయమై మథనపడ్డారు. దేశానికి కొత్త నాయకత్వం ప్రభవించనున్నదన్న ఆశ, ప్రభవించాలన్న ఆకాంక్షలే ఆ మథనంలో అంతర్లీనంగా ఉన్నాయి. 'కామరాజ్ ప్రణాళిక' (1963) అటువంటి ఆశాభావానికి ఆలంబన అయింది. ఎస్‌కె పాటిల్, అతుల్య ఘోష్, నిజలింగప్ప, నీలం సంజీవరెడ్డి మొదలైన పాత కాంగ్రెస్ యోధుల నిష్క్రమణతో దేశ నాయకత్వంలో తరం మార్పు సంభవిస్తుందనే నిండు నమ్మకం ప్రజల్లో నెలకొన్నది. అయితే ఆ నమ్మకం వమ్ముకావడానికి ఎంతో కాలం పట్టలేదు. 'మరలి వచ్చిన ఎర్ర గులాబీ'గా కీర్తిహారతి నందుకున్న నెహ్రూ తనయ ఇందిరాగాంధీ పార్టీలోనూ ప్రభుత్వంలోనూ తన నాయకత్వాన్ని పటిష‘ం చేసుకుని అధిషా‘నవర్గ సంస్కృతిని కొనసాగించారు. ఈ యువ నాయకురాలు దేశానికి కొత్త ప్రజాస్వామిక నాయకత్వ వెలుగులను ఇవ్వలేకపోయారు. దేశ పాలనా వ్యవహారాలు, ఎన్నికల రాజకీయాలలో ధోరణులను నేను చాలా కాలంగా విశ్లేషిస్తూ వస్తున్నాను. 1964లో జవహర్‌లాల్ నెహ్రూ కీర్తిశేషుడు అయిన నాటి నుంచి ప్రస్తుత దశకం దాకా దేశ నాయకత్వంలో తరాల మార్పుకు మంచి అవకాశాలు మూడుసార్లు తప్పిపోయాయని నా విశ్లేషణల్లో అవగతమయింది. ఐదేళ్ల వ్యవధిలో తరం మార్పు జరగడమనేది అసంభవం. అయితే ఒక దశాబ్ద కాలంలో అటువంటి మార్పుకు కనీసం సూచనలు తప్పక కనిపిస్తాయి. 1967 నుంచి 1987 మధ్య కాలంలో తరం మార్పుకు మొదటి మంచి అవకాశం తప్పిపోయింది. ప్రస్తావిత రెండు దశాబ్దాల కాలంలో కనీసం మూడుసార్లు తరం మారనున్నదనే సూచనలు మెరిశాయి. యువజనులు ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు మున్నెన్నడూ లేని విధంగా దేశ వ్యవహారాలలో తమ ఉనికిని బలంగా చాటారు. 1967లోనే 29 ఏళ్ల యువకుడు ఒకరు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. ఎటువంటి రాజకీయ కుటుంబ నేపథ్యం లేకపోగా మైనారిటీ మత వర్గానికి చెందిన ఆ యువకుడు మొత్తం మూడుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు. పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి ఎమ్‌ఓహెచ్ ఫరూఖ్ (1937%--%2012) గురించి నేను ప్రస్తావిస్తున్నాను. 1970వ దశకం తొలినాళ్లలో గుజరాత్ విద్యార్థులు ప్రభుత్వ వ్యవస్థలో అవినీతి వల్ల తమకు జరుగుతున్న అన్యాయాలపై తిరుగుబాటు చేశారు. నవ నిర్మాణ్ సమితిగా సంఘటితమయ్యారు. ఆ విద్యార్థి ఉద్యమం బిహార్‌కు వ్యాపించింది. ఆ రాష్ట్రంలో అది లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ సంపూర? విప్లవం ఉద్యమానికి భూమిక అయింది. ఈ ఉద్యమం నుంచి ప్రభవించిన పలువురు యువ నేతలు ఆ తరువాత దేశ ప్రధాన స్రవంతి రాజకీయాలలో అంతరాగేమయ్యారు. 1977లో జాతీయ స్థాయిలో నాయకత్వం మార్పుకు అవకాశం వచ్చినప్పుడు ఆ యువ నాయకులలో ఏ ఒక్కరికీ అధికార అందలాలు దక్కలేదు. ఎనిమిది దశాబ్దాలకు పైగా వయసున్న ఒక వృద్ధనేత ప్రధానమంత్రి అయ్యారు. అయితే పట్టుమని రెండున్నర సంవత్సరాలు కూడా ఆయన ఆ పదవిలో కొనసాగలేకపోయారు. 1985లో ఈశాన్య భారతదేశంలో ఒక విద్యార్థి నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు. అదృష్టవశాత్తునో లేదా యాదృఛికంగానో ఆయనకు ఆ పదవి లభించలేదు. ఒక చరిత్రాత్మక విద్యార్థి ఉద్యమం కారణంగానే ఆ యువ నేతకు ఆ ఉన్నతి లభించింది. ఇదే కాలంలో, ఆ తరువాత ఎంతో మంది యువ నేతలకు స్ఫూర్తిగా వెలుగొందిన ఒక యువ నాయకురాలు దేశంలో ప్రప్రథమంగా అత్యంత చిన్న వయసులో రాష్ట్ర కేబినెట్ మంత్రి అయ్యారు. 25 సంవత్సరాల వయసులోనే మంత్రి అయిన సుష్మాస్వరాజ్ గురించి నేను ప్రస్తావిస్తున్నాను. అప్పట్లో ఆమె పార్టీకి లోక్‌సభలో కేవలం ఇద్దరు సభ్యులు మాత్రమే ఉండేవారు. యువతరాన్ని తమ పార్టీ వైపు ఆకర్షించడంలో ఆ యువ నాయకురాలు విశేషంగా కృషి చేశారు. ఈ సందరాేలు అన్నీ దేశ నాయకత్వంలో తరం మార్పుకు దోహదం చేసి ఉండాల్సింది. కానీ అలా జరగలేదు. దేశానికి అవసరమైన తరం మార్పుకు మంచి అవకాశాలు వ్యర్థమైపోయాయి. 1992%--%2004 సంవత్సరాల మధ్య కాలంలో కూడా తరాల మార్పుకు మరో అవకాశం తప్పిపోయింది. కేంద్రంలో అనిశ్చితి నెలకొని వున్న కాలమది. ఆ కాలంలో దీక్షాదక్షతలు ఉన్న ఒక యువ ముఖ్యమంత్రి రెండుసార్లు ప్రధానమంత్రి పదవికి యోగ్యులైన నేతలను ఎంపిక చేయడంలో కీలక పాత్ర వహించారు. అయితే ఆ యువ ముఖ్యమంత్రి జాతీయ స్థాయిలో కీలక స్థానానికి రాలేకపోయారు. అలా జరిగి ఉన్నట్టయితే తరాల మార్పుకు అది ఆరంభమయి ఉండేది. తరాల మార్పునకు దోహదం చేయగల శక్తి సామర్థ్యాలు ఉన్న ఒక వ్యక్తి ఇప్పుడు దేశ పాలనకు సారథ్యం వహిస్తున్నారు. మార్పు కోసం ప్రజలు, స్థానిక సమాజాల నుంచి ఉద్యమం అనేది ఏదీ లేకుండా తరం మార్పుకు ఆస్కారమున్న అరుదైన అవకాశం ఇది. ఆ శక్తిమంతమైన వ్యక్తి సంకల్పాలు, నిర?యాలు ఎటువంటి మౌలిక మార్పులకు దారితీస్తాయో పార్లమెంటుకు కొత్త భవన నిర్మాణం, దేశ రాజధాని రూపురేఖల నవీకరణే తిరుగులేని నిదర్శనాలు. దేశ నాయకత్వం తరం మార్పులో ఉందని ఎప్పుడు చెప్పగలుగుతాము? ఈ పరివర్తన ప్రక్రియకు నాలుగు అంశాలు దోహదం చేస్తాయి. అత్యున్నత పదవులలో ఉన్నవారి వయసు, విద్యార్హతలు దేశ పాలనా ప్రాథమ్యాలు, అభివృద్ధి అజెండాను నిర?యించడంలో కీలక పాత్ర వహిస్తాయి. అలాగే వారి కుటుంబ నేపథ్యం, జట్టు స్ఫూర్తి అనేవి కూడా తరం మార్పు ప్రక్రియను విశేషంగా ప్రభావితం చేస్తాయి. కొత్తతరం ప్రజాప్రతినిధులు, నాయకులు ఉమ్మడి చైతన్యంతో కలిసికట్టుగా దేశ సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసి ఉన్నది. ఓటుహక్కుకు అర్హత పొందే వయసును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించినప్పుడు చట్టసభలలో యువజనులకు మరింత ప్రాతినిధ్యం తప్పక




పెరుగుతుందని అందరూ భావించారు. అయితే మూడు దశాబ్దాలు గడిచిపోయి, ఆరు సార్వత్రక ఎన్నికల అనంతరం కూడా ఆ మెరుగుదల పెద్దగా కనిపించడం లేదు. ప్రజాప్రతినిధుల, మంత్రుల విద్యార్హతల స్థాయి కూడా అసంతృప్తికి తావిచ్చేవిగానే ఉన్నాయి. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల కేబినెట్ మంత్రులలో 15 నుంచి 48 శాతం వారి విద్యార్హతలు ఉన్నత పాఠశాల స్థాయికి మించి లేవు. 'జెన్ జడ్' ఉద్యమం కారణంగా నేపాల్ గత నెలలో ఓటుహక్కు వయసును 18 నుంచి 16 సంవత్సరాలకు తగ్గించింది. ప్రజాప్రతినిధులు, మంత్రులలో చాలా మంది ఆస్తిపరులు, రాజకీయ కుటుంబ నేపథ్యాల నుంచి వచ్చినవారే కావడం గమనార్హం. డబ్బు, పలుకుబడితోనే వారు పదవులు పొందగలుగుతున్నారు. మూడు దశాబ్దాల క్రితం పంచాయతీరాజ్ వ్యవస్థల్లో మహిళలకు తప్పనిసరిగా మరింత ప్రాతినిధ్యం కల్పిస్తూ రాజ్యాంగ సవరణ జరిగింది. అయినప్పటికీ చట్టసభలలో మహిళా ప్రాతినిధ్యం ఏమంతగా పెరగనే లేదు. 75 సంవత్సరాల వయసు పైబడినా ప్రజాజీవితం నుంచి స్వఛ్ఛందంగా వైదొలుగుతున్న నాయకులు సైతం చాలా అరుదుగా మాత్రమే ఉన్నారు. ఈ సందరరేగా నానాజీ దేశ్‌ముఖ్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించాలి. మూడు దశాబ్దాల క్రితం ఆయన అన్ని పదవులనూ త్యజించి రాజకీయ జీవితం నుంచి సన్యాసాశ్రమంలోకి వెళ్లారు. సాంఘిక సేవా కార్యక్రమాలకే పూర్తిగా అంకితమయ్యారు. చట్టసభలలో 'ప్రాతినిధ్య స్వభావాన్ని' మెరుగుపరిచేందుకు తక్షణమే తగు చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

తరం మార్పును సాధించే విధంగా ఆ చర్యలు ఉండి తీరాలి. తొలుత శాసనసభలు, పార్లమెంటులో యువజనుల, మహిళల ప్రాతినిధ్యాన్ని మరింతగా పెంపొందించేందుకు సంకల్పించాలి. అవినీతి ఆరోపణల నెదుర్కొంటున్నవారికి ఎన్నికలలో పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వబోమని అన్ని రాజకీయ పార్టీల నాయకులు బహిరంగంగా ప్రకటించి ఆ మాటకు నిబద్ధమై ఉండాలి. మన చట్టసభలలో క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నవారు వందల సంఖ్యలో ఉన్నారన్నది పచ్చి నిజం. కోర్టు కేసుల నెదుర్కొంటున్నవారు ఎన్నికలలో మరోసారి పోటీ చేయకుండా ఆంక్షలు విధించాలి. 2029 సార్వత్రక ఎన్నికల నాటికి ఈ ప్రక్షాళన ప్రక్రియ పూర్తిస్థాయిలో అమలు కావాలి. అలా జరగని పక్షంలో స్వాతంత్ర్య శతాబ్ది (2047) నాటికి దేశ రాజకీయ నాయకత్వంలో తరం మార్పు సంభవించడం జరగదు. అది ఎప్పటికీ సాకారమవ్వని స్వప్నంగానే మిగిలిపోతుంది.

# ఇంటర్‌లో క్రమబద్ధీకరణ స్కామ్

**కాంట్రాక్టు జేఎల్స్ రెగ్యులరైజేషన్ పేరుతో వసూళ్లు**

**ఒక్కో జూనియర్ లెక్చరర్ నుంచి రూ.లక్షన్నర**

**వసూళ్లలో కీలకంగా ఇద్దరు జూనియర్ లెక్చరర్లు**

**వారిలో ఒకరు ఓ మంత్రికి సన్నిహితుడు**

**క్రమబద్ధీకరణకు మరో మంత్రి మాటిచ్చారని ప్రచారం**

**ఇప్పటికే దాదాపు రూ.20 కోట్లు వసూలు**



ఇంటర్మీడియట్ విద్యలో మరో భారీ స్కామ్‌కు తెరలేచింది. ఎప్పుడో వైసీపీ ప్రభుత్వ హయాంలో మధ్యలోనే ఆగిపోయిన కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ పేరుతో కొందరు అక్రమార్కులు కోట్లలో వసూళ్లకు దిగారు. తమకు ప్రభుత్వంలో పలుకుబడి ఉందని.. ఓ మంత్రి కచ్చితంగా పనిచేయిస్తానని మాటిచ్చారని ప్రచారం చేసుకుంటూ ఒక్కో జూనియర్ లెక్చరర్ నుంచి రూ.1.5 లక్షలు చొప్పున ఇప్పటికే దాదాపు రూ.20 కోట్లు వసూలు చేసినట్టు తెలిసింది. ఈ వ్యవహారం ఇప్పుడు ఇంటర్ విద్యాశాఖలో చర్చనీయాంశంగా మారింది.

**ఆ ఇద్దరు జూనియర్ లెక్చరర్లే** శ్రీకాకుళానికి చెందిన ఓ కాంట్రాక్టు జేఎల్, చిత్తూరుకు చెందిన ఓ కాంట్రాక్టు జేఎల్ ఇందులో కీలకంగా వ్యవహరిస్తున్నారు. వారికి తూర్పుగోదావరి, గుంటూరు, నెల్లూరులో ముగ్గురు జేఎల్స్ సహకరిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభమై మధ్యలో ఆగిపోయిన కాంట్రాక్టు జేఎల్స్ క్రమబద్ధీకరణ ప్రస్తుతం ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉంది. కొంతకాలంగా ఈ ఇద్దరు జేఎల్స్ మాత్రం త్వరలోనే క్రమబద్ధీకరణ జరుగుతుందని ప్రచారం చేస్తూ వస్తున్నారు. దీని గురించి ఓ మంత్రితో మాట్లాడామని, క్రమబద్ధీకరణ చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారని చెబుతున్నారు. క్రమబద్ధీకరణ కావాలంటే ఒక్కొక్కరూ లక్షన్నర ఇవ్వాల్సి ఉంటుందని.. అదికూడా అపాయింట్‌మెంట్ ఆర్డర్ వచ్చాకే ఇవ్వాలని మొదట చెప్పారు. కానీ.. నెల రోజుల నుంచి అడ్వాన్స్‌గానే ఇవ్వాలంటూ వసూళ్ల పర్వానికి తెరలేపారు. రాష్ట్రంలో 3,572 మంది కాంట్రాక్టు జేఎల్స్ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తుండగా.. వారిలో ఇప్పటికే సగం మందికిపైగా ముడుపులు సమర్పించారని తెలిసింది.

**కాలేజీల వారీగా సమీకరణ** మొదట కాలేజీల వారీగా ఆ కాలేజీలోని అందరు కాంట్రాక్టు జేఎల్స్ తరఫున ఒకరు వసూలు చేశారు. వాటిని జిల్లా స్థాయిలో ఒక ప్రతినిధికి చేరవేశారు. ఇలా ఇప్పటివరకు వసూలు చేసిన సుమారు రూ.20 కోట్లలో.. ఓ మంత్రికి ఇవ్వాలంటూ.. రూ.10 కోట్లు విజయవాడలో పెట్టినట్లు తెలిసింది. అయితే ఆ నగదును నిజంగా మంత్రికి ఇచ్చారా? లేక మంత్రి పేరుతో మధ్యవర్తులుగా ఉన్న జేఎల్స్ కాజేశారా..? అనేది తేలాలి. శ్రీకాకుళానికి చెందిన జేఎల్ ఓ మంత్రికి అత్యంత సన్నిహితుడు. బంధువు అనే ప్రచారం కూడా ఉంది. దీంతో క్రమబద్ధీకరణ జరిగిపోతుందని నమ్మిన వారు అడిగిన మేరకు ముడుపులు ఇచ్చేశారు.

**ఆర్థిక శాఖ వద్దే ఫైలు** గత వైసీపీ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చింది. ఎన్నికలకు ముందు హడావిడిగా క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రారంభించింది. మిగిలిన శాఖల్లో ఈ ప్రక్రియ ముందుకెళ్లినా ఇంటర్ విద్యలో మాత్రం మధ్యలోనే ఆగిపోయింది. కాంట్రాక్టు జేఎల్స్ క్రమబద్ధీకరణలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు, కాంట్రాక్టు జేఎల్‌గా చేరినప్పుడు అక్కడ మంజూరైన పోస్టు ఉందా?, వయస్సు, విద్యార్హత, ఒకేషనల్ కాంట్రాక్టు జేఎల్స్ ఏ పోస్టుల కింద విధుల్లో చేరారు? ఇలా.. ఐదు కారణాలతో దీన్ని నిలిపివేసిన అప్పటి ప్రభుత్వం న్యాయ సలహా కోరింది. సుమారు 1,600 మంది క్రమబద్ధీకరణకు అర్హులు కారని అప్పట్లో అంచనా వేశారు. వారి క్రమబద్ధీకరణపై న్యాయ సలహా కూడా ప్రతికూలంగానే వచ్చినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న ఆ ఫైలును సీఎం వద్దకు తీసుకెళ్లేలా చేస్తామంటూ ముడుపులు వసూళ్లు చేస్తున్నవారు చెబుతున్నారు.

**డబ్బులివ్వకపోతే కష్టమని బ్లాక్‌మెయిల్** మధ్యవర్తుల మాటలపై నమ్మకం లేక కొందరు ముడుపులు ఇవ్వట్లేదు. కొందరు అసలు తాము లంచాల జోలికే రాబోమని తేల్చేశారు. అలాంటి వారు రెగ్యులరైజ్ కారని, డబ్బులిచ్చిన వారు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలు పొందుతారని మధ్యవర్తులు బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. గత ప్రభుత్వంలో క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రారంభమైనప్పుడు కొందరు కాంట్రాక్టు జేఎల్స్ నుంచి రూ.50వేలు చొప్పున వసూలు చేశారు. ఆ డబ్బు తిరిగి ఇవ్వలేదు. మళ్లీ ఇప్పుడు రూ.లక్షన్నర అంటే తామెక్కడి నుంచి తేవాలని కాంట్రాక్టు జేఎల్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా... అనేక మంది ప్రభుత్వ ఉద్యోగం వస్తుందన్న ఆశతో అప్పులు చేసైనా ముడుపులు చెల్లిస్తున్నారు.

# తలను వదిలి తోక దగ్గర విన్యాసం!

కమ్యూనిస్టు రాజకీయాలు, భావజాల విఫలత గురించి చెబుతూ విరసం 29వ మహాసభల ప్రస్తావన తెచ్చారు. ఆ సభల్లో మా సభ్యుడు సంఘ్ భావజాల వ్యాప్తి పట్ల ఒకింత దిగ్గ్రాంతిని, విప్లవ భావజాల స్థితి పట్ల కొంత నైరాశ్యాన్ని కనపరిచినట్టు ఆయన చెప్పుకొచ్చారు. అయితే, ఇక్కడ దుగ్గరాజు సంవాద మర్యాదను పాటించలేదు. ఒకరి వ్యాఖ్యలను విశ్లేషణకు స్వీకరించినప్పుడు ముందుగా ఆ వ్యాఖ్యలను పూర్తిగా ఉటంకించాలి. అలా కాకుండా మా సభ్యుని మొత్తం ప్రసంగంలో తనకు అనుకూలంగా ఉన్న కొద్ది భాగం తీసుకుని ఈకలు పీకే పని చేశారు. భిన్నాభిప్రాయాన్ని కమ్యూనిస్టులు సహించబోరనేది దుగ్గరాజు నిరూపించాలనుకున్న మరో అంశం. ఇందుకు కూడా విరసం 29వ మహాసభలనే ఆయన ఎంచుకున్నారు. మా భావజాలానికి భిన్నంగా నర్మద అనే మహిళ సభా వేదికపై మాట్లాడబోతే మేం మైక్ కట్ చేశామట! అయితే, ఆ పేరు కలిగినవారు ఎవరూ వేదిక మీద మాట్లాడలేదు. మరే మహిళా కార్యకర్త కూడా ఆయన చెబుతున్న మాటలు వేదికపై మాట్లాడలేదు. అనారోగ్యంతో చనిపోయిన మావోయిస్టు నాయకురాలు, విప్లవ రచయిత్రి నర్మద పేరిట ఆ సభల్లో మేం పోడియం ఏర్పాటుచేశాం. దుగ్గరాజు వ్యాసం చాలా భాగం ఇలాంటి గందరగోళాలతోనే నిండి ఉంది. ఒక భావజాల సంస్థ భిన్నాభిప్రాయాలను ఆహ్వానించకుండా మనుగడ సాగించలేదు. నిజానికి, ఆయన ప్రస్తావించిన రెండు రోజుల మహాసభల్లో రాజ్యాంగవాదంపై క్రిటికల్ అవగాహనను మేం అందించాం. అదే సభల్లో మా అవగాహనతో విభేదిస్తూ, అనుకూలిస్తూ పలువురు వేర్వేరు సెషన్లలో స్పందించారు. అందులో కొందరు మహిళా కార్యకర్తలు కూడా ఉన్నారు. వారిలో ఎవరి మైక్‌ను కూడా మేం కట్ చేయలేదు. ఆయన అన్నట్టు రాజ్యాంగబద్ధ పోరాటాల గురించి ఎవరూ వేదికపై మాట్లాడలేదు అనేది అబద్ధం. రాజ్యాంగబద్ధంగా పోరాటాలు నిర్వహిస్తున్న ఆదివాసీలు మొదటిసారి విజయవాడ వచ్చి, వారి ప్రాంతాలలో జరుగుతున్న రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ అతిక్రమణ, ఫారెస్ట్ యాక్ట్ అమలుకాకపోవడం గురించి మాట్లాడారు. రాజ్యాంగవాద చర్చలో భాగంగా వచ్చిన అన్ని అభిప్రాయాలనూ మహాసభల ప్రత్యేక సంచికలో యథాతథంగా ప్రచురించాం. తొలితరం కమ్యూనిస్టు నాయకులు ఎందరో ఉన్నారు. అయినా, చంద్ర రాజేశ్వరరావు ప్రస్తావననే దుగ్గరాజు ఎందుకు తెచ్చారు? తిరోగమన శక్తుల ఆధిక్యతను రాజేశ్వరరావు అంగీకరించారని చెప్పడానికి ఆయనవి అని చెబుతున్న వాక్యాలను, ఆయన కుమారుడి మాటలను మాత్రమే ఎందుకు తీసుకున్నారు? ఇది అర్థం కావాలంటే తెలుగు సమాజంలో జరిగిన ఫాసిస్టు వ్యతిరేక ఉద్యమాల చరిత్ర కొంతైనా మనకు తెలియాలి. అప్పుడే దుగ్గరాజు ఉద్దేశం మనకు తెలుస్తుంది. 1940ల్లో చంద్ర రాజేశ్వరరావు నాయకత్వంలో కమ్యూనిస్టు కార్యకర్తలు కృషా?, గుంటూరు జిల్లాల్లో ఆరెస్సెస్ విస్తరణ ప్రయత్నాలను నిలువరించారు. బెజవాడ వీధుల్లో సంఘ్ తలపెట్టిన సాయుధ ప్రదర్శనను వీరోచితంగా ఎదుర్కొని భగ్నం చేశారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఆరెస్సెస్ నిజస్వరూపం అనే పుస్తకం కూడా రాశారు. అలాంటి రాజేశ్వరరావే కమ్యూనిస్టుల విఫలతను, ఆరెస్సెస్ ఆధిక్యతను గుర్తించారని చెప్పడానికి దుగ్గరాజు తన వ్యాసంలో తెగ తాపత్రయపడిపోయారు. చంద్ర రాజేశ్వరరావుకు సంబంధించి ఆయన కుమారుడు ఇచ్చినట్టు చెబుతున్న నోట్బుక్ మా దృష్టిలో లేదు. ఈ బుక్‌ను బట్టి చివరి రోజుల్లో రాజేశ్వరరావు అవగాహన అలా ఉందని మాత్రమే తెలుసుకోగలం. ఎన్నేళ్లు గడిచినా తన సైద్ధాంతిక, రాజకీయ ప్రత్యర్థిని ఏమరుపాటున కూడా విరుద్ధ భావజాలశక్తులు మరిచిపోబోవనేది మాత్రం రాజేశ్వరరావు సందరరేలో సుస్పష్టమైంది. ఆ క్రమంలోనే విప్లవ శిబిరంపైనా, ప్రత్యేకించి విరసంపైనా కుతూహలం కొద్దీ దాడికి దుగ్గరాజు ప్రయత్నించారు. అయితే, కనీసం తన వాదనను కూడా చెప్పుకోలేక కిందా మీద అయి.. చివరకు గందరగోళంగానే తన వ్యాసం ముగించారు.



## ఈశాన్య రుతుపవనాలు వచ్చేశాయి

దేశం నుంచి నైరుతి రుతుపవనాలు పూర్తిగా నిష్క్రమించాయి. అదే సమయంలో దక్షిణాదిలోని ఐదు వాతావరణ సబ్ డివిజన్లపై ప్రభావం చూపే ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించాయి. ఈ మేరకు భారత వాతావరణ శాఖ(ఐఎండీ) గురువారం బులెటిన్‌ను విడుదల చేసింది. నైరుతి సీజన్‌లో దేశంలో పుష్కలంగా వర్షాలు కురిశాయి. నాలుగు నెలల సీజన్‌లో 869.6 మిల్లీమీటర్లకుగాను 937.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జూన్ 1నుంచి సెప్టెంబరు 30 వరకు నైరుతి సీజన్‌గా పరిగణిస్తున్నా, అక్టోబరు 15న రుతుపవనాలు పూర్తిగా వైదొలగాల్సి ఉంది. అయితే, ఒకరోజు ఆలస్యంగా గురువారం దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి నైరుతి రుతుపవనాలు వైదొలిగాయి. అదే సమయంలో తమిళనాడు, పుదుచ్చేరి, కోస్తాంధ్ర, రాయలసీమ, దక్షిణ కరా?టక, కేరళల్లో గురువారం ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించాయి. గడచిన 24గంటల్లో తమిళనాడు, కేరళ, కోస్తాంధ్ర, రాయలసీమల్లో వర్షాలు కురవడం, బంగాళాఖాతం మీదుగా తూర్పు/ఈశాన్య గాలులు భూ ఉపరితలంపైకి వీయడంతో ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించినట్టు ఐఎండీ నిర్ధారించింది.

# అపరిశుభ్రంగా గ్రామాలు -ప్రమాదభరితంగా వీధులు

కొద్దిరోజులుగా నియోజకవర్గంలో కురుస్తున్న ఎడతెరపిలేని నాన్పుడు వానతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ప్రధాన రహదారులు సైతం నీళ్లు నిండి కాలువలను తలపిస్తు న్నాయి. అంతేకాకుండా కొన్ని రోడ్లు మురుగు నీటితో నిండి దుర్వాసన వెదజల్లుతున్నాయి. మరొకొన్ని రోడ్లు కోతకు గురికావడంతో ఆ ప్రాంతాల్లో వాహనదారులు పట్టుతప్పి కింద పడుతున్నారు. గతంలో పాలకులు మరమ్మతులు చేపట్టిన అది క్షేత్రస్థాయిలో అమలు జరగలేదు. కొన్నిచోట్ల మరమ్మతులు చేపట్టినా, సేవలు పారదర్శకంగా లేకపోవడంలో నీళ్లుభారీగా నిలుస్తు న్నాయి. ఈపూరుపాలెం వద్ద నుంచి పలు ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగానే ఉన్నాయి. దీంతో నిత్యం చీరాల నుంచి బాపట్ల, గుంటూరు, విజయవాడకు వెళ్లే బస్సులు, భారీ వాహనాల వారు నానా తంటాలు పడుతున్నారు. ఇదిలా ఉంటే ఈ మార్గంలోనే ఈపూరుపాలెం వద్ద ఉన్న వంతెన శిథిలావస్థకు చేరింది. అంతేకాకుండా వంతెనపై గుంతలు పడుతున్నాయి. దాదాపుగా మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన వంతెన కావడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరింది. అంచుల్లో ఉన్న దిమ్మెలు పూర్తిగా విరిగిపోయాయి. దీనికి తోడు నాన్పుడు వాన తోడు కావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు యుద్ధప్రాతిపదికన అవసరాలకు అనుగుణం గా నిర్మాణాలు, మరమ్మతులు చేపట్టకుంటే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ప్రజలు, విశ్లేషకులు చెబుతున్నారు.

**జీతాలు లేక పనులకు రాక..** ఎన్నికలు లేని కారణంగా పంచాయతీలకు నిధుల్లేవు. దీంతో పారిశుధ్య కార్మికులకు జీతభత్యాలు అందడం లేదు. ఒక్కో పంచాయతీలో నాలుగు లేక ఆ పైనే మాసాలకు సంబంధించి జీతాలు నిలిచాయి. దీంతో దాదాపుగా నియోజకవర్గంలో సింహ భాగం గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు పనులకు మొరాయించారు. ఈ క్రమంలో వీధులు అధ్వానంగా మారాయి. దీంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com